
అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

1 హన్మకొండ,వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్
గురువారం 06 ఏప్రిల్ 2023

మహనీయుల ఆశయాలను స్మరించుకుందాం

- జిల్లా కలెక్టర్ ఎస్ క్రిష్ణ ఆదిత్య



నవతెలంగాణ - ములుగు

మహనీయుల ఆశయాలను స్మరించుకుందామని జిల్లా కలెక్టర్ ఎస్ క్రిష్ణ ఆదిత్య అన్నారు. బుధవారం బాబూ జగ్జీవన్ రామ్ 116వ జయంతిని పురస్కరించుకుని కలెక్టరేట్ సమావేశం మందిరంలో ములుగు ఎమ్మెల్యే ధనసరి అనసూయ(సీతక్క), గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద నాయక్, అదనపు కలెక్టర్లు ఇలా త్రిపాఠి , వైవి గణేష్‌తో కలిసి జగ్జీవన్‌రామ్ చిత్రపటా నికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... మహనీయుల చరిత్ర తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. మహనీయుల స్ఫూర్తితో విద్యార్థులు ఎదగాలన్నారు. సమావేశంలో వివిధ ప్రజాసంఘాల నాయకులు కొన్ని సమస్యలపై విజ్ఞప్తులు చేయగా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. బాబు జగ్జీవన్ రామ్ దేశంలో హరిత విప్లవానికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. అనంతరం ఎమ్మెల్యే సీతక్క మాట్లాడుతూ జగ్జీవ రామ్, అంబేద్కర్ ఇద్దరూ సంఘసంస్కర్తలు, ఉద్యమకారులని అన్నారు. నాడు విద్యతోపాటు సామాజిక విలువలకు ప్రాతి నిధ్యం ఇవ్వాలని పోరాడారన్నారు. అసమానతలు తొలగిపోవడానికి రాజ్యాం గ వ్యవస్థను రూపొందించారని అన్నారు. అనంతరం జిల్లా గ్రంథాలయ చైర్మన్ గోవింద నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహనీయుల జీవిత చరిత్రలకు ప్రాధాన్యతనిస్తూ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహి స్తుందని గుర్తు చేశారు. మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసిన ఘనత తమ ప్రభుత్వానిదేనని అన్నారు. అంతకు ముందు వివిధ సంఘాల నాయకులు, ప్రతినిధులు మాట్లాడారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు మహనీయుల జీవిత చరిత్రలపై పాటలు పాడారు. డీఆర్‌ఓ కే రమాదేవి, డీఎంహెచ్‌ఓ అప్పయ్య, షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఇన్‌చార్జి అధికారి ఎస్ లక్ష్మణ్, డివిజనల్ పంచాయతీ అధికారి దేవరాజ్, తహసిల్దార్ సత్యనారాయణస్వామి, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిట రింగ్ కమిటీ సభ్యులు చుంచు రవి, జన్ను రవి, రాస మల్ల సుకుమార్, ప్రజా సంఘాల జేఏసీ అధ్యక్షులు ముంజాల బిక్షపతి గౌడ్, మాజీ సర్పంచ్ గుగ్గిల సాగర్, ఎమ్మార్పీఎస్ నాయకులు ఇరుగు పైడి, నరసయ్య, సతీష్, శ్యామ్ బాబు , కరుణాకర్ , నేతకాని సంఘం నాయకులు కాంతారావు, ఆదివాసి నాయక పోడ్ సంఘం నాయకురాలు సరోజన, మాదిగ దండోరా నాయకులు బోడ రాములు, సకల ఉద్యోగుల సంఘం నాయకులు సంజీవ, మానవ హక్కుల కమిటీ రాష్ట్ర అధ్యక్షులు భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

దళిత దిగ్గజం బాబు జగ్జీవన్ రామ్ : ఎమ్మెల్యే



ఎమ్మెల్యే క్యాంప్ కాయలయంలో బాబు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాల వేసి ఎమ్మెల్యే సీతక్క నివాళు లర్పించారు. దళిత వర్గాల ఆశాజ్యోతి, కుల వివక్ష నిర్మూలనకు కషిచేసిన సమతా వాది బాబూ జగ్జీవన్ రామ్ అని అన్నారు. ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ ఉన్న తంగా ఎదగాలని అన్నారు. కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్ల పెల్లి రాజేందర్ గౌడ్,ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్,ఫిషర్ మెన్ జిల్లా అధ్యక్షులు కంబాల రవిమండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా,మైల జయరాం రెడ్డి,వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఆకు తోట చంద్ర మౌళి,కిషోర్,ఎన్ఎస్యుఐ జిల్లా అధ్యక్షులు మామిడి శెట్టి కోటి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కుల రేవంత్ యాదవ్,జిల్లా నాయకులు భరత్ కుమార్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి వంశీ కష్ణ, సర్పంచ్ రత్నం భద్రయ్య, సహకార సంఘం డైరెక్టర్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

జగ్జీవన్‌రామ్ జీవితం స్ఫూర్తిదాయకం : జెడ్పీ వైస్ చైర్మెన్



జెగ్జీవన్ రావు జీవితం అందరికీ స్ఫూర్తి దాయకం అని ములుగు జిల్లా జెడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి అన్నారు. ఆయన 116వ జయంతిని జెడ్పీ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు. కులరహిత సమాజం కోసం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప నేత జగ్జీవన్‌రామ్ అని ఆమె అన్నారు. జగ్జీవన్ రామ్ బాటలో సీఎం కేసీఆర్ దళిత సమగ్ర అభివద్ధికి పాటుపడుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్ , జాకారం సర్పంచ్ దాసరి రమేష్, యువజన విభాగం నాయకులు బైకని సాగర్,మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు రాజా హుస్సేన్, జిల్లా బీసీ సెల్ నాయకులు రాసమళ్ళ సురేందర్,నియోజక వర్గ యూజన విభాగం సమన్వయ కర్త మహేష్ తదితరులు వున్నారు.

మహనీయుల ఆశయసాధనకు కృషి


- జిల్లా కేంద్రంలో ఎస్సీ,ఎస్టీ,బీసి వర్గాలకు భూ కేటాయింపు
- జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



నవతెలంగాణ-భూపాలపల్లి

మహనీయుల ఆశయ సాధన దిశగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా కోరారు. బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి పురస్కరిం చుకొని సింగరేణి క్లబ్ హౌస్‌లో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన హాజరై జగ్జీవన్ రామ్ చిత్రపటానికి జిల్లా అధికారులు వివిధ సంఘాల ప్రతి నిధులతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలను కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి మాట్లాడారు. సమాజంలో అన్ని వర్గాల వారికి సమాన అవకాశాలు అందాలని, ఆ దిశగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఎంతో కృషి చేశారని తెలిపారు. 27 సంవత్సరాల చిన్న వయసులోనే ప్రజాప్రతినిధులుగా ఎన్నికై 50 సంవత్సరాలపాటు ప్రజలకు ప్రాతినిధ్యం వహించారని గుర్తు చేశారు. 30 సంవత్సరాల పాటు కేంద్ర క్యాబినెట్ లో వివిధ హెూదాలలో పనిచేసి ప్రజలకు సేవలు అందించారని తెలిపారు. బాబు జగ్జీవన్ రామ్ లాంటి మహనీయుల జీవితాల స్ఫూర్తితో సమసమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సైతం ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాల ప్రజలకు త్వరలో భూమి కేటాయింపులు చేస్తామని, మహనీయుల విగ్రహాలు కమ్యూనిటీ కేంద్రాల నిర్మాణం పనులు చేపట్టు కోవచ్చని తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా అంబేద్కర్ భారీ విగ్రహాన్ని హైదరాబాద్ నగరంలో నిర్మించి అంబేద్కర్ జయంతి నాడు ప్రభుత్వం ప్రారంభిస్తుందని అన్నారు. రాష్ట్ర సచివాలయానికి సైతం అంబేద్కర్ పేరు పెట్టిందని పేర్కొన్నారు. జిల్లాలో ఎస్సీ ఎస్టీ ప్రజలు అధికంగా ఉన్నారని, వారికి సంబంధించి దాదాపు పదివేల భూ లావాదేవి సమస్యలను పరిష్కరిం చామన్నారు. ప్రభుత్వ భూమిలో అక్రమంగా ఇల్లు కట్టుకున్న వారికి సైతం ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారం భూ క్రమబద్ధీకరణ చేశామని తెలిపారు. ఇటీవల జరిగిన పంట నష్టం వివరాల్లో సైతం అత్యధికంగా 2500 రైతుల వివరాలు ప్రభుత్వానికి నివేదించామని తెలిపారు . అదనపు కలెక్టర్ దివాకర మాట్లా డుతూ దేశ స్వాతంత్ర ఉద్యమంలో, రాజకీయ రంగంలో, సామాజిక వేత్త గా జగ్జీవన్ రామ్ ప్రత్యేక ముద్ర వేశారని అన్నారు. ఆయన స్ఫూర్తితో మన మంతా కార్య సాధన దిశగా పని చేయాలని సూచించారు. ఆర్‌డిఓ శ్రీనివాస్, డీఎస్పీ రాములు, వివిధ కుల సంఘాల నాయకులు, అట్రాసిటీ విజిలెన్స్ కమిటీ సభ్యులు అంబాల చంద్రమౌళి, రాసపల్లి భద్రయ్య, సారయ్య ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బట్టు విజయకుమార్, ఎరుకల సంఘం అధ్యక్షుడు సుభాష్, బీసీ సంఘం అధ్యక్షులు, సత్యనారాయణ, జిల్లా అధికారులు, ఎంపీడీఓలు, తహసీల్దార్, తదితరులు పాల్గొన్నారు.

బాబు జగ్జీవన్‌రామ్ సేవలు మరువ లేనివి : జిల్లా ఎస్పీ



నవతెలంగాణ-భూపాలపలి

డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలు మరువలేనివని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి జె సురేందర్ రెడ్డి అన్నారు. బుధవారం బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాల యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి పోలీసు అధికారులతో కలిసి ఎస్పి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎస్పి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ సేవలు వేలకట్టలేనివని కొనియాడారు. మహనీయుల ఆశ యాలను ముందుకు తీసుకపోవాలన్నారు. భూపాలపల్లి సీఐ, రామ్ నర్సింహా రెడ్డి, ఎస్బీ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్‌రావు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు, సతీష్, సంతోష్, శ్రీకాంత్, భూపాలపల్లి ఎస్సైలు, రామకృష్ణ, స్వప్న కుమారి, ఆర్ఎస్ఐ సురేందర్ రెడ్డి, పోలిస్ సిబ్బంది పాల్గొన్నారు.

కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ-చిట్యాల

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అక్రమ అరెస్టును నిరసిస్తూ కేసీఆర్ దిష్టిబొమ్మను బుధవారం మండల కేంద్రంలో బీజేపీ నాయకులు దహనం చేశారు. అనంతరం మండల ప్రధాన కార్యదర్శి సిరిపల్లి అనిల్ మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని అన్నారు. కరీంనగర్లో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజ య్‌ని ఇంట్లోకి చొరబడి అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. వెంటనే సంజయ్‌ను విడుదల చేయకుంటే ధర్నాలు చేపడతామని హెచ్చరించారు ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి వల్లాల ప్రవీణ్ గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు గుండా సురేష్, సదానందం, చింతల రాజేందర్, రాయిని శ్రీనివాస్, కుమార్, మధుకర్, పాల్గొన్నారు.

పేపర్ లీకేజీలు బీజేపీ పనే : మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



పేపర్ లీకేజీలు బీజేపీ పనే అని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. హనుమకొండ ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్‌లో సమావేశం నిర్వహించారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొని మాట్లాడుతూ.. పోలీసుల కథనం ప్రకారం పేపర్ లీకేజీ కేసులో ఏ1గా ఉన్న బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్, ఏ2గా ఉన్న ప్రశాంత్ పథకం ప్రకారమే పేపర్ల లీకేజీలు చేశారన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం, బండి సంజయ్ విద్యార్థులు, నిరుద్యోగులు, వారి తల్లిదండ్రుల జీవితాలతో చెలగాటం ఆడారన్నారు. బండి సంజయ్ నిజా యితీ పరుడైతే పోలీసులకు ఫోన్ ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. బండి సంజయ్ ఫోన్ మాటలు బయటపడితే, లీకేజీలలో కేంద్ర బీజేపీ ప్రభుత్వ ప్రమేయం బట్టబయలు అవుతుందని, పథకం ప్రకారమే తెలంగాణ ప్రభుత్వం పై కుట్ర జరుగుతున్నది అన్నారు. పేపర్ల లీకేజీల కుట్రలో ఒక రాజకీయ పార్టీ ప్రమేయం ఉండడం దురదృష్టకరం అన్నారు ఈ పేపర్ లీకేజీ లో బీజేపీ అధ్యక్షుడు ఆ పార్టీకి చెందిన సంస్థల సభ్యులు ఉండటం అత్యంత హేయం అన్నారు. పేపర్ లీకులతో రాష్ట్రంలో బీజేపీ అరాచకాలు సష్టిస్తున్న దన్నారు. ఈ కుట్రలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఉండటం విచారకరం అన్నారు .ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు బీజేపీ కుట్ర పన్నుతున్నదన్నారు. పథకం ప్రకారమే ప్రశ్నపత్రాలను లీక్ చేస్తున్నారన్నారని, ఈ నెపాన్ని రాష్ట్ర ప్రభుత్వంపై నెడు తున్నారని అన్నారు. విద్యార్థులు, నిరుద్యోగులు, వారి తల్లిదండ్రులు బీజేపీ ట్రాప్‌లో పడొద్దని విజ్ఞప్తి చేశారు. ఒక పద్ధతి ప్రకారమే ఈ లీకేజీలు జరుగుతున్నాయని, తాజా లీకేజీని బట్టి మరోసారి తేటతెల్లమైందని అన్నారు. ఇలాంటి చిల్లర రాజకీయాలకు సీఎం కేసీఆర్ భయపడరని అన్నారు. ఇలాంటి ఎన్నో కుట్రలు, కుతంత్రాలు, రాజకీయా లను తట్టుకొని చావు నోట్లో తలపెట్టి తెలంగాణ తెచ్చిన కేసీఆర్, ఇప్పుడు తెలంగాణను తెర్లు కానివ్వరని అన్నారు. రాష్ట్రాన్ని, ప్రజలను, ప్రభుత్వాన్ని ఎలా కాపాడుకోవాలో తమకు బాగా తెలుసని అన్నారు. ఒకప్పుడు తెలంగాణ ప్రభు త్వాన్ని కూల్చే కుట్ర జరిగిందని, ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి, ప్రభుత్వాన్ని కూల్చే కుట్ర జరిగిందని అన్నారు. సీఎం కేసీఆర్ కుట్రను పసి కట్టి చేదించారన్నారు. శ్రీరామ నవమి రోజు మత చిచ్చులు పెట్టి ప్రభుత్వాన్ని అస్థిరపరిచే కుట్ర జరిగిం దన్నారు. వరుసగా జరుగుతున్న ఈ కుట్రలన్నింటినీ సీఎం కేసీఆర్ చూస్తున్నారని, తెలంగాణను తెచ్చిన సీఎం కేసీఆర్, తెలంగాణను కాపాడుకోవడానికి ఎంతకైనా తెగిస్తారని అన్నారు. తాము కూడా ఆయన వెంట ఉన్నామని ప్రజలం తా తమ వెంటే ఉన్నారన్నారని అన్నారు. పాలన ఎలా చేసుకోవాలో మాకు తెలుసన్నారు. పరీక్షలు ఎలా నిర్వహిం చుకోవాలో, పిల్లలకు ఉద్యోగాలు ఎలా ఇచ్చుకోవాలో కూడా తమకు తెలుసన్నారు. బీజేపీ ఉద్యోగాలు ఇవ్వదని, కానీ ఉద్యోగాలు ఇస్తున్న తెలంగాణకు మోకాలడ్డుతోందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విభజన హామీలు నెరవేర్చలేదని, నిధులు ఇవ్వలేదని, కానీ, రాష్ట్ర అభివృద్ధి సంక్షేమాన్ని అడ్డుకుంటుందన్నారు. ఇదంతా చూస్తూ ఊరుకోడానికి తామేమి చేతులు ముడుచుకొని కూర్చోలేద న్నారు. తెలంగాణ పోలీసులు సమర్ధులని, ఇలాంటి సమస్యలు తేల్చేస్తారని హెచ్చరించారు.

అణగారిన వర్గాల సంక్షేమానికి కృషి చేసిన బాబూ జగ్జీవన్‌రామ్

- ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని కృషి చేసిన సంఘ సంస్కర్త, స్వాతం త్ర్య సమర యోధులు, భారత మాజీ ఉప ప్రధాని డ్కార్ బాబూ జగ్జీవన్ రామ్ అని ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. బుధవారం జగ్జీవన్‌రామఖ్ 116వ జయంతి సందర్భంగా హనుమకొండలోని అంబేద్కర్ భవన్‌లో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పిం చారు. అనంతరం చీఫ్‌విప్ మాట్లాడుతూ కుల రహిత సమాజం కోసం తన జీవితాంతం కృషి చేసిన బడుగు బలహీన వర్గాల నేత జగ్జీవన్ రామ్ అని అన్నారు. జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన దేశానికి చేసిన సేవలు ప్రతి ఒక్కరూ స్మరించుకుని, ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం, సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శ నేత జగ్జీవన్ రామ్ అన్నారు. తర తరాలుగా సామాజిక ఆర్థిక వివక్షకు గురౌతున్న దళిత సమాజాభివద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర ప్రభుత్వం పాటుపడు తున్నదని అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ వంటి మహనీయుల ఆశయాల సాధన దిశగా దళిత బంధు వంటి పథకాలను అమలు చేస్తున్నదన్నారు. తద్వారా సామాజిక ఆర్థిక రంగాల్లో దళితుల ఆత్మగౌరవాన్ని అత్యున్నతంగా నిలిపేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నద న్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ పసునూరి దయాకర్, మాజీ ఎంపీ సీతారాంనాయక్, మైనార్టీ కమిషన్ మెంబర్ దర్శన్ సింగ్, జిల్లా పరిషత్ చైర్మన్ సుధీర్ బాబు, కుడా చైర్మన్ సుందర్ రాజు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అజీజ్ ఖాన్, హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్‌ఓ వాస్ చంద్ర దళిత సంఘ నాయకులు మంద కుమార్, మంద సంపత్, అంకేశపు రామచందర్, సింగారపు రవి తదితర దళిత, ప్రజాసంఘాల నాయకులు కార్పొరేటర్లు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఉద్యోగం నుండి తొలగించడాన్ని పునరాలోచించాలి

- హనుమకొండ,వరంగల్ జిల్లాల ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ

నవతెలంగాణ-సుబేదారి



పదవ తరగతి వార్షిక పరీక్షలలో హిందీ పేపర్ లీకేజీ కి బాధ్యులుగా చేస్తూ సబియా మదాహత్ అనే ఉపాధ్యాయురాలిని ఉద్యోగం నుండి తొలగించడం సరికాదని, ఆ నిర్ణయాన్ని వెంటనే పునఃపరిశీలన చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ హనుమకొండ, వరంగల్ జిల్లాల కమిటీలు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. బుధవారం సుబే దారి ఉన్నత పాఠశాలలో జిల్లాల స్టీరింగ్ కమిటీ అత్యవసర సమావేశం జరిగింది. ఈ సందర్భంగా యుఎసిపిసి రాష్ట్ర, జిల్లా బాధ్యులు పాల్గొని మాట్లాడుతూ.. హనుమకొండ జిల్లాల కమలాపూర్ మండల కేంద్రంలోని పదవతరగతి పరీక్ష సెంటర్ నుండి హిందీ పేపర్ లీక్ కావడంలో ఇన్విజిలేటర్ ప్రమేయం లేదని, అది ముందసు పథకం ప్రకారం జరిగిందన్నారు. కిటికీ సమీపంలో కూర్చున్న విద్యార్థి, ఇన్విజిలేటర్ తన పనిలో నిమగ్నమై ఉన్న సమయంలో అదును చూసి బయటి వ్యక్తికి సహ కరించడం వల్ల ఇది జరిగిందన్నారు. బయటి నుండి ఓ వ్యక్తి చెట్టు ఎక్కి, గోడ దూకి మొదటి అంతస్తులో ఉన్న తరగతి గది కిటికీ వద్దకు చేరుకొని రహస్యంగా పేపర్‌ని ఫోటో తీసి వాట్సప్ ద్వారా ఇతరులకు చేర వేయడం భద్రతా వైఫల్యం తప్ప మరొకటి కాదన్నా రు. ఇన్విజిలేటర్ ఏమరుపాటుగా ఉన్నారని భావిం చినా ఆ పొరపాటుకు ఉద్యోగం నుండి తొలగించడం వంటి పెద్ద శిక్ష విధించడం సరికాదన్నారు. సాధారణంగా ఇన్విజిలేటర్ లు పరీక్ష ప్రారంభమైన మొదటి అర్ధగంట విద్యార్థుల వివరాలు,సంతకాలు సరిగా ఉన్నాయా అని పరిశీలిస్తూ వారు కూడా ఓఎంఆర్ షీట్ లపై సంతకాలు చేసే పనిలో నిమగ్నమై ఉంటారన్నారు. ఇదే సమయాన్ని అదునుగా చూసి సదరు విద్యార్థి పేపర్ లీక్ కు పాల్పడ్డాడని అన్నారు. ఇది అనుకోకుండా జరిగిన చర్యే తప్ప ఇన్విజిలేటర్ ప్రోద్భలంతో జరిగింది కాదన్నారు. సబియా మదహత్ ను ఉద్యోగం నుండి తొలగించడాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో యుఎస్‌పిసి రాష్ట్ర బాధ్యు లు ఏ శ్రీనివాసరెడ్డి, కే సోమశేఖర్, కే భోగేశ్వర్, జిల్లా బాధ్యులు పెండెం రాజు, కే శ్రీనివాస్ ఎం.రఘుపతి, బి వెంకటరెడ్డి, ఏ గోవిందరావు, టి సుదర్శనం, ఏ సంజీవరెడ్డి, ఉప్పలయ్య, ఎ మనోజ్, డి రాజమౌళి, ఎం బలకుమార్, టి కుమార్, సుజన్ ప్రసాద్, ఆర్ రాంరెడ్డి, నరదింహ, రఘువీర్, మల్లిక్ పాల్గొన్నారు.



మల్లన్న అరెస్టు అప్రజాస్వామికం : తీన్మార్ మల్లన్న టీమ్

నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న అరెస్ట్ అప్రజాస్వా మికమని, ఇందుకు నిర సనగా బుధవారం మండల కేంద్ర మైన తా డిచెర్లలో తీన్మార్ మల్లన్న టీం భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రవి, మండల అధ్యక్షుడు ఆర్ని రాజబాబు ఆధ్వర్యంలో ఎడ్లబండ్ల ర్యాలీని ఆరోగ్య కేంద్రం నుంచి గ్రామ పంచాయతీ వరకు నిర్వహించారు. అనం తరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో ఆయన మాట్లాడారు. ప్రజల సమ స్యలపై క్యూ న్యూస్ ద్వారా వెలుగులోకి తెస్తూ పరిష్కారానికి మార్గాలు అన్వే షిస్తూ ప్రజలను సంఘటితం చేస్తున్న తీన్మార్ మల్లన్నపై తప్పుడు కేసులు నమోదు చేయ డం సిగ్గుచేటన్నారు. తెలంగాణ ఆఫ్ఘనిస్తాన్ కన్నా అధ్వానంగా మారిందని ధ్వజమె త్తారు. తెలంగాణ తెచ్చుకుంది నీళ్లు, నిధు లు, నియామకాల కోసం అయితే.. వాటి మీద ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులు చేసి జైల్లో పెడతారా అని విమర్శించారు. తీన్మార్ మల్లన్నను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మల్లన్న టీం సభ్యులు మోహన్, కరుణాకర్, చంద్రన్న ఉదయ్, మొండి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పరామర్శ

నవతెలంగాణ - ములుగు



ములుగు పట్టణానికి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గడ్డ మీది భాస్కర్ ఇంటి వద్ద ప్రమదవ శాత్తు కింద పడడంతో చేతికి గాయమైంద. హనుమకొండ లోని గార్డియన్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. బుధవారం భాస్కర్ ను జిల్లా గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ పరామర్శించారు. చికిత్స వివరాల అడిగి తెలుసుకొని అధైర్య పడవద్దని భరోసా ఇచ్చారు. గోవిందరావు పేట మండలం దుంపేల్లి గూడెం గ్రామానికి చెందిన అజ్మీరా కన్న కొద్ది రోజుల క్రితం ప్రమధవ శాత్తు చేతికి,కాలికి గాయమై గార్డియన్ హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా కన్నను పరామర్శించారు. అయన మనువడు వార్డు సభ్యులు అజ్మీరా అజయ్ నాయక్ అయన(కన్న) ఆరోగ్య పరిస్తితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తలశిల ప్రసాద్ రావు , ముదుతన పెల్లి మోహన్, నేరెళ్ళ శంకర్, బైకానీ ఓదెలు,తుమ్మల శివ, వార్డు సభ్యులు అజ్మీరా అజయ్ నాయక్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి

నవతెలంగాణ-మంగపేట

అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వ ర్యంలో భారత ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను బుధ వారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో అధ్య క్షుడు బసారికారి హరికృష్ణ ఆధ్వర్యంలో కా ర్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ అధికార ప్రతినిధి బండ జగన్ మోహన్‌రెడ్డి, బుచ్చం పేట మాజీ సర్పంచ్, అంబేద్కర్ యువజన సంఘాల జిల్లా నాయకుడు పగిడిపల్లి వెం కటేశ్వర్లు, సీనియర్ జర్నలిస్టు ఎర్రం స్వామి యాదవ్, హాజరై బాబు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాలలేసి నివాళు లర్పించి మాట్లాడారు. బీహార్‌లోని షహనాబాద్ జిల్లాలో నిరుపేద దళిత రైతు కుటుం బంలో పుట్టి కాంగ్రెస్ పార్టీలో అంచలం చలుగా ఎదిగి కేంద్ర మంత్రి, భారత ఉప ప్రధానిగా రాజకీయాల్లో రాణించారని కొని యాడారు. అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు గంగెర్ల రాజారత్నం, ఏంపెల్లి సమ్మయ్య, కర్రి శ్యాంబాబు, ఏంపెల్లి వీరస్వామి, పరికి శ్రీను, పూల నరేష్ బోడ బొర్రయ్య, బోడ రామచంద్రం, గోన నాగేష్, కోటి రాము, ప్రవీణ్, బాసారి నాగార్జున, చిట్యాల రాజశేఖర్, దాసరి నరేష్, సురేష్, ముకుందం పాల్గొన్నారు.

వాజేడు : జగ్జీవన్ రాయ్ 116వ జయంతి వేడుకలు వాజేడు మండల ప్రభు త్వ వైద్య శాలలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ని వాళులు అర్పించారు. అనంతరం వైద్యాధి కారి కోరం మహేందర్ మాట్లాడుతూ కుల రహిత సమాజం కోసం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప నేత డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్, దేశ స్వాతంత్ర్యం, సామాజిక సమా నత్వం కోసం అలుపెరుగని పోరాటం చేసి న ఆదర్శనేత అని కొనియాడారు. జగ్జీవన్ రామ్ వంటి మహనీయుల ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కషి చేయాలని అన్నారు. డాక్టర్ మధుకర్, సిహెచ్ సూర్య ప్రకాశరావు, వైద్య సిబ్బంది కోటిరెడ్డి, చిన్న వెంకటేశ్వర్లు, శేఖర్, రాజేష్, సుధాకర్, ఏఎన్ఎం లలిత కుమారి, ఛాయిదేవి, నాగేంద్ర కుమారి, కన్యాకుమారి, రాజేశ్వరి,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

గోవిందరావుపేట : డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ అంటరానితనం నిర్మూలనకు ఎంత గానో కృషి చేసి నిర్మూలించారని మహాజన సోషలిస్టు పార్టీ ములుగు జిల్లా ఇన్చార్జి ఎరువు పైడి అన్నారు. బుధవారం మం డలంలోని పసర ఎంఎస్‌పీ కార్యాల యంలో ఎమ్మార్పీఎస్ మరియు ఎం ఎస్ ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకలను పార్టీ సీనియర్ నేత మడిపల్లి శ్యాంబాబు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఇరుగు పైడి మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ మండల నాయకులు గ్రామ నాయకులు వంగ శ్రీను, తిక్క దుర్గారావు, పసల సమ్మయ్య, తోకల రాంబాబు,సుంచు యాకూబు,మునిగాల సాంబయ్య , కోతి సుధాకర్, రంజిత్, మహాజన సోషలిస్టు పార్టీ నాయకులు సమ్మయ్యనాయక్ తదితరులు పాల్గొన్నారు.

జగ్జీవన్‌రామ్ ఆశయాలు గొప్పవి

బహుభాషా కోవిదుడైన బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలు చాలా గొప్పవి ఉన్నతమైనవని ఎంపీపీ సూడి శ్రీనివాస రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రం లోని మండల పరిషత్ కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంపీటీసీలు గుండబోయిన నాగలక్ష్మి, శ్రీమతి చాపల ఉమాదేవి, గోపి దాస్ ఏడుకొండలు, కో ఆప్టేడ్ మెంబర్ మొహమ్మద్ బాబర్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తాడిచెర్లలో...

మల్హర్‌రావు : మండల కేంద్రమైన తాడిచెర్లలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కేసారపు నరేష్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వ హించారు. జగజీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు దండు రమేష్, రామిడి గట్టయ్య, కరోబార్ అజ్మత్ అలీ, రామిడి శ్రీనివాస్ బండి మల్లయ్య పాల్గొన్నారు.

కేటీపీపీలో

గణపురం : గణపురం మండలం చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ లో బుధవారం జగ్జీవన్ జయంతి వేడుకలను చీఫ్ ఇంజనీర్ ముస్త్యాల సిద్ధయ్య ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. సిఇ సిద్ధయ్య పాల్గొని మాట్లాడారు. అన్ని విభాగాల సూపరింటెండెంట్ ఇంజనీర్లు అడ్మినిస్ట్రే టివ్ పీవీవీ మురళి మోహన్, ఎస్ఇ ఓం ఎంఐ ఐవిఎల్ కోటేశ్వరరావు. ఎస్ఇ సిహెచ్ పిజే రామకృష్ణ, ఎస్ఇ సివిల్ ఇంచార్జి కూచిపూడి నాగేంద్రం, ఇంజనీర్స్ వినోద్, రవి, రవీందర్ నాయక్, మాకుల సంతోష్ తదితరులు పాల్గొన్నారు

కన్నాయిగూడెం : బుట్టాయిగూడెం గ్రామపంచాయతీలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతిని ఘనంగా నిర్వ హించారు. సర్పంచ్ కావేరి పద్మ హాజరై జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లు అర్పించారు. బీఆర్ఎస్ జిల్లా సీనియర్ నేత కావేరి చిన్నికష్ణ బుట్టాయి గూడెం ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ సునార్కాని నరసింహారావు, అంగనవాడి టీచర్స్ జ్యోతి, రమాదేవి శోభన్ బాబు ,మాజీ సర్పంచ్ మహంకాళి, జనగం రవీందర్, వెంకటయ్య జీపీ కార్యదర్శి ప్రవీణ్, బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అ ధ్యక్షులు వెంకటయ్య పాల్గొన్నారు.

మహాదేవపూర్ : మండల కేంద్రంలో ని సామాజిక ఆసుపత్రిలో బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ బెల్లంపల్లి సురేష్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని పార్ల మెంట్‌లో ప్రవేశపెట్టి ఆమోదింప చేయడంలో కీలకపాత్ర వహించిన మహనీ యులు జగ్జీవన్ రామ్ అని అన్నారు. మహనీయుని అడుగుజాడలో నడవాలని వారు చేసిన సామాజిక ఉద్యమాలను ఆద ర్శంగా తీసుకొని నేటి తరం ముందు వరు సలో ఉండాలన్నారు. అనంతరం రోగులకు పండ్లు పంపిణీ చేశారు. జడ్పిటిసి గుడాల అరుణ, సూపరింటెండెంట్ డాక్టర్ గంట చంద్రశేఖర్, బీఆర్ఎస్ నాయకులు అన్కారి ప్రకాష్‌సూరారం సర్పంచ్ నాగుల లక్ష్మా రెడ్డి, పలిమేల సర్పంచ్ జవ్వాజి పుష్పలత చిలక రమేష్, దళిత సంఘాల సీనియర్ నాయకులు ధర్మయ్య, జక్కయ్య, శివరాజు, సమ్మయ్య రవితేజ, ఎమ్మార్పీఎస్ మహాదే వపూర్ టౌన్ ప్రెసిడెంట్ కుమార్, ఎడపల్లి గ్రామ అధ్యక్షులు రాజశేఖర్ పాల్గొన్నారు

ఎమ్మెస్పీ, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో

ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు తూటిచెర్ల దుర్గయ్య ఆధ్వర్యం లో మహాదేవపూర్ మండలం కేంద్రంలోని ఎస్టీ హాస్టల్ ఆవరణలో బుధవారం బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. జెడ్పిటిసి గుడాల అరుణ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి మహనీ యుల చిత్ర పటాలకు పూలమాలవేసి నివాళుల ర్పించారు. మహాదేవపూర్ ఎస్సై 2 భవాని సేన మాట్లాడుతూ.. అంబేద్కర్ రాజ్యాం గం రాసి చట్టాలను రూపుదిద్దేతే ఆ చట్టా లన్నింటినీ కూడా పార్లమెంటులో అమలు చేసిన ఘనత జగ్జీవన్ రామ్‌దేనని కొని యాడారు. గ్రంథాలయ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్ మాట్లాడుతూ స్వాతంత్ర సమర యోధుడు సంఘసంస్కర్త జగ్జీవన్ రామ్ అని అన్నారు. ఎమ్మార్పీఎస్ జిల్లా నాయ కుడు కొయ్యల సత్యం మాట్లాడుతూ మహ నీయులను స్మరించుకోవాలని అన్నారు. సాయిబాబా ఆలయ చైర్మన్ మెరుగు లక్ష్మణ్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు లింగాల రామయ్య, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు ఆయిల సమ్మయ్య, వీఆర్ఏల మండల అధ్యక్షుడు మెరుగు సమ్మయ్య బాలరాజు, మాల మహానాడు మండల అధ్యక్షుడు మల్లేష్, యాదవ సంఘం సంఘం యూత్ మండల అధ్యక్షుడు పిడుగు బాపు, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు నిఖిల్ పాల్గొన్నారు. అలాగే డాక్టర్ జగ్జీవన్ రామ్ జయంతిని మహాదే వపూర్ మండలంలోని సూరారం గ్రామం లో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గోల్కొండ కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహిం చారు. యువకులు నిరంజన్, దేవేందర్, అజయ్, శ్రావణ్, లడ్డు, అభిషేక్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.





రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

- రెడ్డి ఐక్య కార్యాచరణ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు జయపాల్ రెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసి రెడ్డిల అభివృద్ధి కోసం కృషి చేయాలని రెడ్డి ఐక్య కార్యాచరణ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు గోపు జైపాల్‌రెడ్డి కోరారు. బుధవారం మండలంలోని పస్రా గ్రామంలోని పీఎస్‌ఆర్ గార్డెన్‌లో రెడ్డి సంఘం మండల విస్తృతస్థాయి సమావేశం మండల అధ్యక్షులు బొబ్బ మధుసూదన్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా జైపాల్ రెడ్డి హాజరై మాట్లాడారు. 2018 ఎన్నికలకు ముందు బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఐదువేల కోట్ల రూపాయల నిధులతో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని మేనిఫెస్టోలో పెట్టి ఇప్పటివరకు అమలుపరచలేదన్నారు. మేనిఫెస్టోలో రూపొందించిన ప్రకారం రూ.5 వేలకోట్లతో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రెడ్డిలకు 90 మార్కులు సాధించినా ఉద్యోగమూ రాదు సీటు రాదని, రిజర్వేషన్ల పేరుతో 35 మార్కులు వచ్చిన వాళ్లకు కూడా జాబు సీటు వస్తుందని ఇది ఎంతవరకు సమంజసం అని అన్నారు. రెడ్డిలలో కూడా పేదవారు ఉన్నారని, వారికి న్యాయం చేయాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు నోచుకోకుండా దుర్భర జవితాలను గడుపుతున్నారని అన్నారు. రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు కు ఐక్యంగా పోరాడుదామని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి ఐక్య కార్యాచరణ కమిటీ అధికార ప్రతినిధి నల్ల సంజీవరెడ్డి, పిట్ట శ్రీనివాసరెడ్డి, హైకోర్టు సుప్రీంకోర్టు అడ్వకేట్, ఐక్య కార్యాచరణ కమిటీ జిల్లా అధ్యక్షులు పల్లె జయపాల్ రెడ్డి, మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు రెడ్డి సంధ్యారెడ్డి, ఎంపీపీ శ్రీనివాసరెడ్డి సర్పంచి రెగురి రవీందర్ రెడ్డి, మండల మహిళా కమిటీ అధ్యక్షురాలు మేడ ఆదిలక్ష్మి, మహిళ మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



డీసీసీబీ డైరెక్టర్ రమేష్‌కు జెడ్పీ వైస్‌చైర్మెన్ పరామర్శ

నవతెలంగాణ - ములుగు

ఉమ్మడి వరంగల్ జిల్లా డీసీసీబీ డైరెక్టర్,నర్సాపూర్ పిఏసిఎస్ చైర్మెన్ మాడుగుల రమేష్ తండ్రి మతిచెందగా ఆయన స్వగ్రామమైన పాపయ్య పల్లె లోని అతని నివాసంలో ములుగు జిల్లా జెడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి వారి కుటుంబ సభ్యులను బుధవారం పరామర్శించారు. కొన్ని రోజుల క్రితం ఆయన తండ్రి మాడుగుల ఓదెలు మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి ఆమె ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమె వెంట ఉపసర్పంచ్ సంపత్, జానబట్ల,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు వాసాల భద్రయ్య, గాజుల సాంబయ్య,గాజుల రాజ నర్సయ్య, భాస్కర్, సాంబయ్య, గ్రామ కమిటీ అధ్యక్షుడు సూత్రపు కరనాకర్, బీఆర్‌ఎస్ బీసీ సెల్ జిల్లా నాయకులు సురేందర్, జాకారం సర్పంచ్ దాసరి రమేష్ తది తరులు పాల్గొన్నారు.

ఈ నెల 6న మహిళలకు జాబ్ మేళా

- జిల్లా ఉపాధి అధికారి కుమారస్వామి



నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా, ఉమ్మడి వరంగల్ జిల్లా లోని నిరుద్యోగ మహిళలకు మనోహరాబాద్‌లో పని చేయుటకు ప్రైవేటు రంగంలో ఉద్యోగాలను కల్పించేందుకు ఈనెల 6న జిల్లా ఉపాధి కార్యాల యంలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ములుగు జిల్లా ఉపాధి అధికారి కుమారస్వామి బుధవారం తెలిపారు. ఐటీఐ ఆపై ఉన్నత విద్యనభ్యసించి, 28 సంవ త్సరాల లోపు ఉన్న మహిళా అభ్యర్థులు అర్హులన్నారు. కంపనీకి 100 మంది అవసరమని అన్నారు. అర్హత ఆసక్తి గల నిరుద్యోగ మహిళలు బయోడాటాతో పాటు విద్యార్హతల సర్టిఫికేట్ జిరాక్స్ నకళ్లతో ఈ నెల 6న ఉదయం 11 గంటలకు ములుగు జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళాకు హజరు కావాలని సూచించారు. పూర్తి వివారలకు 8297338888 లో సంప్రదించొచ్చని అన్నారు.

సర్వేలో పారదర్శకత ఏదీ ?

- వ్యవసాయ అధికారుల నిర్లక్ష్యం
- ప్రభుత్వ ఆదేశాలు బేఖాతర్

నవతెలంగాణ-చిట్యాల

ఇటీవల కురిసిన వడగళ్లవారి కారణంగా రైతుల పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని ప్రభుత్వం సర్వే చేపట్టాలని వ్యవసాయ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తే వాటిని తుంగలో తొక్కి నష్టపోయిన రైతుల పంట సర్వే చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నట్టు ఆరోపణలొస్తున్నాయి. తూతూమంత్రంగా ఇష్టారాజ్యంగా సర్వే చేశారని పారదర్శకంగా చేపట్ట లేదని మండలంలోని నవాబుపేట గ్రామ రైతులు ఆరోపిస్తున్నారు. గ్రామానికి చెందిన రైతులు చెక్క శ్రీను, రాజయ్య, రాజకుమార్, రాములు, లింగయ్య, శ్రీను వారి గోడును నవతెలంగాణకు వెలిబుచ్చుకున్నారు. గత 15 రోజుల క్రితం కురిసిన రాళ్ల వర్షం కారణంగా రైతులు, కౌలు రైతుల పంటలు పెద్ద మొత్తంలో నష్టపోయారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఎకరాకు రూ.10,000 చొప్పున పంట నష్టపరిహారం ఇస్తా అని ప్రకటించిన విషయం విధితమే. సర్వే చేపట్టాల్సిందిగా వ్యవసాయ అధికారులను ఆదేశించారు. సంబంధిత అగ్రికల్చర్ ఆఫీసర్స్ సర్వే చేయడంలో నిజమైన రైతులను వదిలేసి ఇష్టారాజ్యంగా సర్వే చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ స్పందించి పంట నష్టపోయిన రైతుల వివరాలు సేకరించి వ్యవసాయ అధికారులను సర్వే కోసం తమ గ్రామాల్లోకి పంపించి తమకు న్యాయం చేయాలని రైతులు వేడుకుంటున్నారు. సర్వేలో ప్రజాప్రతినిధుల పలుకుబడి ఉపయోగించి వారి పేర్లను నమోదు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు.



బాధిత రైతులకు న్యాయం చేయాలి

పంట నష్ట నివారణ చర్యలు పారదర్శకంగా చేపట్టలేదు. అధికారులు రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. నష్టపోయిన రైతుల పేర్లు నమోదు చేయకుండా ఇష్టారాజ్యంగా సర్వే చేశారు. వెంటనే సంబంధిత అధికారులు పంట నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలి.

-సర్వ శరత్, సామాజిక సేవా కార్యకర్త

ప్రభుత్వ భూముల్లో అక్రమ రిజిస్ట్రేషన్లు !

- పలుకుబడి ఉన్న వారికే వర్తింపు
- నిరుపేదలకు వర్తించని రిజిస్ట్రేషన్లు
- ప్రభుత్వ నిబంధనలు బేఖాతర్

నవతెలంగాణ-గణపురం



గాంధీనగర్. మైలారం. కర్కపల్లి. గ్రామాలలో ఉన్న ప్రభుత్వ భూముల్లో రియల్ దందా కొనసాగుతోంది. ప్రభుత్వ భూముల్లో కొందరు వారి పలుకుబడి ఉపయోగించి అక్రమ రిజిస్ట్రేషన్లు చేయిస్తున్నారు. నిరుపేదల భూములకు మాత్రం రిజిస్ట్రేషన్లు వర్తించడం లేదు. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి వారి పలుకుబడితో దొంగ చాటుగా ములుగు సబ్ రిజిస్టర్ ఆఫీసులో రిజిస్ట్రేషన్లపర్వం కొనసాగిస్తున్నారు. నిరుపేదల భూములకు మాత్రం కాళ్ల చెప్పులు అరిగేలా తిరిగినప్పటికీ వారి భూములు మాత్రం రిజిస్టర్ రిజిస్ట్రేషన్లు కావడం లేదు. దీంతో నిరుపేదలు ఆందోళన చెందుతున్నారు. ఒకరి భూములు రిజిస్ట్రేషన్ అయ్యి తమ భూములు ఎందుకు రిజిస్ట్రేషన్ అవ్వడం లేదని వా పోతున్నారు. గాంధీనగర్ గ్రామం మొత్తం ప్రభుత్వ భూమి కావడం ఎవరు పడితే వారు ఇష్టం ఉన్నంత భూమిని ఆక్రమించుకొని రియల్ దందాను కొనసాగిస్తున్నారు. రియల్ దందా చేసేవారి భూములు మాత్రం రిజిస్ట్రేషన్లు జరుగుతుండగా తక్కువ భూమి ఉన్న నిరుపేదల భూములు మాత్రం ఈ రిజిస్ట్రేషన్లు కావడం లేదు. ప్రభుత్వ భూమి రిజిస్ట్రేషన్ అసలే కాదు. అయినప్పటికీ ఒక వ్యక్తి దొంగ చాటుగా రిజిస్ట్రేషన్లు చేపించి. ఆ భూములను అధిక ధరలకు విక్రయిస్తున్నారు. వాస్తవానికి ప్రభుత్వ భూమి రిజిస్ట్రేషన్ కాదు. గ్రామపంచాయతీలో ఇంటి నెంబర్ తీసుకొని రిజిస్ట్రేషన్ చేయించుకుంటే అవుతుంది. కానీ గ్రామపంచాయతీలో ఇంటి నెంబర్ లేకున్నప్పటికీ ఎకరాలకు ఎకరాలు రిజిస్ట్రేషన్ ఎలా అవుతుందో అర్థం కాని పరిస్థితి. ములుగు రిజిస్ట్రేషన్ ఆఫీసులో ఒక ప్రవేట్ వ్యక్తి ఈ దందాను కొనసాగిస్తున్నట్లు సమాచారం. ప్రభుత్వ భూమి ఎవరి పేరు మీద ఉంటే వారే బాధ్యులుగా ఉంటారు. పేరు మార్పిడి అసలే కాదు. భూమి ఆక్రమించుకున్న వ్యక్తి అమ్మిన కొన్న నేరమే ఇలాంటి నిబంధనలు ఉన్నప్పటికీ వాటిని తుంగలో తొక్కి ఇష్టం ఉన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. గాంధీనగర్ గ్రామం మొత్తం ప్రభుత్వ భూమి కావడం వల్ల గ్రామస్తులు గతంలో ధర్నాలు చేశారు. తమ భూములను ప్రభుత్వ భూమి నుండి మార్పిడి చేయాలంటూ ఆందోళనలు చేపట్టారు. అప్పటి మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి గ్రామస్తులకు హామీ కూడా ఇచ్చారు . 59 జీవో ప్రకారం ప్రభుత్వ భూమి ఇంటి స్థలం కోసం రెగ్యులరేషన్ కోసం మీ సేవలో దరఖాస్తులు కూడా గ్రామస్తులు చేసుకుంటున్నారు. కానీ గుట్టు చప్పుడు కాకుండా ఎకరాలకు ఎకరాలు రిజిస్ట్రేషన్ ఎలా అవుతుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి గాంధీనగర్ గ్రామంపై దృష్టి సారించి రియల్‌దందాకు చెక్కు పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

విద్యుత్ లైన్ పనులను ఎన్పీడీసీఎల్ డీఈ పరిశీలన

నవతెలంగాణ- తాడ్వాయి



మండలంలో సుమారు రెండు నెలల క్రితం నుండి లింగాల, బంధాల ఏజెన్సీ గ్రామపంచాయ తీలలో 11 కెవి లైన్ స్ట్రెంతనింగ్ పనులు విద్యుత్ శాఖ నిర్వహిస్తోంది. బుధవారం ములుగు జిల్లా ఎన్పీడీసీఎల్ డీఈ పులుసం నాగేశ్వరరావు పనులను సందర్శించి పరిశీలించారు. లింగాల, బంధాల ఏజెన్సీ గ్రామపంచాయతీలోని గ్రామాల లో విద్యుత్ అంతరాయం లేకుండా ఉన్న విద్యుత్ లైన్ ను మరమ్మతులు చేసి, నాణ్యతమైన విద్యు త్తును అందిస్తున్నట్లు తెలిపారు. పనులు వెంటనే పూర్తి చేయాలని విద్యుత్ లైన్ మరమ్మతులు నిర్వహిస్తున్న కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఎండాకాలంలో వచ్చే గాలి దుమారాలకు, రానున్న వర్షాకాలంలో కూడా విద్యుత్ అంతరాయం లేకుం డా గ్రామాలలో నిరంతర విద్యుత్తు ఉంటుందని పేర్కొన్నారు. ఆయనవెంట స్థానిక సర్పంచ్ ఊకే మౌనిక నాగేశ్వరావు, లింగాల బంధాల జీపి ఉద్యోగ సంఘాల కోఆర్డినేటర్ ఈక లక్ష్మీ నారాయణ, సీల్వెల్ కంపెనీ ప్రాజెక్ట్ మేనేజర్ శ్రావణ్, సూపర్వైజర్లు, తదితరులు ఉన్నారు.

అనుమానంతో భార్యను హతమార్చిన భర్త

నవతెలంగాణ-మల్హర్‌రావు

కట్టుకున్న భర్తే కలయముడయ్యాడు. అక్రమ సంబంధం ఉందనే అనుమానంతో అర్ధరాత్రి భార్య గొంతు నులిమి హత్య చేశాడు. అనంతరం పోలీస్ స్టేషన్లో లొంగిపోయిన విషాద ఘటన మండలంలోని రుద్రారం గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు, కొయ్యూర్ పోలీసుల పూర్తి కథనం ప్రకారం గ్రామానికి చెందిన మూడెత్తుల రమేష్, లక్ష్మీ (30) భార్య భర్తలు వీరి 15 ఏళ్ళ అన్యున్యత దాంపత్యంలో నాలుగు సంవత్సరాలుగా అక్రమ సంబంధం, అనుమానం పెనుభూతమై కలహాలకు దారితీసింది. గ్రామానికి చెందిన సంగ్గెం సుదర్శన్ అనే వ్యక్తి మృతురాలికి ఫోన్ కొనిచ్చాడని, ఇద్దరి మధ్య అక్రమ సంబంధం కొనసాగుతుందనే నెపంతో భర్త రమేష్ మంగళవారం కొయ్యూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. భర్త రమేష్ లక్ష్మిని మానసికంగా వేధిస్తూ నిత్యం దాడి చేస్తున్నాడని, అతనిపె మృతురాలు సైతం ఫిర్యాదు చేసింది. గ్రామస్తుల సహకారంతో కొయ్యూర్ ఎస్ఐ వడ్లకొండ నరేష్ భార్యాభర్తలకు కౌన్సిలింగ్ ఇచ్చారు. తీంతో రమేష్ తన భార్య లక్ష్మిని కాపురానికి తీసుకెళ్లినట్లు తెలిసింది. పోలీసులు, గ్రామస్తులు కౌన్సిలింగ్ ఇచ్చిన కొన్ని గంటల్లోనే భార్య భర్తల మధ్య మళ్ళీ వాగ్వాదం జరిగింది. మంగళవారం అర్ధరాత్రి భర్త భార్యను హత్య చేసి నేరుగా పోలీస్ స్టేషన్లో లొంగిపోయాడు. లక్ష్మీ మృతితో కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. తన తల్లి చనిపోయిందని కుమారుడు, కూతురు కన్నీరుమున్నీరైయ్యారు. హత్య జరిగిన విషయం తెలుసుకున్న కాటారం సిఐ రంజిత్ రావు కాటారం,కొయ్యూర్ పొలుసుల బందంతో సంఘటన స్థలానికి చేరుకొని మతదేహాన్ని పరిశీలించి మహాదేవ్ పూర్ ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. మృతురాలు సోదరుడు పుట్ట కుమార్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు కొయ్యూర్ ఏఎస్ఐ కుమార స్వామి తెలిపారు.



కడుపునొప్పి భరించలేక వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని సూరారం గ్రామానికి చెందిన నాగుల మహేష్ విపరీతమైన కడుపు నొప్పి భరించలేక పురుగుల మందు తాగా ఆత్మహత్య చేసుకున్న ఘటన బుధవారం చోటు చేసుకుంది. మహాదేవపూర్ మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మృతదేహం ఉండగా బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు, కాటారం సహకార బ్యాంకు చైర్మన్ చల్ల నారాయణరెడ్డి డాక్టర్‌తో మాట్లాడి పోస్ట్ మార్టం చేయాలనీ ఆదేశించారు. పోస్ట్ మార్టం జరిగేంత వరకు ఉండి మృతదేహాన్ని బాధిత కుటుంబ సభ్యులకు అప్పగించారు. సర్పంచ్ నాగుల లక్ష్మారెడ్డితో కలిసి మృతిడికి నివాళులర్పించారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత ఒకరిపై కేసు

నవతెలంగాణ-చిట్యాల

అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ పట్టుకొని ఒకరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కృష్ణ ప్రసాద్ తెలిపారు. మండలంలోని నైన్‌పాక వైపు నుండి అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను ఆపి పరిశీలించగా ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా తరలిస్తున్నారని తేలింది. దీంతో ఇసుక ట్రాక్టర్‌ను స్వాధీన పరుచుకుని ట్రాక్టర్ డ్రైవర్ గిద్దె ముత్తారం గ్రామానికి చెందిన కొమ్ముల నర్సింగంపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు . అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని ఎస్ఐ హెచ్చరించారు.

యువకుడి ఆత్మహత్య

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని సూరారం గ్రామానికి చెందిన నాగుల మహేష్ వ్యవసాయం చేసుకుంటూ వరి కోత మిషన్ (హార్వెస్టర్) కొన్నాడు. అది సరిగా నడవకపోవడంతో దానిని అమ్మేశాడు. కొన్ని రోజుల నుండి ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకోవాలనుకున్నాడు. ఈక్రమంలో గత ఆదివారం రాత్రి పురుగుల మందు తాగి సూరారం గ్రామానికి చెందిన ములకల మధుకర్ దగ్గరికి వెళ్లి విషయం చెప్పాడు. అతను వెంటనే మహాదేవపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లాడు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోస వరంగల్ ఎంజిఎంకు రిఫర్ చేయగా హనుమకొండలోని ఓ ప్రయవేటు ఆస్పత్రికి తీసుకెళ్లారు. బుధవారం ఆయన చికిత్స పొందుతూ మృతిచెందాడు. అతని తల్లి నాగుల పోసక్క ఫిర్యాదు మేరకు్ కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై భవాని సేన్ తెలిపారు.

బీజేపీ నాయకుల అరెస్ట్ విడుదల

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలానికి చెందిన 14మంది బిజెపి నాయకులను అరెస్టు చేసి వ్యక్తిగత పూచికత్తుపై విడుదల చేసినట్లు ఎస్సై సిహెచ్ కరుణాకర్‌రావు తెలిపారు. బుధవారం పస్రా పోలీస్ షన్లో ఎస్సై సిహెచ్ కరుణాకర్ రావు మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ అరెస్టు మేరకు మండలంలో శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా ముందస్తుగా పలువురు బీజేజీ నాయకులను అదుపులోకి తీసుకొని అరెస్టు చేసి సాయంత్రం వ్యక్తిగత పూచికత్తుపై విడుదల చేసినట్లు తెలిపారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న వారిలో ఏనుగు రవీందర్ రెడ్డి కర్ర సాంబశివరెడ్డి రుద్రారపు సురేష్ ఏదునూరి రమేష్ బద్దం జనార్ధన్ నరేష్ సత్యనారాయణ చంద్రమౌళి గట్ల రాజు కంచర్ల చంద్రశేఖర్ పొన్నం శ్యామల రావుల స్వప్న తక్కలపల్లి దేవేంద్రరావు ఉన్నారు.



మంథని మార్కెట్ వైస్ చైర్మన్, డైరెక్టర్‌కు సన్మానం

నవతెలంగాణ-మల్హర్‌రావు

మంథని మార్కెట్ వైస్ చైర్మన్ గా ఆన్ సాన్ పల్లి గ్రామానికి చెందిన పుట్ట శ్రీనివాస్ యాదవ్, డైరెక్టర్ గా కొయ్యూర్ గ్రామానికి చెందిన బోయిని రాజయ్య యాదవ్ ఇటీవల నూతనంగా ఎన్నుకోబడిన సందర్భంగా మంగళవారం కొయ్యూర్ గ్రామంలో అఖిల భారత కాటారం డివిజన్ యాదవ్ సంఘము ఆధ్వర్యంలో శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం కొమురన్న యాదవ్, కాటారం సబ్ డివిజన్ అధ్యక్షులు ఆత్మకూరి స్వామి యాదవ్, ఉపాధ్యక్షులు కొడారి బాపు యాదవ్, మండల అధ్యక్షులు బొంతల రాజు యాదవ్, గౌరవ అధ్యక్షులు యాదండ్ల రామన్న యాదవ్, యూత్ అధ్యక్షులు పంచిక మల్లేష్ యాదవ్, ఇప్పలపల్లి గ్రామ పంచాయతీ గౌరవ అధ్యక్షులు పోచంపెల్లి కత్తెరసాల యాదవ్, ఇప్పలపెల్లి గ్రామ సర్పంచ్ అక్కల రాజేశ్వరి కత్తెర సాల యాదవ్, నగేష్ యాదవ్, యాదండ్ల గట్టయ్య యాదవ్ పాల్గొన్నారు.



సీఎంపిఎఫ్ చిట్టీలు పంపిణీ

నవతెలంగాణ- కోల్ బెల్ట్

భూపాలపల్లి ఏరియా కేటికే-5 గని మేనేజర్ ఎండి. జాకీర్ హుస్సేన్ గని ఉద్యోగులకు బుధవారం సీఎం పిఎఫ్ (కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్) చిట్టీలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పిఓ గుండు రాజు, టీబీజీకేఎస్ పిట్ సెక్రెటరీ గాజె సాంబయ్య, ఏఐటీయూసీ పిట్ సెక్రటరీ దోర్నాల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



మానసికోల్లాసానికి క్రీడలు : ఎంపీపీ, జెడ్పీటీసీ

నవతెలంగాణ-చిట్యాల

క్రీడలు మానసికంగా, శారీరకంగా ఎంతో దోహదపడతాయని ఎంపీపీ దావు వినోదవీరారెడ్డి, జెడ్పిటిసి సాగర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో చిట్యాల క్రికెట్ ప్రీమియర్ లీగ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను వారు ప్రారంభించారు. అనంతరం చిట్యాల, టేకుమట్ల జడ్పిటిసిలు గొర్రె సాగర్, పులి తిరుపతిరెడ్డి పాల్గొని మాట్లాడారు. క్రీడలు ఏర్పాటు చేసిన కమిటీ అధ్యక్షులు చింతల మహేందర్, కమిటీ సభ్యులను అభినందించారు. క్రీడాకారులకు గెలుపోటములు సహజం అని, క్రీడా స్ఫూర్తితో క్రీడల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ నెంబర్ ఎండి రాజ మహమ్మద్, ఎంపిటిసి దెబ్బట అనిల్, మన పోశాలు, సుమన్ , క్రీడాకారులు రాజ్ కుమార్,రాజేందర్ వివిధ పార్టీలకు చెందిన నాయకులు స్వామి సురేష్ తదితరులు పాల్గొన్నారు.



ఓసీ-2 ఉద్యోగులకు జీఎం అభినందన

నవతెలంగాణ- కోల్‌బెల్ట్

భూపాలపల్లి ఏరియా కేటికే ఓసి-2 ఉద్యోగులను ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు అభినందించి, మూడు షిఫ్టుల ఉద్యోగులకు బహుమతులు అందజేశారు. బుధవారం ఉద్యోగుల అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన గత ఆర్థిక సంవత్సరం మార్చి 31న గతంలో ఎన్నడూ సాధించని రికార్డ్ ఒక్కరోజులో 16,201 టన్నుల ఉత్పత్తి రవాణాను సాధించడంలో భాగస్వాములైన ప్రతి ఒక్క ఉద్యోగిని ఆ గని ప్రాజెక్టు ఆఫీసర్ వెంకట్రామిరెడ్డి, ప్రాజెక్ట్ ఇంజనీర్ యాదయ్య, గని మేనేజర్ బిక్షమయ్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి బహుమతులు అందజేశారు. అత్యధిక బొగ్గు రవాణాను వేగవంతం చేయడానికి గాను గని వద్ద నూతన చెక్ పోస్టును ఆయన ప్రారంభించారు. బుధవారం ఏరియా జీఎం బళ్లారి శ్రీనివాసరావు జన్మదినాన్ని పురస్కరించుకొని గని ఉద్యోగులంతా ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గని అడిషనల్ మేనేజర్ కాలేషా, సేఫ్టీ ఆఫీసర్ నజీర్, బ్లాస్టింగ్ ఇన్చార్జి శంకర్, షిఫ్ట్ అండర్ మేనేజర్ సమ్మిరెడ్డి, శ్రీనివాసరావు ,మోహన్, ఇంజనీర్స్ శంకర్ రావు, రాజశేఖర్, ప్రశాంత్, సంక్షేమ అధికారి ప్రశాంత్, టిబిజికెఎస్ యూనియన్ నాయకులు భూపాల్ పల్లి బ్రాంచ్ ఇన్చార్జి బట్టల సమ్మయ్య, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ మోట పలుకుల రమేష్, ఫిట్ సెక్రటరీలు ప్రేమ్ సింగ్- టిబిజికేఎస్, ఎండి కరీముల్లా-ఏఐటీయూసీ తదితరులు పాల్గొన్నారు.

వైద్యం కోసం 'జ్వాలా యూత్' సాయం

నవతెలంగాణ-మంగపేట



మండలం లోని మల్లూరుకు చెందిన బర్పటి జ్యోతి తలలో బ్లడ్ క్లాటై మెదడు ఇన్ఫెక్షన్ కావడంతో పరిస్థితి ప్రమాదకరంగా ఉండడంతో ఆమె వైద్యా నికి జ్వాలా యూత్ అసోసియేషన్ తరుపున సుమారు రూ.30 వేల ఆర్థిక సమాయం అందజేసినట్లు అధ్యక్షుడు కోడెల నరేష్ తెలిపారు. బుధవారం జ్యోతి ఇంటికి చేరుకున్న సభ్యులు ఆమె ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని ఆవేదన వ్యక్తం చేశారు. రెక్కాడితే డొక్కాడని కుటుంబం కావడంతో మెరుగైన వైద్యం కోసం ఖమ్మం జిల్లా కేంద్రంలోని స్పర్శ ప్రైవేటు వైద్యశాలలో ఆపరేషన్ కోసం సుమారు లక్ష రూపాయల ఖర్చు అవుతుందని తెలిపినట్లు బాదితురాలు భర్త తెలపడంతో జ్వాలా యూత్ దాతల సహకారంతో సుమారు 29 వేల రూపా యలు సేకరించి అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జ్వాలా యూత్, ఏటూరునాగారం బ్లడ్ డోనర్స్ సభ్యులు పాల్గొన్నట్లు తెలిపారు.

బండి అరెస్ట్ పిరికి చర్య : కృష్ణయ్య

నవతెలంగాణ-మంగపేట

టెన్త్ ప్రశ్నా పత్రాల లీక్ కేసులో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అరెస్టు బీఆర్‌ఎస్ పార్టీ పిరికి పంద చర్య అని గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి తాటి కష్ణయ్య అన్నారు. బుదవారం పోలీసులు తాటి కష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి గాజుల కృష్ణ, మండల అధ్యక్షుడు లోడే శ్రీనివాస్ గౌడు, జిల్లా ఉపాధ్యక్షుడు అల్లె జనార్దన్, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు దంతనపల్లి నరేందర్‌ను అరెస్టు చేసి స్టేషనకు తరలించారు. అనంతరం కృష్ణ విలేకర్లతో మాట్లాడుతూ బండి సంజయ్‌ని పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని ఖండించారు. సీఎం కేసీఆర్ కు రాష్ట్రంలో రాజకీయ సమాధి కడతామని అవినీతి అక్రమాలను కప్పిపుచ్చుకునేందుకే బీజేపీ నాయకుల అక్రమ అరెస్టులు చేస్తున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో గద్దల రఘు, బంబోతుల మురళి, జవంగుల రవీంద్ర, రామటేంకి సమ్మయ్య, ఎస్డి.నాగుల్ మీరా, లోడిగ మధుకర్, వడ్లకొండ సాంబయ్య, కొత్తపల్లి కుమారస్వామిపాల్గొన్నారు.

బండి సంజయ్‌ను కఠినంగా శిక్షించాలి

- బీఆర్‌ఎస్ నాయకులు
- బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-భూపాలపల్లి



రాష్ట్రంలో పరీక్షల పేపర్ లీక్ చేసింది బీజేపీ నాయకులు అని, రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ను కఠినంగా శిక్షించాలని భూపాలపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ సెగ్గం వెంకటరాణి సిద్దు, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ బుర్ర రమేష్ అన్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జెడ్పీ చైర్‌పర్సన్, బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ఆదేశాల మేరకు బీఆర్‌ఎస్ అర్బన్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో పదవ తరగతి పరీక్ష పేపర్ల లీకేజీలో నిందితుడైన సంజయ్ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా భూపాలపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ సెగల వెంకటరాణి సిద్దు, టీఆర్‌ఎస్ అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్ధన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ బుర్ర రమేష్ మాట్లాడుతూ... కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ దేశంలో ప్రజా వ్యతిరేఖ పాలనను కొనసాగిస్తుందన్నారు. కేసీఆర్ నేతృత్వంలో ఏర్పడిన బీఆర్‌ఎస్‌ను అస్థిర పరచాలనే ఉద్దేశ్యంతో రాష్ట్రంలో కుట్రపూరితమైన వాతావరణాన్ని సృష్టిస్తున్నారన్నారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై సీబీఐ, ఈడీ దాడులు చేపిస్తూ, కేసులు వేస్తూ కోర్టులను తిప్పుతున్నారన్నారు. బండి సంజయ్ రాష్ట్రంలోని పదవ తరగతి చదువుతున్న 5 లక్షల మంది విద్యార్థులను అయోమయం చేసే విధంగా, వారి బంగారు భవిష్యత్తును అంధకారం చేసేలా పదవ తరగతి పరీక్ష పేపర్ లీక్ చేసే స్కాంలో ఉండటం సిగ్గుమాలిన చర్యల అన్నారు. బీజేపీ కుట్రలను దేశ ప్రజలు గమనిస్తున్నారు. బీజేపీ నాయకులు ముందు రోజుల్లో తెలంగాణ ప్రజల చేతిలో గుణపాఠం తప్పదని హెచ్చరించారు. నీళ్లు నియమాకాలు పేరుతో సాధించుకున్న తెలంగాణలో సీఎం కేసీఆర్ సురక్ష పాలను కొనసాగిస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రంలోని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో పోటీ పరీక్షలు నిర్వహిస్తుంటే బండి సంజయ్ తన అనుచరులతో కలిసి పేపర్ లీకేజీలు చేస్తున్నాడన్నారు. విద్యార్థుల జీవితాలతో ఆడుకునే చిల్లర రాజకీయాలు మానుకోవాలని హెచ్చరించారు. రాజకీయంగా సీఎం కేసీఆర్ ఎదురుకోలేకనే, పనికి మాలిన చిల్లర చర్యలకు బండి సంజయ్ పాల్పడుతున్నాడన్నారు. అనంతరం పార్టీ ప్రజా ప్రతినిదులను, నాయకులను భూపాలపల్లి పోలీస్లు అరెస్ట్ చేసి, పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గండ్ర హరీష్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ మేకల సంపత్ కుమార్, కౌన్సిలర్లు నూనె రాజు, శిరుప అనిల్, ముంజంపెల్లి మురళీధర్, మంగళపెల్లి తిరుపతి, ఎడ్ల మౌనిక శ్రీనివాస్, చల్ల రేణుక, ముంజాల రవీందర్, భారత జాగృతి జిల్లా అధ్యక్షుడు మాడ హరీష్ రెడ్డి, నాయకులు పానుగంటి శ్రీనివాస్, బీబీచారి, రాయమల్లు, పిల్లలమర్రి నారాయణ, లతోపాటు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


అలవెన్స్‌లపై స్పష్టత ఇవ్వకుంటే ఆందోళనలు ఉధృతం : బీఎంఎస్

నవతెలంగాణ- కోల్ బెల్ట్



ఈనెల 18న జరిగే జేబీసీసీఐ-11వ వేజ్ బోర్డ్ సమావేశంలో అలవెన్స్‌లపై స్పష్టత ఇవ్వకుంటే బొగ్గు పరిశ్రమల్లో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బీఎంఎస్) ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని సంఘం భూపాలపల్లి బ్రాంచ్ ఉపాధ్యక్షులు అప్పాని శ్రీనివాస్ హెచ్చరించారు. బుధవారం భూపాలపల్లి ఏరియాలోని కేటికే-1గనిలో ఆయన పర్యటించి మాట్లాడారు. కార్మికులకు 19 శాతం మినిమం గ్యారెంటీ బెన్ఫిట్ (ఎంజిబి) మాత్రమే అంగీకారం కుదిరిందని, మిగిలిన అన్ని అంశాలపై యాజమాన్యం ఈ నెల18 న కలకత్తాలో జరిగే సమావేశంలో నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. కొంతమంది ఉన్నతాధికారులు కావాలనే ఫిబ్రవరి 10, 2023న కలకత్తా హైకోర్టు తీర్పు తర్వాత కూడా వేజ్ బోర్డు 9వ సమావేశాన్ని ఆలస్యం చేశారని తెలిపారు. వేజ్ బోర్డు సమావేశంలో అన్ని సంఘాల సమన్వయంతో బీఎంఎస్ 11వ వేతన సవరణ ఒప్పందాన్ని పూర్తి చేసిన తర్వాతే మంత్రిత్వ శాఖ ఆమోదానికి పంపాలని ప్రయత్నిస్తోందన్నారు. కొంత మంది అజ్ఞానులు, కొన్ని స్వార్థపర సంఘాలు 19 శాతం ఎంజిబి అమలు చేయలేదని బీఎంఎస్‌పై తప్పుడు ప్రచారం చేస్తూ బొగ్గు కార్మికులను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. బిఎంఎస్ ఇతర అన్ని యూనియన్లను సమన్వయం చేసి కార్మికుల ప్రయోజనాలను దష్టిలో ఉంచుకుని పూర్తి సెటిల్‌మెంట్‌ను ఖరారు చేసేలా కోల్ ఇండియా మేనేజ్‌మెంట్‌పై ఒత్తిడి తెచ్చామన్నారు. దీంతో ఈ నెల 18న అలవెన్సులపై జేబీసీసీఐ 11వ సమావేశం నిర్వహి స్తున్నారని అన్నారు. భూపాలపల్లి ఏరియా లో అధికారుల నిర్లక్ష్యం వల్లే భూగర్భగనుల్లో ఉత్పత్తికి అంత రాయం కలుగుతుందని అన్నారు. తద్వారా లక్ష్యసాధ నలో ఏరియా వెనుకబడుతున్నదని ఆరోపించారు. ఎస్‌డిఎల్ యంత్రాలకు విడిబాగాలు అందుబాటులో లేకపోవడం, బొగ్గు నింపటానికి ఖాళీలు సరిపడు లేకపోవడం, డిస్ట్రిక్ పని స్థలాల్లో పనులు, వసతులు మెరుగు పర్చకపోవం, తదితర వాటిలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. వసతుల కల్పనలో ఉద్యో గులకు సహకరించి ఉత్పత్తి లక్ష్య సాధనపై దృష్టి సారిం చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఓరం లక్ష్మణ్, అన్నం శ్రీనివాస్, కే భాస్కర్, అల్లం శ్రీనివాస్,లక్ పతి,ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
3
హనుమకొండ, వరంగల్
గురువారం 6 ఏప్రిల్ 2023







అప్రతిష్టపాలు చేసేందుకే పేపర్ లీకేజీ : బీఆర్ఎస్

నవతెలంగాణ-నర్సంపేట

పదొవ తరగతి పేపర్ లీకేజీ చేసేందుకు ఉసిగొల్పి రాష్ట్ర ప్రభుత్వాన్ని అప్రదిష్టపాలు చేసేందుకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుట్రపన్నారని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. బుధవారం తెలంగాణ అమరవీరుల స్తూపం ఎదుట బండి సంజయ్ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బండిసంజయ్‌ని ఎంపీ పదవీని వెంటనే భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాయిడి రవీందర్ రెడ్డి, నల్లా మనోహర్ రెడ్డి, మునిగాల వెంకట్ రెడ్డి, లెక్కల విద్యాసాగర్‌రెడ్డి, నాగెల్లి వెంకటనారాయణ గౌడ్, దార్ల రమాదేవి, రాయిడి దుష్యంత్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజనీ, గోనె యువరాజు, మండల శ్రీనివాస్, వాసం కరుణ, ఇందిరా, తిరమల, సత్యనారాయణ, ఎంపీపీ మోతె కలమ్మ పద్మనాభ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కోడలిపై మామ అఘాయిత్యం

నవతెలంగాణ-భీమదేవరపల్లి

కోడలిపై మామ అఘాయిత్యానికి పాల్పడినట్లు వంగర ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు తెలిపారు. మండలంలోని రంగయ్యపల్లి కాశ కాలనీకి చెందిన సయ్యద్ గోరిమియా దుబాయ్‌లో ఉంటున్నారు . తన భార్య ఇద్దరు పిల్లలతో కలిసి కాశ కాలనీలో నివాసముంటుంది. దగ్గరలోని మరొక ఇంటిలో ఒంటరిగా ఉంటున్న మహిళ అత్త మామలైన సయ్యద్ యాకూబ్, లాలీబీ నివాసం ఉంటున్నారు . ఒంటరిగా ఉంటున్న కోడలిపై మామ సయ్యద్ యాకూబ్ బుధవారం అఘాయిత్యానికి పాల్పడగా ఆమె కేకలు వేయడంతో కోడలిపై దాడి చేసి పరారయ్యాడు. బాధితురాలు వంగర పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా సయ్యద్ యాకూబ్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు ఎస్సై తెలిపారు.

ప్రైవేట్ సంస్థల్లో రిజర్వేషన్లు అమలు చేయాలి

బీఆర్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు చింత భాస్కర్



నవతెలంగాణ-వరంగల్

ప్రైవేట్ సంస్థల్లో రిజర్వేషన్లను అమలు చేయాలని బీఆర్‌హెచ్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు చింత భాస్కర్ అన్నారు. వరంగల్ దేశాయిపేట్ సీకేఎం కళాశాల జంక్షన్‌లో బడుగు రిజర్వేషన్ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో బుధవారం పోస్టర్ ఆవిష్కరించారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు ప్రయివేటు సంస్థలైన, వ్యాపార, వాణిజ్య ఐటీ సంస్థల్లో కూడా అమలు చేయించాలనే లక్ష్యంతో స్థాపించి ఈ సంస్థను చాలా ప్రచారం చేసి ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగ యువతీ,యువకులను చైతన్యంచేసే విధంగా అందరం కలిసి కట్టుగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సౌరం కట్టయ్య, కలకోట్ల ప్రభాకర్, దామెర శ్యామ్, తరాల కుమార్, జన్ను రవి, కాజీశాల నరేశ్, హనుమకొండ విజయ్ పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల పరిధిలోని ఎస్సీ కాలనీకి చెందిన జంగిలి రాణి (40) అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మండల నాయకుడు కంది కృష్ణ చైతన్యరెడ్డి తన మిత్రులతో బుధవారం మృత దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిఅంత్యక్రియల నిమిత్తం రూ. 10వేలు ఆర్థిక సహాయం మృతురాలి కుమారుడికి అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేను చేసే ప్రతి సామాజిక సేవలో మిత్రులే నా బలం, ప్రజలే నా బలగం అని జంగిలి రాణి కుటుంబం అధైర్య పడవద్దని అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. ఆయన వెంట మండల నాయకులు అశోక్ రెడ్డి, బర్ల దేవదాసు, కొంకటి రమేష్, కందిక సునీల్, జంగిలి రాజు, నర్మెట్ట సాంబయ్య, సాదు నర్సింగరావు, నర్మట యాదగిరి, పసునూరి యాకూబ్, తదితరులు పాల్గొన్నారు.

విద్యా వ్యవస్థను నాశనం చేస్తున్న ప్రభుత్వం

నవతెలంగాణ-చెన్నారావుపేట

మన రాష్ట్రంలో టీఎస్‌పిఎస్‌సి నుంచి టెన్త్ ప్రశ్న పత్రాల లీకేజీ వరకు అన్ని వ్యవస్థలు కుప్పకూలి లక్షలాది మంది విద్యార్థులు నిరుద్యోగులతో బీ ఆర్ఎస్ ప్రభుత్వం చెలగాటమాడుతూ, విద్య వ్యవస్థను నాశనం చేస్తున్నారని కాంగ్రెస్ బీసీ జిల్లా నాయకులు సాయిలీ ప్రభాకర్ పటేల్ అన్నారు. మండల పరిధిలోని బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం అశ్రద్ధ వల్ల 2019లో ఇంటర్ పేపర్ల వ్యాల్యూషన్లో అక్రమాలు జరిగాయి ఎందరో విద్యార్థులు ఆత్మహత్యలు కూడా చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి విద్యావ్యవస్థను పటిష్టం చేయాలి హాస్టల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలి ఎప్పటికప్పుడు విద్యాశాఖ వారు పర్యవేక్షించాలని, అదే విధంగా టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ పెద్దల హస్తం ఉందని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి కాబట్టి ఈ అంశాన్ని సీబీఐతో విచారణ చేయించి బాధ్యులను శిక్షించాలని డిమాండ్ చేశారు.

లబ్దిదారులకు పాడి గేదెల పంపిణీ



నవతెలంగాణ-నెక్కొండ రూరల్

దళితుల అభ్యున్నతి కోసం నర్సంపేట నియోజకవర్గంలో పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టిన దళితులకు పాడి గేదెల పంపిణీతో దళితులకు ఎంతో ఉపయుక్తంగా ఉందని అలంకానిపేట సర్పంచ్ మాదాసు అనంత లక్ష్మి రవి అన్నారు. నెక్కొండ మండలంలో వివిధ గ్రామాలకు చెందిన 20 మంది లబ్ధిదారులకు ప్రతిష్టాత్మకంగా ఎస్సీ కార్పొరేషన్లో చేపట్టిన దళితులకు పాడిగేదల పంపిణీలో భాగంగా అలంకానిపేటకు చెందిన నలుగురు లబ్ధిదారులకు రెండు గేదెల చొప్పున బుధవారం సర్పంచ్ పంపిణీ చేశారు. హర్యానా రాష్ట్రం నుంచి ఎంపిక చేసిన పాడి గేదెలను అధికారుల సమక్షంలో లబ్ధిదారుల గ్రామాలకు దిగుమతి చేశారు. నర్సంపేట శాసనసభ్యులు పెద్ది సుదర్శన్‌రెడ్డి కృషితో పైలెట్‌ప్రాజెక్టుగా తీసుకువచ్చి దళితులు జీవితాలలో వెలుగులు నింపుతున్న సీఎం కేసీఆర్ కు దళితులు రుణపడి ఉంటారన్నారు. కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు గార్లపాటి నిరంజన్ రెడ్డి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

106 సర్వే నెంబర్‌కు హద్దురాళ్లు ఏర్పాటు చేయాలి

ప్రభుత్వ భూమిని సందర్శించిన సీపీఐ (ఎంఎల్) లిబరేషన్



నవతెలంగాణ-హసన్‌పర్తి

హసన్‌పర్తి మండల కేంద్రంలోని 106 సర్వే నెంబరు గల ప్రభుత్వ భూమిని భూ ఆక్రమణదారుల నుంచి రక్షించాలని, 15ఎకరాల తొమ్మిది గుంటల భూమికి హద్దురాళ్ళు ఏర్పాటు చేయాలని సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ డిమాండ్ చేసింది. బుధవారం మండల కేంద్రంలోని ఔసలోని కుంట ప్రభుత్వ భూమిని ఆపార్టీ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా, జిల్లా నాయకులు గోల్కొండ కుమార్ ప్రతినిది బృందం సందర్శించి ఆ భూమిని పరిశీలించారు. ప్రభుత్వ భూమి మొత్తం కబ్జాకు గురవుతుందని ఈ సందర్భంగా వారు ఆవేధన వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయన్నారు. పదిహేను ఎకరాల ఆ భూమిలో ఇల్లులేని నిరుపేదలందరికీ ఇండ్ల స్థలాలు పంపిణీ చేయాలని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అక్రమంగా మట్టి తవ్వకాలు జరుపుతున్నారని, కొద్ది మంది మొరం దందా చేస్తూ భూమిని గుంతల మార్చారని తెలిపారు. రానున్న రోజుల్లో ప్రభుత్వ భూమిని కాపాడేందుకు తమ పార్టీ ఆధ్వర్యంలో కార్యాచరణ రూపొందించి పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు ఆకునూరి జగన్, మేకల కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

టీపీసీసీ సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు

మండలంలో కొనసాగిన హాత్ సే హాత్ జోడోయాత్ర



నవతెలంగాణ-శాయంపేట

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలులో పూర్తిగా విఫలం చెందాయని టీపీసీసీ సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ గండ్ర సత్యనారాయణ రావు ప్రభుత్వాలపై ధ్వజమెత్తారు. మండలంలోని గట్లకానిపర్తి, నరసింహులపల్లి, సూరంపేట, మాందారిపేట, కొత్తగట్టు సింగారం గ్రామాలలో బుధవారం హాత్‌సే హాత్ జోడోయాత్ర పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి అధ్యక్షతన కొనసాగగా, ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. గట్లకానిపర్తి గ్రామంలో మిర్చి ఏరుతున్న కూలీలతో మాట్లాడారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి యాత్రను కొనసాగించారు. ఆయా గ్రామాలలో ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీ జెండాలను ఎగురవేశారు. ఇంటింటికి తిరుగుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను వివరిస్తూ ముద్రించిన కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని మోడీ, సీఎం కేసీఆర్ దేశ, రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమయ్యారని మండిపడ్డారు. ప్రజా సంక్షేమానికి పాటుపడే కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులు మారపల్లి రవీందర్, చిందం రవి, బొమ్మకంటి చంద్రమౌళి, సాంబయ్య, వైనాల కుమారస్వామి, జనార్ధన్, సాంబమూర్తి, రాజిరెడ్డి, సంజీవరెడ్డి, రమణయ్య, రాజేందర్, దిలీప్, శ్రీనివాస్, అనుబంధ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణను అస్థిరపరిచేందుకు బీజేపీ కుట్ర

ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్



నవతెలంగాణ-హన్మకొండ

పేపర్ లీకేజీల పేరుతో శాంతి భద్రతల సమస్య సష్టించి ప్రభుత్వాన్ని అస్థిరపరచాలన్న భారీ కుట్రకు తెరలేపిన భారతీయ జనతా పార్టీ తెరలేపిందని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. బుధవారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ తీరుకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి టిఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్‌భాస్కర్ హనుమకొండ ఆదాలత్ సర్కిల్ దగ్గర నిరసన తెలిపి కోర్టు ముందు బండి సంజయ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేసేందుకు బిజెపి ఎన్నాళ్లుగానో కుట్ర చేస్తుందని ఇందులో భాగం గానే మతాల మధ్య న చిచ్చు పెట్టిఅల్లర్లు లేపే ప్రయత్నం చాలా కాలంగా చేస్తుందని అన్నారు. దీంతోపాటు ప్రతి అంశాన్ని శాంతి భద్రతల సమస్యగా మార్చేందుకు ప్రయత్నం చేస్తుంది. తాజాగా పేపర్ లీకేజీల పేరిట మరో కుట్రకు బీజేపీ తెరలేపిందని పేపర్‌లీకేజీ పేరుతో జరిగిన ప్రతి సంఘటన వెనుక బిజెపి అనుచరులు, సానుభూతిపరులు ఉంటున్నారని ఆరోపించారు. మొన్న టిఎస్పీఎస్సీ పరీక్షల పేపర్ లీకేజీ దాని ప్రధాన నిందితుడు రాజశేఖర్ రెడ్డి బిజెపి కార్యకర్త నిన్నతెలుగుపేపర్ లీకేజీకి పాల్పడిన టీచర్ బందెప్పా కూడా బిజెపిదే. ఆయన ఆ పార్టీ అనుబంధ సంఘం సభ్యుడు ఆయనకు క్రిమినల్ రికార్డు నేర చరిత్ర కూడాఉన్నది. తాజాగా హిందీ ప్రశ్నపత్రం లీక్ చేసింది బండిసంజయ్ అనుచరుడు ప్రశాంత్ వీళ్ళందరికీ ఉన్న కామన్ కనెక్షన్ బిజెపి. వీరెవరు కూడా ముసుగు కప్పు కోలేదు. బహిరంగంగానే బిజెపి కార్యకర్తలుగా చలామణి అవుతున్నారు. పైగా లీకేజీ చేసిన పేపర్లు మొదట చేరుతుంది బిజెపి కార్యాలయానికి, బండి సంజయ్‌కే. దీంతో కుట్ర కార్యాచరణ ఎక్కడ ప్రారంభమైందో అర్థమవుతుంది ఏదో పొరపాటు వలన పేపర్ లీక్ అయితే అది వాట్సా ప్ లోకి ఎందుకువస్తుంది. కేవలం పరీక్షప్రారంభం అయిపోయిన తర్వాత బయటకు తీసుకువచ్చి పేపర్ లీక్ అయింది అంటూ లక్షలాదిమంది తల్లిదండ్రుల మనసుల్లో అనుమానాన్ని చొప్పించడం ప్రధాన ఎజెండా అందుకోసమే సామాజిక మాధ్య మాల్లో మీడియాలో పేపర్ లీకేజీ అంటూ ప్రచారం చేశారు. బిజెపికి యువతను విద్యార్థులను దూరం చేసేందుకే ఉద్యోగాల నోటిఫికేషన్ ప్రభుత్వం ఇచ్చింది. ఇది కుట్ర అంటూ అర్ధరహితంగా మాట్లాడిన బండి సంజయ్ యువకుల నుంచి ఎలాంటి స్పందన రాకపోవడం తోబిజెపి కార్యాలయం కేంద్రంగా పేపర్ లీకేజీ కుట్రలు చేస్తున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రజల ముందుకుపోయేందుకు ఎలాంటి ఎజెండా బిజెపికి లేదు. దీంతో ఇలాంటి కుట్రలతో దుర్మార్గపూరితమైన అంశాలను లేవనెత్తి శాంతి భద్రతల సమస్యను రాష్ట్రంలో సష్టించే కుట్ర చేస్తుంది . భవిష్యత్తులో రోడ్లు, బస్సులు, విద్యుత్ సరఫరా వ్యవస్థ, ప్రాజెక్టుల ధ్వంసం వంటి వాటిని చేసి కూడా ప్రజా జీవితాన్ని చిన్నాభిన్నం చేసి కుట్రలకు బిజెపి తెగబడుతుందన్నది అర్థమయి పోయిందని అందుకే తెలంగాణ ప్రజానీకం అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవ రెడ్డి, కుడా చైర్మన్ సంగం రెడ్డి సుందర్ రాజ్ యాదవ్, స్థానిక ప్రజా ప్రతినిధులు, యువజన, విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

ఉన్నత చదువుతోనే బంగారు భవిష్యత్ : కలెక్టర్ ప్రావీణ్య



నవతెలంగాణ-వరంగల్

ఉన్నత చదువుతూనే మంచి భవిష్యత్ ఉంటుందని వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ 116 వ జయంతి సందర్భంగా జిల్లా పరిషత్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ జీవితంమన అందరికి ఆదర్శప్రాయమన్నారు. ఎస్సీ సంక్షేమం, కార్పొరేషన్ శాఖల ద్వారా ప్రభుత్వం ఎస్సీ పిల్లల కోసం స్కాలర్షిప్‌లను అందచేస్తుందన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు డాక్టర్‌లుగా, ఇతర మంచి మంచి స్థానాల్లో సెటిల్ అయ్యారన్నారు. మనఊరు-మనబడికార్యక్రమం ద్వారా నేడు ప్రభుత్వ పాఠశాల రూపురేఖలుమారి ప్రైవేట్ కు దీటుగా కనిపిస్తు న్నాయన్నారు. నిరుపేదవిద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో నాణ్యమైన విద్య అందుతుందన్నారు. దళితబంధు ద్వారా జిల్లాలో 303 యూనిట్‌లని అందించామని, దీనితో నేడు ఎన్నో ఎస్సీ కుటుంబాల ఆర్థిక పరిస్థితి మెరుగు పడిందన్నారు.వారి జీవితం లో మార్పులు రావడం తో పాటు మరో పది మందికి ఉపాధి కల్పించే స్థాయికి నేడు ఎస్సీకుటుంబాలు అభివృద్ధి చెందాయన్నారు.

ఆర్ టిఎఫ్,ఎంటీఎఫ్ కోసం చాలా తక్కువ దరఖాస్తు లు వస్తున్నా యని దీని పైన అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఎస్సీ సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు. అనంతరం నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య ప్రారంభ దశలోనే సమాజంలో మెరుగులు దిద్దిన మహనీయుడు జగ్జీవన్‌రామ్ అని కొనియాడారు. ఆరున్నర దశబ్దాలుగా సంఘ సంస్కరణలపైన పోరాడినజగ్జీవన్‌రామ్ మనకు ఆదర్శప్రాయుడన్నారు. ఆ రోజుల్లో సమాజంలో ఉండేఅవహేళన, వివక్షను ఎలా సమయస్ఫూర్తితో ఎదుర్కోవాలో తెలిపి జగ్జీవన్‌రామ్ ప్రజలను ముందుకు నడిపించారని అన్నా రు. త్వరలో నర్సంపేటలో డాక్టర్ బీఆర్.అంబేద్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే రూ.1కోటితో అంబేద్కర్‌భవన్, రూ.2 కోట్లతో బంజారాభవన్‌ను నిర్మించనున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌లు అశ్విని తానాజీ వాకాడే, శ్రీవాత్సవ, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

రైల్వే ఓవర్ బ్రిడ్జిపై రోడ్డు ప్రమాదం-రెండు గంటలు ట్రాఫిక్ జామ్



రైల్వే ఓవర్ బ్రిడ్జిపై జరిగిన రోడ్డు ప్రమాదం వాహన దారులనుభయాందో ళనకు గురి చేసింది. బుధవారం తెల్లవారు ఝామున కరీంనగర్ నుంచి కుటుంబ సభ్యులతో కలిసి వస్తున్న కారు ఎల్లాపూర్ రైల్వే ఓవర్ బ్రిడ్జిపైకి రావడంతో ఎదెరుగా వస్తున్న కర్ర లారీనివేగంగా ఢీకొట్టింది.

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని ఎల్లాపూర్ రైల్వే ఓవర్ బ్రిడ్జిపై బుధవారం తెల్లవారుఝామున రోడ్డు ప్రమాదం జరిగిం ది. రోడ్డు ప్రమాదంలో గాయపడిన బాధితులను 108 వాహనంలో నగరంలోని ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్య చికత్సలు అందిస్తున్నారు. ఈ రోడ్డు ప్రమాదంవల్ల సుమారు రెండుగంటల పాటు ట్రాఫిక్ అంతరాయం కలిగి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. స్థానికులు, ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం వివరాల్లోకి వెళితే... మండలంలోని ఎల్లాపూర్ ఈ ఘటనలో కరీంనగర్ నుంచి వస్తున్న కారులో ప్రయాణిస్తున్న డ్రైవర్‌తోపాటు పక్కనేఉన్న మరో యువతికి గాయాలు కాగా స్థానికులు 108 వాహనంలో నగరంలోని ఆసుపత్రికి తరలించారు. కాగా బుధవారం తెల్లవారుజామున జరిగిన ఈ ప్రమాదం లారీ డ్రైవర్ డిప్పర్‌లైట్లు వేయకపోవడం వల్ల కారు నడుపుతున్న డ్రైవర్‌కు పక్కనే ఉన్న రోడ్డు పూర్తిగా కనిపించకపోవడం వల్ల ఒక్కసారిగా లారీకి వేగంగా ఢీకొట్టినట్లుగా ప్రత్యక్ష సాక్ష్యులు చెబుతున్నారు. లారీ డ్రైవర్ నిర్లక్ష్యం ఓకారు ప్రమాదానికి గురైనట్లు అనుభవజ్ఞులైన డ్రైవర్లు చెబుతున్నారు. ఈ కారు ప్రమాదం తెల్లవారు జామునకావడంతో కరీంనగర్- హన్మకొండ ప్రధాన రహదారిపై సుమారు రెండు కిలో మీటర్ల మేరకు ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. విషయం తెలిసిన ఇన్‌స్పెక్టర్ రావుల నరేందర్ పోలీసులను అప్రమత్తం చేశారు.

అలస్యంగా వచ్చిన పోలీ సులు సుమారు రెండు గంటలపాటు నిలిచిపోయిన వాహనాలను క్రమబద్దీకరించి ట్రాఫిక్‌ను నియంత్రిం చి వాహనదారులకు ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకోవడంతో వాహనదారుల ఊపిరి పీల్చుకున్నా రు. అప్పటికే ఆర్‌టీసీబస్సులు దారి మళ్లింపుకు చర్య లు తీసుకోగా జయగిరి మీదుగా అనంతసాగర్ చేరు కునే ప్రయత్నం పూర్తిగా విఫలమైంది. దీంతో ఆర్‌టీ సీ ప్రయాణికులు తీవ్ర ఇబ్బదులు పడ్డారు. అనంత రం జయగిరి అనంతసాగర్ మధ్యలో రహదారి మరమ్మతులు చేస్తుండడంతో వాహనాలు తిరిగి చింతగట్టు ఔటర్ రింగు రోడ్డు నుంచి దేవన్నపేట మీదుగా అనంతసాగర్ చేరుకొని అక్కడి నుంచి కరీంనగర్ మీదుగా వివిద ప్రాంతాలకు వాహనాలు తరలివెల్లాల్సి వచ్చింది.

ప్రజల్లోని వ్యతిరేకతను తట్టుకోలేకే అరెస్టులు : రేవూరి



నవతెలంగాణ-నర్సంపేట

ప్రజల్లోఉన్న వ్యతిరేకతను తట్టుకోలేకే సీఎం కేసీఆర్ పోలీసులను ఉసిగొల్పు అరెస్టులు చేయిస్తు న్నాడని మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రేవూరి మాట్లాడారు.పదవ తరగతి పరీక్ష పేపర్ లీకేజీపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌ని అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ప్రశాంత్ అనే యువకుడు అందరికివాట్సప్‌లో పోస్టులు చేసినట్లే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా కొనసాగుతున్న బండి సంజయ్‌కి పంపించాడని తెలిపారు. కుట్ర కేసుగా ఏవిధంగా అరెస్టు చేస్తారని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని రగిలించి కేసీఆర్ కుటుంబం బాగుపడిందన్నారు. అధికారంలో ఉంటూ అనేక రకాలుగా కేసీఆర్ కుటుంబం అవినీతికి పాల్పడుతుందని ప్రజలు భావిస్తున్నారన్నారు. లక్షలకోట్ల అప్పులు తీసుకొచ్చి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేసి కేసీఆర్ కుటుంబం దోచుకుందని ఆరోపించారు. కేటీఆర్‌కు రియల్ఎస్టేట్‌తో సంబంధం, కవితకు లిక్కర్ స్కామ్‌లో మూడు దఫాలుగా విచారణ కేసీఆర్ కుటుంబం అవినీతిని తేటతెల్లం చేస్తుందని విమర్శించారు. భారత దేశంలోని పార్టీలన్నింటికీ ఖర్చుపెడతాననీ కేసీఆర్ ప్రకటించడం చూస్తే ఈ ఎనిమిదేండ్లలో ఎంతటి అవినీతికి పాల్పడ్డాడో తెలుస్తుందన్నారు. ఈ అరెస్టులతో భయపడేది లేదని ఎంతగా అణిచివేత చర్యలు చేపడితే అంతే స్థాయిలో కేసీఆర్ పతనం కాకతప్పదని హెచ్చరించారు.

వెంటనే బండి సంజయ్‌ని భేషరత్తుగా విడుదల చేసి తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలి డిమాండ్ చేశారు. సమావేశంలో బీజేపీ నియోజకవర్గ నాయకులువడ్డెపెల్లి నర్సింహారాములు, పట్టణ అధ్యక్షులు బాల్నె జగన్, మాజీ సర్పంచ్ చిలువేరు భారతి, ఎంపీ కోఆర్డినేటర్ జాటోతు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

చదువురాని దద్దమ్మలు దేశాన్ని ఆగం చేస్తున్నారు : నన్నపనేని



నవతెలంగాణ-వరంగల్

చదువురాని దద్దమ్మలు ఏకమై దేశాన్ని ఆగం చేస్తున్నారని వరంగల్ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ అన్నారు. పేపర్‌లీకు జరిగిందంటూ ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణపై బుదవారం వరంగల్ తూర్పు నియోజకవర్గంలో సాయి కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే ఆరూరి రమేష్,పెద్ది సుదర్శన్ రెడ్డి,నన్నపునేని నరేందర్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ పేపర్ లీకేజ్ వ్యవహారంలో బీజేపీ ఎంపీ బండిసంజయ్ పాత్రకీలకమైనదని తానుభావిస్తున్నట్టు ఎమ్మెల్యే తెలిపారు. శివ అనే బాలుడు పరీక్షా కేంద్రంలోకి అక్రమంగా ప్రవేశించి హరీష్ అనే విద్యార్థి దగ్గర పేపర్ తీసుకుని ఫోటో తీసుకున్నాడని శివ శివగణేష్ కు పంపించి వాట్సప్ గ్రూపులో సర్క్యులేట్ చేసారని ఆగ్రూపుల్ నుంచి మహేష్ అనే మాజీ రిపోర్టర్ ప్రశాంత్ ఓ మీడియా గ్రూపులో షేర్ చేసి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కు 11:30కు టెన్త్ హిందీ పేపర్ పంపించారని పలు మీడియా ప్రతినిధులకు ప్రశాంత్ పర్సనల్‌గా పంపాడు నిన్న సీపీ రంగనాథ్ నిన్నటి మీడియా సమావేశం లో వెల్లడించారని ఎమ్మెల్యే తెలిపారు. విద్యార్థుల జీవితాల్లో చీకటి రోజులు తీసుకొచ్చే విధంగా బీజేపీ బండి సంజయ్ వ్యవహరిస్తున్నారని పేపర్ లికు చేసిన వ్యక్తులతో బండి సంజయ్ చాలా సార్లు ఫోన్లో సంభాషించినట్టు సిపి తెలిపారన్నారు. విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటూ టిఎస్పిఎస్సి లో పేపర్ లికులో బీజేపీ నాయకులు ఉన్నారని, నేడు పదవ తరగతి లీకేజీ వ్యవహారంలో బీజేపీ పాత్ర ఉన్నదని దేశాన్ని అన్ని రంగాల్లో ఆగం చేయడమే కాక తెలంగాణను బద్నాం చేసే కుట్ర పన్నే ఈ వ్యవహారమంత బీజేపీ నడిపిస్తుందన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడితే ఉపేక్షించేది లేదని ఈ చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందని ఎమ్మెల్యే కోరారు.

ఉపాధ్యాయులు ప్రాపంచిక దృక్పథంతో పని చేయాలి

ప్రొఫెసర్ చింతకింది కాశీం

నవతెలంగాణ-హసన్‌పర్తి

ఉపాధ్యాయులు ప్రాపంచిక దృక్పథంతో పని చేయాలని ఉస్మానియ విశ్వవిద్యాలయం తెలుగు విభాగాధిపతి ప్రొఫెసర్ చింతకింది కాశీం అన్నారు. ప్రోగ్రేసివ్ టీచర్స్ ఫెడరేషన్ హన్మకొండ శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఎర్రగట్టు గుట్ట క్రాసురోడ్డులోని మైత్రి కన్వెన్షన్ హాలులో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఉపాధ్యాయులు తమ వృత్తి పరమైన విధి నిర్వహణలో సామాజిక బాధ్యతగా ప్రజానుకూల ప్రాపంచిక దృక్పథంతో పనిచేయాలన్నారు. అశేష ప్రజానికం అందించే జీతం తీసుకునే మనంఅదే అశేష ప్రజానికానికి తాము ప్రధాన సేవకులుగా ఉండాలన్నారు. కార్మిక, కర్షక వృత్తుల్లో ఉండే ప్రజానికం, వారి పిల్లలు ఈనాటికి విద్య, ఉపాధి రంగాలలో వెనకబడే ఉన్నారన్నారు. పాలక వర్గాలు ఉద్దేశ్యపూర్వకంగా జీవిస్తున్న ఇట్టి విధానాలకు వ్యతిరేకంగా ఉపాధ్యాయులు ప్రజలతో కలిసి నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రొగ్రేసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వై.అశోక్‌కుమార్, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పి.నాగిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.తిరుపతి, రాష్ట్ర కార్యదర్శులు ఆర్.రమేష్, బోగేశ్వర్, ఎల్లయ్య, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, మనోగల్‌రాజు, రాజేందర్, రాంచంద్రం, రమేష్, రాజమల్లయ్య, రఘుపతి, సత్యనారాయణ, శ్రీరామాంజనేయులు, శ్రీదేవి,లక్ష్మయ్య, కుమారస్వామి, ముకుందరెడ్డి,రాజు,రాధాకృష్ణ, సతీష్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

అణగారిన వర్గాల గొంతుక బాబు జగ్జీవన్ రామ్

నగర మేయర్ గుండు సుధారాణి



నవతెలంగాణ-వరంగల్

అణగారిన వర్గాల గొంతుక బాబు జగ్జీవన్‌రామ్ అని, ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని మేయర్ గుండు సుధారాణి పేర్కొన్నారు. బుధవారం డాక్టర్ బాబు జగ్జివన్‌రామ్ 116వ జయంతిని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయ ఆవరణలో జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యం లో మేయర్ దేశ తొలి కార్మిక శాఖ మంత్రిగా పనిచేసిన బాబు జగ్జివన్ రాం నిలువెత్తు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాలులర్పించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకమన్నారు.దేశ స్వాతంత్ర్య సమరయోధుడిగా, గొప్ప రాజకీయ వేత్తగా, సామాజిక సమానత్వం కోసం తన జీవితకాల పోరాటం చేసిన యోధుడు అని తెలిపారు.దేశ రాజకీయ చరి త్రలో చిరస్థాయిగా నిలిచి ఉండే గొప్ప దార్శనికుడు బాబూజి అన్నారు. కార్యక్రమంలో బల్దియా జేఏసీ అధ్యక్షులు గౌరీ శంకర్, జేఏసి బాధ్యులు ఎల్బుల ధర్మరాజు, బాకం సంతోష్, రాజారపుభాస్కర్, బోట్ల రమేష్, రమేష్ పాల్గొన్నారు.

పెంచిన విత్తనాల ధరలను తగ్గించాలి



నవతెలంగాణ-కాజీపేట

కేంద్ర ప్రభుత్వం రైతులకు అన్యాయం చేస్తూ పాలన సాగిస్తుందని విత్తనాలపై పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని కాజీపేట మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు నీలం వేణు యాదవ్ అన్నారు. ఏఐసీసీ, టిపిసిసి రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఆదేశాల మేరకు కాజీపేట మండల కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం విత్తనాల ధరలు పెంచడన్ని నిరసిస్తూ మడికొండ చౌరస్తానందు ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి కాంగ్రెస్ నాయకులు లేఖలు రాసి పోస్ట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నీలం వేణు మాట్లాడుతూ నరేంద్ర మోడీ రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తానని మాట ఇచ్చి రైతులకు అన్యాయం చేస్తున్నారు. బడా వ్యాపారుల అప్పులు మాఫీ చేస్తూ రైతులు అప్పులు మాఫీ చేయడం లేదన్నారు. పత్తి విత్తనాల ప్యాకెట్ ధరలు పెంచి 60 కోట్ల రూపాయల పెను భారాన్ని రైతులపై మోపుతున్నారు, పెంచిన విత్తన ధరలు తగ్గించాలని కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ డిమాండ్ చేస్తు నరేంద్ర మోడీకి లేఖలు రాయడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ దేవోజి కొండయ్య, జనరల్ సెక్రెటరీ సింగి సారయ్య, సెక్రెటరీ కన్నబోయిన సమ్మయ్య, మాజీ కార్పొరేటర్ తొట్ల రాజు యాదవ్, కాంటెస్ట్ కార్పొరేటర్లు వాస్కుల శంకర్, బైరి లింగమూర్తి, మెట్టుగుట్ట మాజీ చైర్మన్ కుర్ల మోహన్, వాస్కుల నాగరాజు, బిల్ల రవి, దువ్వ విజయ్ కుమార్, అమర్నాథ్, శివ నాగరాజ్, సంతోష్,రమేష్, జ్యోతి పాల్గొన్నారు.

విదేశాల్లో జాబ్‌కు దరఖాస్తులు ఆహ్వానం

నవతెలంగాణ-సుబేదారి

విదేశాలలో జాబ్ చేయుటకు అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు హనుమకొండ జిల్లా ఉపాధి కల్పన అధికారి యం. మల్లయ్య ఓ ప్రకటన లో తెలిపారు. హమకొండ జిల్లా ,ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నిరుద్యోగ యువతి యువకులకు విదేశాలలో పని చేయుటకు జాబ్ కొరకు పాస్పోర్ట్ కలిగి వేచియున్న వారికి ఇది సువర్ణావకాశం అన్నారు. ఇంటర్నేషనల్ జాబ్ ఫెయిర్ ఆర్గనైజ్ బై (నేషనల్ స్కిల్ డేవోలోప్ కార్పొరేషన్)ద్వారా విదేశాలలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారు. కావున మీరు ఓఆర్ కోడును స్కాన్ చేసి మీ బయో-డాటా ఫిల్ చేసి ఈనెల 9 వరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అర్హత ఆసక్తి గల యువతి యువకులు ఆన్లైన్ ద్వారా తమ పేర్లను రిజిస్టర్ **www.kaushalmahotsav.nsdcdigital.org/International/Candidate.** చేసుకోవలసిందిగా కోరుతున్నారు. మరిన్ని వివరాలకు టోల్ ఫ్రీ నెం. ౦91-88000-5555, 1800 -123-9626 సంప్రదించాలన్నారు.

బీజేపీ, కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-ఆత్మకూర్

బిఆర్ఎస్ పార్టీలో పని చేసే ప్రతి ఒక్క కార్యకర్తకి గుర్తింపు ఉంటుందని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన బిజెపి,కాంగ్రెస్ పార్టీల నుండి బుధవారం బిఆర్ఎస్ జిల్లా నాయకులు వంగాల భగవాన్ రెడ్డి,వైస్ ఎంపీపీ రేవూరి సుధాకర్ రెడ్డి,పార్టీ గ్రామ అధ్యక్షులు పాపని రవీందర్ ఆధ్వర్యంలో మున్నూరుకాపు,ఆదర్శ యూత్ నాయకులు,యువకులు ఎమ్మెల్యే ధర్మారెడ్డి సమక్షంలో హన్మకొండలోని ఎమ్మెల్యే నివాసంలో గులాబీ కండువా కప్పుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధర్మారెడ్డి మాట్లాడుతూ..నేడు తెలంగాణ రాష్ట్రంలో ప్రతి కుటుంబం ప్రభుత్వం అందించే ప్రభుత్వ పథకాలతో లబ్ధిపొందుతుందన్నారు.పేద ప్రజల సంక్షేమం కోసమే ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని తెలిపారు.పార్టీ విధానాలను అనుసరిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కార్యకర్తలకు ఎమ్మెల్యే దిశా నిర్దేశం చేశారు.పార్టీలో చేరిన వారిలో చింతపట్ల సంపత్,సారయ్య అడప కష్ణమూర్తి, నిమ్మకాయల సంపత్, దాసరి రాము,పార్శ దేవేందర్, తాళ్ల కుమారస్వామి, గజ్జల సుధాకర్, పోతు నాగరాజు లతో పాటు 50 మందికి పైగా బిఆర్ఎస్ లో చేరారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

సామాజిక కార్యక్రమాలు అభినందనీయం : ఎంపీపీ


నవతెలంగాణ-సంగెం

పాఠశాల పదవ వార్షికోత్సవం సందర్భంగా పేద ప్రజలకు మెగా వైద్యశిబిరం ఏర్పాటు చేసి ఉచితంగా వైద్యం అందించడం అభినందనీయమని ఎంపీపీ కందగట్ల కళావతి అన్నారు. మండలంలోని పల్లారుగూడ గ్రామానికి చెందిన విధాత స్కూల్లో ఉచిత మెగా వైద్యశిబిరాన్ని ఎంపీపీ కందగట్ల కళావతి, జడ్పీటిసి గూడ సుదర్శన్ రెడ్డి ప్రారంభించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పాఠశాల నెలకొల్పి, సామాజిక కార్యక్రమాలు చేస్తున్న విధాత స్కూల్ కరస్పాండెంట్ లక్ష్మణ్ ను అభినందించారు.10వ వార్షికోత్సవం సందర్భంగా పాఠశాలలో గ్రామీణ ప్రాంతంలో ఉన్న ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని వారికి ఉచిత వైద్యాన్ని అందించడం అభినందనీయమన్నారు.వైద్య శిబిరంలో గ్రామంలోని ప్రజలే కాకుండా పరిసర గ్రామాల ప్రజలు వైద్య శిబిరానికి వచ్చారు. వైద్య శిబిరంలో డాక్టర్లు వైద్య సేవలు అందించారు. వైద్య సేవలు అందించిన వారిలో డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి, వర్షా రెడ్డి, సందీప్ వర్మ, అజయ్ కుమార్ లు ఉన్నారు.

ఈ కార్యక్రమంలో మండల రైతు బంధు కమిటీ కన్వీనర్ కందగట్ల నరహరి, గ్రామ సర్పంచ్ కక్కెర్ల కుమారస్వామి,మాజీ ఎంపీపీ కక్కెర్ల సదానందం గౌడ్, వైస్ ఎంపీపీ బుక్క మల్లయ్య, ప్రైవేట్ పాఠశాలల ప్రధాన కార్యదర్శి కాసం చంద్రారెడ్డి, ఉపసర్పంచ్ రఘు, మచ్చిక వెంకటేశ్వర్లు, పాఠశాల ఉపాధ్యాయుల బందం, గ్రామ ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.







జమాల్లపల్లిని అభివృద్ధి పథంలో నడిపించాలి : ఎమ్మెల్యే శంకర్ నాయక్



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలోని జమాల్లపల్లి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో అభివృద్ధి పనులు చేపట్టాలని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ఆదేశించారు. బుధవారం మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలోని 2, 3 వార్డులలో పర్యటించి ప్రజాసమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల సలహాలు సూచనలు మేరకు అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి, వైస్ చైర్మన్ ఎండి ఫరీద్, డీఈ ఉపేందర్, మార్నేని వెంకన్న, గద్దె రవి, ఫ్లోర్ లీడర్ చిట్యాల జనార్ధన్, స్థానిక కౌన్సిలర్లు బండి ఇందిరా వెంకన్న, అంబాల జ్యోత్స్న శివ, గోగుల రాజు, ఏతం సురేష్ పాల్గొన్నారు.

దాహార్తి తీర్చటం హర్షణీయం



నవతెలంగాణ-మరిపెడ

మండువేసవిలో పాదాచారులకు దాహార్తి తీర్చడం కోసం చలివేంద్రాలు ఏర్పాటు చేయడం హర్షణీయమని మరిపెడ ఎస్సై పవన్ కుమార్ అన్నారు. బుధవారం మున్సిపల్ కేంద్రంలోని మహబూబాబాద్ సూర్యాపేట జాతీయ రహదారిపై విద్యా హెర్బస్ ప్రైవేటు లిమిటెడ్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన మరిపెడలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోని ప్రతీ ఒక్కరూ ఏదోఒక రూపంలో సహాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో జీఎం వినోద్ కృష్ణ, వసంత, కోటేశ్వర్‌రావు, శ్రీనివాస్ రెడ్డి, సుంకరి రవి, వీరన్న, తదితరుల పాల్గొన్నారు.

న్యాయం జరిగే వరకు పోరాటం



నవతెలంగాణ-తరిగొప్పుల

నష్టపోయిన గొల్ల కురుమలకి న్యాయం జరిగే వరకు మా పోరాటం ఆగదని గొల్ల కురుమల సంఘ నాయకులు బుధవారం అన్నారు. మండల పరిధిలోని సోలిపురం గ్రామంలో మంగళవారం భూమి కోసం గొల్ల కరుమలకి, ముద్దసాని వెంకట్ రెడ్డి,మధ్య జరిగిన ఘర్షణ మద్దతుగా గొల్ల కురుమ సంఘ నాయకులు సోలిపురం గ్రామానికివచ్చి మద్దతు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ 50 సంత్సరల క్రితం కొనుగోలు చేసి గొర్ల,మేకల మేత కోసం వాడుకుంటున్న భూమిని మాది అని సామాన్య ప్రజల మీద దాడి చేయడం సమంజసం కాదన్నారు. స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి కలుగచేసుకుని గొల్ల కురుమలకి న్యాయం చేయాలని కోరారు.లేనీ యెడల రానున్న ఎన్నికలలో గొల్ల కురుమలు ఎవరు ఓట్లు వేసేది లేదని హెచ్చరించారు. జెడ్పీటీసీని సస్పెండ్ చేసి, జెడ్పీటీసీ పదవి నుండి తొలగించేలా చర్యలు తీసుకోవాలన్నారు.. ఈ కార్యక్రమంలో జీఎంపీఎస్ రాష్ట్ర, జిల్లా బాధ్యులు ఆలేటి యాదగిరి, మోటె దేవేందర్, సాదం రమేష్, కన్నెబోయిన బాలరాజు, సర్పంచ్ ఎర్రలక్ష్మిసిద్దులు, కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు కంచె రాములు,బనుక శివరాజ్ యాదవ్, చిలువేరు సంపత్, జంగ వీరయ్య, చెవిటి అర్జున్, బాలనర్సు తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీటీసీ భర్త వెంకట్ రెడ్డిని శిక్షించాలి

జీఎంపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు రాజబీరయ్య, మండల అధ్యక్షులు రాజు



నవతెలంగాణ-జఫర్‌గడ్

జనగామ జిల్లా తరిగోప్పుల మండలంలోని సోలిపురంలో గొల్లకురమల భూమిని అధికార పార్టీ జెడ్పిటిసి భర్త వెంకట్ రెడ్డి శిక్షించాలని జిఎంపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎక్కల రాజ బీరయ్య, మండల అధ్యక్షులు కత్తుల రాజు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో జిఎంపిఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలిపి అనంతరం మాట్లాడుతూ జెడ్పిటిసి భర్త భూమినిఆక్రమించి, వారి భూమిలో పెన్సింగ్ నాటుతుండగా అడ్డుకున్న గొల్ల కురమలను, అతని అనుచరులతో కలిసి విచక్షణ రహితంగా రాళ్ళ, కర్రలతో కొట్టడానికి ఖండించారు. తక్షణమే జెడ్పిటిసి భర్తపై చట్టం ప్రకారం చర్యలు తీసుకొని శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గొల్ల కురుమల ఏకమై దశలవారీగా ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.ఈకార్యక్రమంలో కమిటీ సభ్యులు బెల్లి అజయ్, మండల కార్యదర్శి గొలుసులు కుమారస్వామి, ఉపాధ్యక్షులు, గజ్జి రాజు, సహాయ కార్యదర్శి నక్క మల్లేష్, కమిటీ సభ్యులు వడి మొగిలి, నల్లబెట్ల రాములు, ప్యాక భూములు, కమ్మెబోయిన కుమారస్వామి పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని నేలపోగుల గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన సముద్రాల హనుమంతు కుమారుడు సముద్రాల శ్రీనివాస్ కుటుంబానికి సర్పంచ్ దూసరి గణపతి బుధవారం ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందించి ఆ కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మంతెన ప్రభాకర్, వట్టిపల్లి సంపత్, గుగ్గిల్ల హరికృష్ణ, పెంటయ్య, మైల సాయిలు, ముత్యాల ఉప్పలయ్య, గైని కృష్ణమూర్తి, కోల అబ్బయ్య, రాజు, మరాఠీ సోమయ్య, భీమగోని సందీప్, దూసరి సోమయ్య, కందగట్ల రాము, సముద్రాల మల్లయ్య, మరాఠీ అబ్బులు పాల్గొన్నారు.

చెక్కు అందజేత



నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని ఉప్పలపాడు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గుండెపూడి మేఘా చారీ కుమారుడు గుండె పూడి నవీన్ కుమార్‌కు మంజూరైన 35 వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కును బుధవారం మహబూబాబాద్ జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ బిందు నాయక్ అందజేయడం జరిగింది. ఆటో ప్రమాదంలో తీవ్రంగా గాయపడి పేదరికం కారణంగా వైద్య ఖర్చులు భరించలేని స్థితిలో ఉన్నందున వారి హాస్పిటల్ వైద్య ఖర్చుల సహాయార్థం మంత్రి సత్యవతి రాథోడ్ సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు చేయించిన చెక్కును లబ్ధిదారునికి అందజేయడం జరిగింది. అనంతరం నర్సాతండా, పంచాయతీ నాగారం తండాలో ఇటీవల చనిపోయిన భూక్యాసాలి కుటుంబాన్ని పరామర్శించి ధేవ్లాకు వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సోసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, నర్సాతండా సర్పంచ్ రాజు, బీఆర్ఎస్ నాయకులు మేఘా చారి, మిక్కా, జాలి లింగన్న, మోతీ లాల్, సక్రియ, కిషన్, తావుర్య, వార్డు సభ్యులు శ్రీను, పానుగోత్ సతీష్, నరాల మోహన్ రావు, షేక్ రహ్మద్, సురేష్, బానోత్ మంత్రియ తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలీ సమగ్ర కుటుంబ సర్వే



నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని పద్మశాలీల పద్మశాలి కుటుంబాల సమగ్ర సర్వేను బుధవారం చేయడం జరిగిందని ఆ సంఘ నాయకులు తెలిపారు. జిల్లా కమిటీ పిలుపు మేరకు మండలంలోని బయ్యారం, గంధంపల్లి, కోటగడ్డ, ఇర్సులాపురం, రామచంద్రపురం, వెంకట్రాంపురం, గౌరారం తదితర గ్రామలలో నివసిస్తున్న పద్మశాలి కుటుంబాలు, పురుషులు, మహిళలు, పిల్లలు, వృద్ధులు, ఓటు హక్కు వున్నవారు, లేనివారు, సొంత ఇల్లు వున్నవారు, లేనివారు, వృత్తి పనులు చేస్తున్నవారి వివరాలతో సమగ్ర సర్వే నిర్వహించడం జరిగిందని తెలిపారు. మండలంలో, జిల్లాలో టెక్స్ టైల్ పార్క్ ఏర్పాటు చేయుటకు, ప్రభుత్వ పథకాలు పద్మశాలీలకు అందించాలని ప్రభుత్వ ప్రతి నిధులకు, ప్రజాపతినిధులకు, జిల్లా అధికారులకు మరికొద్దీ రోజులలో వినతిపత్రం అందించనున్నట్లు దానిలో భాగంగా సర్వే నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు.

పార్టీ ఏదైనా 'కోరం' గెలుపునకు కృషి చేయాలి

డిసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి



నవతెలంగాణ-బయ్యారం

పార్టీ ఏదైనా కోరం గెలుపుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని డిసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య క్యాంపు కార్యాలయంలో మండల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య, డీసీసీబీ డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య హాజరై మండల ముఖ్య నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తుళ్ళూరి బ్రహ్మయ్య మాట్లాడుతూ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోరం కనకయ్య మీద ఉన్న అభిమానంతో బయ్యారం మండలం నుంచి ఇంతమంది ముఖ్య నాయకులు ఈ కార్యక్రమానికి హాజరుకావడం సంతోషకరమని అన్నారు. పార్టీ ఏదైనా కోరం కనకయ్య గెలుపే లక్ష్యంగా అందరం కలిసికట్టుగా పని చేయాలని కోరారు.

ఇల్లందు నియోజకవర్గంలో 2014వరకు కేవలం ఐదువేల పై చిలుకుగా ఉన్నటువంటి బీఆర్ఎస్ పార్టీ ఓటు బ్యాంకును మీ అందరి సహాయ సహకారంతో కేవలం నాలుగు సంవత్సరాలలో అరవై వేల పై చిలుకు ఓటు బ్యాంకుగా తయారు చేసిన ఘనత కోరం కనకయ్యకు దక్కుతుందని అన్నారు. 2018లో బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ ఏర్పాటుకు సరిపడా మెజారిటీ స్థానాలు కైవసం చేసుకున్నా, పార్టీ పిరాయింపు దారులను ప్రోత్సహించి, వారికే పూర్తి భాధ్యతలు అప్పజెప్పటంతో పార్టీ కోసం శ్రమించిన వారికి బీ.ఆర్.ఎస్‌లో నేడు గుర్తింపు లేక పోవడం భాదాకరం అన్నారు. రానున్న రోజుల్లో మన జెండా ఎజెండా ఏదైనా సరే, మీ నాయకుడు కోరం కనకయ్యను ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిపించుకునేలా ప్రతీఒక్క కార్యకర్త తమకు అప్పజెప్పిన భాధ్యతలను సక్రమంగా నిర్వహించాలన్నారు. అనంతరం ముఖ్య అతిధులుగా విచ్చేసిన కోరం కనకయ్య, తుళ్ళూరి బ్రహ్మయ్యలను మండల నాయకుల ఆధ్వర్యంలో శాలువాలతో సత్కరించారు. ఈ కార్యాక్రమంలో కోరం, పొంగులేటి వర్గానికి చెందిన సర్పంచులు, ఎంపీటీసీలు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పేపర్ లీకేజీ ముమ్మాటికి 'బండి' కుట్రే

రాజకీయ లబ్ది కోసం బీజేపీ పేపర్ లీకేజీలకు పాల్పడడం దుర్మార్గపు చర్య - బండి సంజయ్‌ని వెంటనే ఎంపీ పదవి నుండి భర్తరఫ్ చేయాలి

బీజేపీ దిగజారుడు చర్యలకు ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయం - మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే శంకర్ నాయక్



నవతెలంగాణ-మహబూబాబాద్

రాజకీయ లబ్ది కోసమే బిజేపీ పేపర్ లీకేజీల వంటి దుర్మార్గాలకు పాల్పడుతుందని పేపర్ లీకేజీ ముమ్మాటికి బండి కుట్రే అని మంత్రి సత్యవతి రాథోడ్ తీవ్రస్థాయిల ధ్వజమెత్తారు. పదో తరగతి ప్రశ్నాపత్రం లీకేజీపై బండి పాత్ర పై మంత్రి సత్యవతి ప్రకటనలో స్పందించారు.దేశంలోనే ఆదర్శవంతమైన పాలన అందిస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేయాలని బీజేపీ అగ్రనాయకత్వం ఇలాంటి కుట్రలకు పాల్పడుతుందని విమర్శించారు. ప్రశ్న పత్రాలు లీకేజీలో రాజకీయాల పార్టీ పాత్ర ఉండటం దుర దృష్టకరమన్నారు. తప్పు చేసి అడ్డంగా దొరికినా కూడా బీజేపీ నాయకులు బండిని సమర్థించడం సిగ్గుచేటని మంత్రి అన్నారు. దొంగే దొంగ దొంగ అని అరిచినట్లు ప్రభుత్వాన్ని ప్రతిష్ట పాలు చేయాలని బండి కంకణం కట్టుకున్నాడనే విషయం స్పష్టమైంది. హిందీ పేపర్ లీక్ చేసిన బీజేపీ నాయకుడు ప్రశాంత్ వెంటనే ఆ పార్టీ అధ్యక్షునికి పంపించడం, తర్వాత మీడియాకు సమాచారం అందించడం బీజేపీ కుట్రలో భాగమే అని అన్నారు. నిజంగా పేపర్‌లీక్ అయి ఉంటే పోలీసులకు సమాచారం అందించి చర్యలు తీసుకోవాలి. కానీ బీజేపీ నాయకుడు ఆ పార్టీ అధ్యక్షునికి పంపించి ఆయన పేపర్ లీక్ అయిందంటూ మీడియా వాళ్లకు సమాచారం అందించి రాద్ధాంతం చేశారంటే దాని వెనుక ఉన్న కుట్రను అర్థం చేసుకోవాలి. టిఎస్ పీఎస్సి పేపర్ లీకేజ్ చేసిన నిందితుడు కూడా బీజేపీ కార్యకర్తనే ఇప్పుడు పదవ తరగతి పేపర్ లీక్ పేరిట బీజేపీ నాయకులు ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావాలని చేస్తున్న బిజేపీ దుర్మార్గపు చర్యలు రెడ్ హ్యాండెడ్‌గా బయటపడ్డాయన్నారు. పేపర్ లీకేజీ కుట్రలో ఉన్న వ్యక్తులు ఎవరైనా వదిలిపెట్టే లేదన్నారు. విద్యార్థులు జీవితాలతో ఆటలాడుకుంటున్న బీజేపిని గ్రామగ్రామాన ప్రజలు నిలదీయాలని మంత్రి సత్యవతి రాథోడ్ పిలుపు నిచ్చారు.

లీకేజీల కుట్రల పాపం బీజేపీదే : ఎమ్మెల్యే

ప్రశ్నా పత్రాల లీకేజీల పాపం బిజెపి కుట్ర అని రాజకీయ లబ్ది కోసం బండి సంజయ్ తెగబడ్డారని ఎమ్మెల్యే బానోత్‌శంకర్ నాయక్ విమర్శించారు.బుధవారం మహబూబాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే శంకర్ శంకర్ నాయక్ మాట్లాడారు. నూరుకు నూరు శాతం లీకేజీ కుట్ర బండిదే అని, లీకేజీ కుట్రల పాపం బీజేపీ పార్టీదేనని, మీ స్వార్ధ రాజకీయాన్ని విద్యార్థుల జీవితాలతో ముడి పెట్టవద్దని, ప్రజలు బిజెపి నాయకుల పద్ధతిని గమనిస్తున్నారు, ఇకనైనా మీ బుద్ధి మార్చుకోండి లేదంటే ప్రజలు తరిమికొట్టే రోజులు దగ్గరపడ్డాయి, విమర్శించారు. టెన్త్ హిందీ ప్రశ్నపత్రం లీక్ చేసింది మాజీ టివి జర్నలిస్ట్ ప్రశాంత్ బండి సంజయ్ అనుచరుడు కదా అని మండిపడ్డారు. కేసీఆర్‌ని నేరుగా ఎదుర్కోలేక బీజేపీ ఇలా దొంగ పద్ధతులను అనుసరిస్తుంది అని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో మత చిచ్చు ప్రయత్నాలు ఫలించక పోడంతో లక్షలాది మంది తెలంగాణ బిడ్డల భవిష్యత్తుతో ఆడకుంటుంది అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డా, రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎండి ఫరీద్, జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర నాయకులు మర్నేని వెంకన్న, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు గద్దె రవి, గోగుల రాజు, యువ నాయకులు యాళ్ల మురళీధర్ రెడ్డి, పాల్గొన్నారు.





ఆదర్శ కమ్యూనిస్టు బేబక్క

నవతెలంగాణ-కొత్తగూడ

కొత్తగూడ, నర్సంపేట ప్రాంత పీడిత ప్రజలకు కొండంత అండగా నిలబడిన నిమ్మగడ్డ సరోజన (బేబక్క) ఆదర్శ కమ్యూనిస్టు అని సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా జిల్లా సీనియర్ నాయకులు పూనెం ప్రభాకర్ అన్నారు. బుధవారం మండలంలోని ఓటాయి గ్రామంలో మండల సహాయ కార్యదర్శి లాడెళ్ల రాజు అధ్యక్షతన బేబక్క సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసులు, గిరిజనులు, దళితులు ఇతర పేద వర్గాల ప్రజలకు ఎదురవుతున్న అనేక సమస్యలను పరిష్కరించడానికి జీవితాంతం కృషి చేశారని కొనియాడారు. ప్రజాపంథా పార్టీ ఆత్మ రక్షణ దళాలకు ఎల్లవేళలా సలహాలు, సూచనలు ఇస్తూ ఆ క్రమంలో అనేక నిర్బంధాలను అక్రమ కేసులను సైతం ఎదుర్కొన్నారని చెప్పారు. పోడు భూములు, గిట్టుబాటు ధర, తునికాకు, కూలీ రేట్లు, విద్యార్థి, నిరుద్యోగ సమస్యలపై ప్రజలను చైతన్యవంతం చేయడంలో ముందు నిలిచేవారని అన్నారు. ప్రభుత్వంచే అనేక తప్పుడు కేసులు ఎదుర్కొంటూ జైలు జీవితాన్ని కూడా ఎన్నోసార్లు అనుభవించి ధైర్యంగా ప్రజల తరపున నిలబడి పోరాటాలు నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో పాలడుగుల బేబమ్మ, భిక్షం,ఎల్లయ్య, యాకయ్య, రేనా, మమత శారమ్మ తదితరులు పాల్గొన్నారు.

పది ప్రశ్నా పత్రం లీకేజీలో...

ఎంతటి వారైనా వదిలేది లేదు

ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి



నవతెలంగాణ-జనగామ

పదవ తరగతి ప్రశ్నాపత్రం లీకేజీలో ఎంతటి వారైనా వదిలే ప్రసక్తే లేదని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జనగామ ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో గందరగోళం సష్టించేందుకే బిజెపి కుట్రలు చేస్తుందన్నారు. అందులో భాగంగానే ప్రశాంతంగా నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్షల పేపర్ లీకేజీ వ్యవహారం, గందరగోళం సష్టించారన్నారు. ఈ విషయంలో ఎంతటి వారైనా ఊరుకునేది లేదన్నారు. చట్ట పరిధిలో వారిని కఠినంగా శిక్షకు గురికాక తప్పదు అన్నారు. పదవ తరగతి పరీక్ష లీకేజీ వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందన్నారు. చాతనైతే రాష్ట్రంలో జరుగుతున్న పలు అభివద్ధి సంక్షేమ పథకాలకు కేంద్ర బిజెపి ప్రభుత్వం సహకరించాలన్నారు. కానీ ఇలాంటి చౌకబారు వ్యవహారాలకు పాల్పడి ప్రజల ఆగ్రహానికి గురి కావద్దన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్దే సిద్ధి లింగం, కౌన్సిలర్లు వాంకుడోత్ అనిత, తాళ్ల సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హ్యూమన్ రైట్స్ సేవలు అభినందనీయం : ఎస్సై రాజు



నవతెలంగాణ-పెద్దవంగర

గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు న్యాయం, సేవా, మార్పు వంటి అంశాల్లో నేషనల్ హ్యూమన్ రైట్స్ సంస్థ చైతన్యం కలిగించడం అభినందనీయమని ఎస్సై రాజు, సంస్థ వ్యవస్థాపకుడు మంగళపల్లి హుస్సేన్ అన్నారు. బుధవారం మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామంలో సంస్థ ఆధ్వర్యంలో న్యూట్రిషనల్ మెగా హెల్త్ క్యాంపును సర్పంచ్ నెమరుగొమ్ముల ప్రవీణ్ రావు తో కలిసి ప్రారంభించారు. అనంతరం సంస్థ మండల చైర్మన్ కుమ్మరి రామ్మూర్తి అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి వారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజల ఆరోగ్యం కోసం గ్రామాల్లో ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. ఒకే స్కానింగ్ ద్వారా 33 రకాల టెస్ట్ రిపోర్టులను ప్రజలకు ఉచితంగా అందించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ప్రజలకు ఆర్థిక భారం తగ్గించే ఇలాంటి కార్యక్రమాలను ప్రతి గ్రామాల్లో విస్తతస్థాయిలో చేపట్టాలని సూచించారు. ఉచిత హెల్త్ క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం సంస్థ ప్రతినిధులను అభినందించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సాయిని ఝాన్సీ, ఉపసర్పంచ్ శ్రీనివాస్, పంచాయితీ కార్యదర్శి మురళి, ఎన్.హెచ్.ఆర్ రాష్ట్ర వైద్య అధ్యక్షుడు జాజ రవి, కార్యదర్శి గడ్డం ప్రశాంత్, మాజీ సర్పంచ్ విజయమ్మ, జాయింట్ సెక్రెటరీ శివకుమార్, ట్రెజరీ శ్రీరామ్ నవీన్, తొర్రూర్ డివిజన్ అధ్యక్షుడు పల్లెర్ల రమేష్, జాయింట్ సెక్రెటరీ యాసారపు భాస్కర్, జిల్లా పర్యావరణ అధ్యక్షుడు గొల్లపల్లి మహేష్, వార్డు సభ్యులు చిలుసాని మల్లేష్, తెలంగాణ యూత్ అధ్యక్షుడు కిరణ్ చారి, పాక అనిల్, వెల్మ బీరన్న పాల్గొన్నారు.

అకాల వర్షాలకు పంట నష్టపోయిన వారికి పరామర్శ



నవతెలంగాణ-రఘునాథపల్లి

అకాల వర్షాలకు నష్టపోయిన పంటలను, కోళ్ల షెడ్డును, పశువుల పాకలను సందర్శించి, గాయపడిన బాధితులను జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి రాపోలు రామ్మూర్తి పరామర్శించారు. అనంతరం మాట్లాడుతూ నిన్న సాయంత్రం అకాల వర్షానికి విపరీతమైన గాలి దుమారం, భారీ వర్షం వచ్చి వరి పొలాలు, మొక్కజొన్న, మిరప తోటలు, కూరగాయ తోటలు, గబ్బెట గ్రామం నుండి కంచన పెళ్లి గ్రామాన్ని ఆనుకొని కన్యాపెళ్లి మీదకెళ్ళి అకాలమైన వర్షం గాలి దుమారం వచ్చి గబ్బెట శివారులో జెట్టబాయిన యాకయ్య చెందిన కోళ్ల షెడ్డు పశువుల పాకలు గాలి దుమారానికి ధ్వంసమయ్యాయి. ఇట్టి నష్టాన్ని ప్రభుత్వం వెంటనే అధికారులతోటి సర్వే చేయించి పంట నష్టం పోయిన రైతులను, కోళ్ల షెడ్డును నష్టపోయిన రైతులను, ఇండ్లు పైకప్పులు ఎగిరిపోయి వారిని వెంటనే ఆదుకొని వారికి న్యాయం చేయాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కంచనపెళ్లి మాజి పార్టీ అధ్యక్షులు ఓరుగంటి మనోహర్,సీనియర్ నాయకులు కేమెడీ బిక్షపతి, కన్నయపల్లి సీనియర్ నాయకులు శేరి సోమిరెడ్డి, జూకంటి పరుశురాములు, భూమండలం సుధాకర్‌తదితరులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయకపోతే ఛలో ప్రగతి భవన్‌కు సిద్ధమవుతాం...!

కేజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల రమణ



నవతెలంగాణ-మహబూబాబాద్

బీఆర్ఎస్ పార్టీ మునుగోడు ఎన్నికల సందర్భంగా గౌడ ఆత్మీయ సమ్మేళనంలో గీతా కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం కొనసాగిస్తామని ఛలో ప్రగతి భవన్ కార్యక్రమం చేపడతామని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల రమణ అన్నారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎస్‌వీఎం ఫంక్షన్ హాల్‌లో కలుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల రమణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర మహాసభల సందర్భంగా యాదగిరిగుట్టలో వేలాదిమంది గీత కార్మికులతో జరిగిన బహిరంగ సభలో 25 తీర్మానాలు చేసి ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశామన్నారు. ఆ తర్వాత మునుగోడు ఎన్నికల సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నిర్వహించిన గౌడ ఆత్మీయ సమ్మేళనంలో కేటీఆర్ మాట్లాడుతూ మేము పెట్టిన కొన్ని డిమాండ్లను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ద్విచక్ర వాహనాలు ఇస్తామన్నారు. గీతన్న బంధు, గీతన్న బీమా, 10 రోజులలో ఎక్స్‌గ్రేషియా, సొసైటీలకు లిక్కర్ షాపులు ఇస్తామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎలాంటి ఉద్యమానికైనా సిద్ధం కావాలని గీతా కార్మికులకు పిలుపు నిచ్చారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2023-24 బడ్జెట్లో కేటాయించిన డబ్బులు విడుదలచేసి తాడికార్పొరేషన్‌కు ఇవ్వాలని తద్వారా సేఫ్టీమోకులు ద్విచక్ర వాహనాలు తదితర సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యమగాని వెంకన్న, గౌని వెంకన్న మాట్లాడుతూ జిల్లాలో గీతవృతి చేసే వాళ్ళందరికీ సభ్యత్వం, గుర్తింపు కార్డులు, ఇవ్వాలని కొత్త గ్రామపంచాయతీలు ఏర్పడిన వారికి కోరిన చోట సొసైటీలకు అవకాశం కల్పించాలన్నారు. అనంతరం రాష్ట్రంలో ఎక్కడైనా గీతా వృత్తిలో ప్రమాదానికి గురైన వారికి ఉచితంగా ట్రీట్మెంట్ చేస్తున్న సుప్రజా హాస్పిటల్ ఎండి శిగ విజయ్ కుమార్ గౌడ్, పేదవారికి ఆర్థిక సహాయం చేస్తున్న సర్దార్ సర్వాయి పాపన్న ట్రస్ట్ చైర్మన్ తాళ్లపల్లి రామస్వామిను తెలంగాణ కల గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సమావేశంలో వివిధ జిల్లాల నుండి రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.వెంకట నర్సయ్య, వెంకటమల్లు, పానమల్లు అచ్చాలు, కార్యదర్శులు ఎస్.రమేష్ గౌడ్, చౌదరి సీతారాములు, గాలి అంజయ్య, మహబూబాబాద్ జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర కమిటీ సభ్యులు ఉప్పలయ్య మేకపోతుల అంజయ్య, పానుగంటి వీరస్వామి, తండ రాములు, డొంకెన రామన్న, శీలం సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, మోహన్, జిల్లా సోషల్ మీడియా కన్వర్ గాడి పెళ్లి శ్రీనివాస్, సిద్దిపేట శ్రీనివాస్, కల్లు గీత కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

మహిళా వ్యవసాయ కూలీల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

పోస్టర్ ఆవిష్కరించిన కడియం కావ్య



నవతెలంగాణ-జనగామ

రాష్ట్రంలో వ్యవసాయ మహిళా కూలీల సమస్యలపై చర్చించేందుకు, వారిని చైతన్య పరిచేందుకు ఈ నెల 20, 21 తేదీలలో జనగామలో నిర్వహించే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని కడియం ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కడియం కావ్య పిలుపు నిచ్చారు. బుధవారం హనుమకొండలోని తన కార్యాలయంలో రాష్ట్ర సదస్సుకు సంబంధించిన కరపత్రాన్ని ఆమె సంఘనాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆదర్శ జీవి పుచ్చల పల్లి సుందరయ్య స్థాపించిన అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐఏడబ్ల్యూయూ)అనుబంధ సంఘంగా నిత్యం వ్యవసాయ కూలీల సమస్యలపై పనిచేస్తున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరుప తలపెట్టిన ఈ సదస్సుకు అన్ని తరగతుల ప్రజానీకం సహకరించి జయప్రదం చేయాల్సిందిగా కోరారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పేదల వ్యతిరేక విధానాలు అవలంభిస్తూ ఉండడం వల్ల వీరి బ్రతుకులు మరింత దుర్భరంగా మారుతున్నాయనీ, నిత్యావసరాల వస్తువుల ధరలు విపరీతంగా పెరగడం, చేద్దామంటే పనులు దొరకకపోవడం, రెక్కలు ముక్కలు చేసుకుంటే వచ్చిన సంపాదనంతా వైద్య ఖర్చులకే సరిపోవడం వల్ల రెండు పూటలా తిండి దొరికే పరిస్థితి లేకుండా పోయిందని అన్నారు. దేశంలో సుమారు 40 కోట్ల మంది ప్రజలు దరిద్రరేఖకు దిగువన చేరారని, దీనికి కారణం ప్రస్తుత బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలేనని అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తేసి దీనికి కేటాయిస్తున్న డబ్బుల్ని కార్పొరేట్లకే కట్టబెట్టే కుట్ర బీజేపీ చేస్తున్నదని తీవ్రంగా విమర్శించారు. సామాజికంగా వెనకబడ్డ దళితుల మీద, మహిళల మీద దాడులు గతం కంటే ఎన్నో రేట్లు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు.

ఇలాంటి పరిస్థితులకు వ్యతిరేకంగా, పేదలను చైతన్య పరచడం కోసం ఉద్దేశించిన రాష్ట్ర చైతన్య సదస్సును జయప్రదం చేయాలని ఈ సందర్భంగా మరోసారి డాక్టర్ కడియం కావ్య విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పుల్ల రాజేశ్వరి, గడ్డం రేణుక, శనగచర్ల మాధవి, ప్రశాంతి, లావణ్య, దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ ప్రజాపోరు యాత్ర బహిరంగ సభను జయప్రదం చేయండి





నవతెలంగాణ-తొర్రూరు

తెలంగాణ విభజన చట్టాల హామీల అమలుకై భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో గత పది రోజులుగా నిర్వహిస్తున్న ప్రజా పోరు యాత్ర ముగింపు సమావేశానికి బుధవారం సీపీఐ నాయకులు తరలి వెళ్లారు. తొర్రూర్‌లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా నాయకులు ఓమా బిక్షపతి మాట్లాడారు. మార్చి 25న బయ్యారంలో ప్రారంభమైన ప్రజా పోరు యాత్ర పది రోజులపాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రచారం చేసి బుధవారం ముగింపు సభ నిర్వహిస్తుంది అని తెలిపారు. బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ములుగులో గిరిజన విశ్వవిద్యాలయాన్ని స్థాపించాలని, హైదరాబాదు నుండి జనగామ వరకు కారిడార్ పరిశ్రమను ఏర్పాటు చేయాలని, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, ఇల్లులేని పేదవారు ప్రభుత్వ స్థలాలలో ఇల్లు వేసుకున్న వారికి ఇండ్ల పట్టాలు ఇచ్చి వారికి డబల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టేయాలని, తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు రావాలని ప్రజా పోరు యాత్ర ముందుకు సాగిందని, ప్రజాపోరు యాత్ర ముగింపు సభ హనుమకొండలోని కూడా గ్రౌండ్లో జరుగుతున్న సందర్భంలో తోరూర్ మండలం నుండి 150 మంది కదిలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గట్టు శ్రీమన్నారాయణ, సహాయ కార్యదర్శిలు బందు మహేందర్, మంగళపల్లి మల్లయ్య, పట్టణ కార్యదర్శి ముద్రపైన వెంకన్న, ఏఐటియుసి నాయకులు సురబోయిన వీరన్న, జిల్లా నాయకులు జి.లక్ష్మణ్, మాజీ సర్పంచ్ మామిళ్ళపల్లి రమేష్, ధర్మారం ఎల్లయ్య, వెలిశాల ప్రభాకర్, పసుల యాకయ్య, నల్లగంటి వెంకన్న, మం గళపల్లి యాకయ్య, మంగళపెల్లి వెంకటకృష్ణ, వార్డు సభ్యులు కోటగిరి సంతోష్, కోటగిరి ఏకాంతం పాల్గొన్నారు.

ప్రజా పోరు యాత్రకు తరలిన మానుకోట సీపీఐ శ్రేణులు

మహబూబాబాద్ : సీపీఐ ప్రజా పోరు యాత్ర ముగింపు బహిరంగ సభ సందర్భంగా బుధవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రం నుండి 700 మంది సీపీఐ పార్టీ శ్రేణులు మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బి.అజయ్ సారథి రెడ్డి ఆధ్వర్యంలో వరంగల్‌కు తరలి వెళ్ళారు. ఈ సందర్భంగా అజయ్ సారథిరెడ్డి మాట్లాడుతూ బయ్యారం ఉక్కు పరిశ్రమ, ఖాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ములుగు గిరిజన యునివర్సిటీ సాధనకై సీపీఐ దశలవారీ మిలిటెంట్ పోరాటాలు నిర్వహించడం జరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పెరుగు కుమార్, రేశపల్లీ నవీన్, చింటకుంట్లా వెంకన్న, మమిండ్ల సాంబ లక్ష్మి, వీరవెల్లి రవి, వెలుగు శ్రావణ్, కేడాసు రమేష్ పాల్గొన్నారు.

బండి సంజయ్‌కి పాలకుర్తిలో వైద్య పరీక్షలు



నవతెలంగాణ-పాలకుర్తి

పదవ తరగతి వార్షిక పరీక్షల పేపర్ లీకేజీ వ్యవహారంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ని అరెస్టు చేసిన పోలీసులు బుధవారం జనగామ డిసిపి సీతారాం ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు మధ్య పాలకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో బండి సంజయ్‌కి వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్య పరీక్షల అనంతరం వేరే పోలీస్ స్టేషన్‌కు తరలించేందుకు పోలీసు బలగాలు రంగం సిద్ధం చేయడంతో సమాచారాన్ని తెలుసుకున్న బీజేపీ నాయకులు పోలీసు వాహనాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నించగా పోలీసులు ఆందోళన చేస్తున్న బిజెపి నాయకులను చదరగొట్టి బండి సంజయ్‌ని ఉమ్మడి జిల్లాలోని మరొక పోలీస్ స్టేషన్‌కు పోలీస్ బందోబస్తు మధ్య తరలించారు.

పిడుగుపాటుకు పాడి గేదె మృతి



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

మండలంలో మంగళవారం రాత్రి ఉరుములు, మెరుపులతో కూడిన వర్షానికి పిడుగు పడి మండల పరిధిలోని శివునిపల్లి గ్రామానికి చెందిన రైతుతోట లక్ష్మీ నారాయణకు చెందిన పాడి గేదె మృతి చెందింది. సుమారు 50వేల రూపాయల విలువ ఉంటుందని, ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

రైతుల భూములు గుంజుకునేదే లేదు : మంత్రి



నవతెలంగాణ-కొడకండ్ల

గత ఏండ్ల తరబడి వ్యవసాయంపై ఆధారపడి వంశపారంపరంగా వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాలు నివసిస్తున్నాయని టెక్స్టైల్‌పార్క్ కోసం ప్రభుత్వం మా భూములను గుంజుకునే ప్రయత్నం చేస్తుందని కొడకండ్ల మండల కేంద్రానికి చెందిన 100మంది రైతులు బుధవారం మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును పాలకుర్తి క్యాంపు కార్యాలయంలో కలిసి రైతులు తమ గోడును వెలుబుచ్చి వినతిపత్రం అందజేశారు. స్పందించిన మంత్రి ఎర్రబెల్లి సాగులో ఉన్న వ్యవసాయ భూములను రైతుల వద్ద నుండి గుంజుకునేది లేదని కలెక్టర్ ఆర్డీవో దృష్టికి తీసుకువెళ్లి మీ భూములకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తానని రైతులకు మంత్రి హామీ ఇచ్చారు. రైతులు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఏది ఏమైనా పార్క్ అవసరనిమిత్తం మరొకచోట స్థల సేకరణ చేయిస్తామని రైతులకు హామీ ఇచ్చారు.

నేడే మచ్చుపహాడ్‌లో 'బలగం' సినిమా ప్రదర్శన

నవతెలంగాణ - నర్మెట్ట

జనగామ జిల్లా నర్మెట్ట మండలం మచ్చుపహాడ్ గ్రామంలో నేడే సాయంత్రం 7 గంటలకు గ్రామ పంచాయితీ పరిధిలో బలగం సినిమా ఉచిత ప్రదర్శన నిర్వహించనున్నామని మచ్చు పహాడ్ గ్రామ సర్పంచ్ రామిని శివరాజు అన్నారు. ఆయన మాట్లాడుతూ పల్లెటూరు వాతావరణంలో మానవ సంబంధాలు పెంపొందించాలని లక్ష్యం హాస్య నటుడు వేణు బలగం సినిమా తెరకెక్కించిన సినిమాను గ్రామ ప్రజలు అందరూ చూడాలని అన్నారు.







ఘనంగా బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు



నవతెలంగాణ-నర్సంపేట

భారత తొలి ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్‌కు కేంద్ర ప్రభుత్వం భారత రత్న ఇవ్వాలని దళిత సంఘాల జేఏసీ డిమాండ్ చేసింది. బుధవారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట మేయిన్ రోడ్డుపై దళిత ప్రజాసంఘాల జేఏసీ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్‌రామ్ 116వ జయంతి నిర్వహించారు.ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు.దళిత ప్రజాసంఘాల జేఏసీ కన్వీనర్ గద్ద వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ భారత ఉప ప్రధానిగా తన కేంద్ర మంత్రిత్వ శాఖలను సమర్ధవంతంగా నిర్వహించి దళితులు ఏ రంగంలోనూ తీసిపోరని నిరూపించారని కొనియాడారు. సమాజంలోని రుగ్మతలు,అంటరానితనం అణిచివేత వ్యతిరేకంగా ఉద్యమించి జాతిని మేల్కొల్పారన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించడానికి దళితులు మందువరసలో కొనసాగలన్నారు. భారత ప్రభుత్వం జగ్జీవన్ రామ్ సేవలను గుర్తించి భారత రత్న ప్రకటించి సముచిత గౌరవం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు కళ్లెపెల్లి ప్రణయదీప్ మాదిగ, గుంటి వీరప్రకాష్, మైసి శోభన్, తడుగుల విజయ్, అందె రవి, గంజి లక్ష్మీనారాయణ, వేల్పుగొండ రాజు, బోయిన నారాయణ, గణిపాక సదానందం, కొమ్ముల నవీన్, బాణాల శ్రీనివాస్, కొమ్ముల కర్ణాకర్, గుంటి శ్రీనివాస్, దార గణేష్, మాదాసి సదానందం, మంద ప్రభాకర్, కళ్లెపెల్లి సురేష్, మాదాసి బాబు, మునిగె యాకూబ్, చిలుకపాక బాబు, తడుగుల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఏబీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బాబుజగ్జీవన్‌రామ్ 116వ జయంతి నిర్వహించారు. బుధవారం పట్టణంలోని సాంఘీక సంక్షేమ బాలికల గురుకులంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ మాట్లాడుతూ భారత దేశ రాజకీయాల్లో అర్ధ శతాబ్ద కాలంగా అగ్రసేని నేతగా, ప్రధాని ఉప ప్రధానిగా బాబు జగ్జీవన్‌రామ్ సమర్ధవంతంగా వ్యవహరించారన్నారు. ఆయన ఆశయ సాధనకై స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు చదువుల్లో ప్రతిభను కనపర్చాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హెచ్‌డబ్ల్యూవో రాజమణి,వంశీ,పల్లవి,రజిత, మధురిమ, శ్రీవల్లి, శైలజ తదితరులు పాల్గొన్నారు.

రామవరంలో గ్రామ పంచాయతీ వద్ద జగ్జీవన్ రామ్ జయంతి నిర్వంచారు. సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షులు కొడారి రవి ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు.ఈ కార్యక్రమంలో బాబు, మొగిళి, కృష్ణ, స్వామి, ఆరెల్లి బాబు, అంగన్‌వాడీ టీచర్ హేమలత, స్వామి తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి : భారతదేశంలో ఉన్న కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప స్వాతంత్ర సమరయోధుడు సంఘసంస్కర్త రాజకీయ వేత్త బాబు జగ్జీవన్ రావ్ అని కెవిపిఎస్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు పొడేటి దయాకర్ అన్నారు .బాబు జగ్జీవన్ రావ్ 116వ జయంతి సందర్భంగా పర్వతగిరి మండలం అన్నారం షరీఫ్ గ్రామంలో బుధవారం జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూదేశంలో అత్యధికంగా దళితులపైన దాడులు జరుగుతున్నాయని బాబు జగ్జీవన్ స్ఫూర్తితో సామాజిక సమానత్వంకోసం వెనకబడిన వర్గాల హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తామన్నారు. బీజేపీమతోన్మాద విధానాలను ఎండ గడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, జగ్జీవన్‌రామ్ బాటలో వారి వారసత్వాన్ని కొనసాగిస్తూ మనువాదానికి వ్యతిరేకంగా పోరాడవలసిన సమయం ఆసన్నమైనదని భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల కన్వీనర్ ఆబర్ల రాజు, గడ్డం ఏకాంబరం, రాములు పాల్గొన్నారు.అలాగే మండలం లోని వడ్లకొండ లోని గ్రామ పంచాయతీ కార్యాలయం లో స్థానిక సర్పంచ్,సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు అమడగాని రాజుయాదవ్ ఆధ్వర్యం లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉప్పలయ్య,వార్డు సభ్యులు,నాయకులు కరిమీళ్ళ దుర్గారావు, జి పి సిబ్బంది, ఏఎంసి డైరెక్టర్ పట్టాపురం ఏకాంతం,ఎంపిటిసి అత్తి రేవతి, వల్లందాస్ వెంకటేశ్వర్లు, నరకుడు రవీందర్, కోదాటి కుమార్ రావు, చెడపాక రాజు, నరకుడు రాజశేఖర్, వల్లందాస్ కుమార్, మంద రాజేందర్, నరకుడు రాజు, వల్లందాస్ రాజు, కందిక సుధాకర్, వల్లందాస్ రాజు అక్రమ్, వంగాల చింటూ, కందిక సునీల్, యూత్ సభ్యులు రంజిత్, లక్ష్మణ్, అఖిల్, రాజేష్, తరుణ్, రజినీకాంత్, అభిలాష్, పవన్, రంజిత్, రవీందర్, మహిళలు పాల్గొన్నారు.

హసన్‌పర్తి : డాక్టర్ బాబుజగ్జీవన్‌రామ్ గొప్ప సంఘ సంస్కర్త అని సర్పంచ్ జోరుక పూల అన్నారు. మండలంలోని పెంబర్తి పంచాయతీ కార్యాల యం ఆవరణలో సిబ్బందితో కలిసి డాక్టర్ బాబు జగ్జీవన్‌రాం జయంతి వేడుకల ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పూల ఆయన చిత్రపటా నికి పూలమాల వేసి నివాళులర్పించి జగ్జీవన్‌రాం బడుగు, బలహీన వర్గాల ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. గొప్ప రాజకీయ వేత్తగా, సామాజిక సమానత్వం కోసం జీవితకాలం పోరాటం చేసిన సంస్కరణశీలిగా దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచి ఉండే గొప్ప దార్శినికుడన్నారు. అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి దళితులు, గిరిజనులు, వెనుకబడిన తరగతులు, అణచివేతకు గురైనా వర్గాల ఉన్నతికి వారి హక్కుల సాధనకు నిరంతరం పోరాటాలు చేసి, కార్మికోద్యమాలు నడిపారని అన్నారు. అట్టడుగు జాతులు అణగారిన వర్గాలకు తన శక్తివంచన లేకుండా సేవలు చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కొయ్యడ దీపికసందీప్, ఉపసర్పంచ్ ఉట్కూరు సునీల్‌కుమార్, కారోబార్ చాతల్ల సదానందం, కూనమల్ల రమేష్, మేకల పుల్లయ్య, కొయ్యడ సరోజన, మేకల రేణుక, ఇల్లందుల సదానందం, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

కాశిబుగ్గ : మాజీ ఉప ప్రధాని బాబుజగ్జీవన్‌రామ్ 116వ జయంతి వేడుకలు బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వెంకట్రామా జంక్షన్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పిసిసి కార్యదర్శి మీసాల ప్రకాష్ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల కోసం బాబు జగ్జీవన్ రామ్ ఎంతో కృషి చేశారని అన్నారు. అణగారిన వర్గాల అభివృద్ధి, సంక్షేమం కోసం జగ్జీవన్ రామ్ తన జీవితకాలమంతా కృషి చేశారని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్మేట చిన్న, కోకిల యాకుబ్, కూచన రవీందర్, సందెల లాజర్, జంగం ప్రభాకర్, సింగరపు చిరంజీవి, విల్సన్, చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ : భారతదేశ తొలి ఉపప్రధాని బాబుజగ్జీవన్‌రామ్ గొప్ప పరిపాలనాదక్షుడని ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు అర్షం వరుణ్ గాంధీ అన్నారు. బుధవారం బాబు జగ్జీవన్ రామ్ 116 వ జయంతి వేడుకలను నీరుకుల్ల గ్రామంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎంపీటీసీ వరుణ్ గాంధీ మాట్లాడుతూ మహనీయుల జయంతులను కేవలం జరుపుకోవడమే కాకుండా వారి ఆశయాలను,ఆలోచన విధానాలను,లక్ష్యయా సాధనలో పయనించాలని సూచించారు. నేటి యువత మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత, బీఆర్ఎస్ యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి అర్షం మధుకర్,కాంగ్రెస్ నాయకులు ఉడత మహేందర్, వీఆర్ఏ వంగేటి సత్యం, నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



భీమదేవరపల్లి : మండలంలోని వివిధ గ్రామాల్లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి ముల్కనూర్ భీమదేవరపల్లి బస్టాండ్ కూడలిలో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ జక్కుల అనిత రమేష్ జడ్పీటిసి వంగర వి ఎస్సై మహేందర్ దళిత సంఘ నాయకులు పాల్గొన్నారు.

సుబేదారి : భారతదేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ జగ్జీవన్ రామ్ 116 వ జయంతి కార్యక్రమం ఆర్ట్సకళాశాల ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య అధ్యక్షతన ముందుగా జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ సామాజిక రాజకీయ బానిసత్వంపై జీవితాంతం యుద్ధం చేసిన వ్యక్తి బాబు జగ్జీవన్‌రామ్ స్వరాజ్య ఉద్యమంతో పాటు దేశ పునర్నిర్మాణంతో ముడిపడి ఆయన జీవితం రాజకీయ సామాజిక చారిత్రక ప్రాధాన్యత కలిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మామిడి లింగయ్య, డాక్టర్ కనకయ్య, డాక్టర్ సదాశివ్, డాక్టర్ చిర్రా రాజు మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ అణగారిన వర్గాల అభ్యున్నతికి నిరంతరం పాటుపడిన వ్యక్తి అని వారన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టీ ఎన్ జీ ఓస్ యూనియన్ ఆధ్వర్యంలో టీ ఎన్ జీ వో భవన్లో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలు టీ ఎన్ జీ ఓస్ యూనియన్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.తొలుత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని కృషిచేసిన సంఘసంస్కర్త, స్వాతంత్ర సమరయోధులు, భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని దళిత జనోద్ధరణకు ఆయన చేసిన కృషి ఎనలేనిది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికెల రాజేష్ ,కేంద్ర సంఘ నాయకులు శ్యాంసుందర్, రాము నాయక్, జిల్లానాయకులు బింగి సురేష్, లక్ష్మీ ప్రసాద్, రాజేష్ ఖన్నా, రాంప్రసాద్, రాజీవ్ ,అనూప్, ప్రణయ్, సైదిద్ద రాజు, పథ్వి, శ్రీనివాస్, సుధాకర్, శివ పాల్గొని ఘన నివాళి అర్పించారు.

కాజీపేట : భారతదేశ తొలి ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 110 జయంతి వేడుకలను కాజీపేట పరిధిలో ఘనంగా నిర్వహించడం జరిగింది. కాజీపేట పట్టణంలోని 47వ డివిజన్ బాపూజీనగర్ సిద్దు టెంట్ హౌస్ వద్ద డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను బిఆర్ఎస్ అర్బన్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి గబ్బెట శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించగ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి నార్లగిరి రమేష్ పాల్గొని జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర బీసీ మాజీ కార్యదర్శి శిరుమల్ల దశరథం, అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి అఫ్జల్, సుంచు అశోక్, కోంద్ర శంకర్, గబ్బేట ఎల్లేష్, పాలడుగుల మనోహర్, గబ్బేట కరుణ్ తదితరులు పాల్గొన్నారు.

కాజిపేట బాపూజీ నగర్ నందు మహనీయుల విగ్రహ ప్రతిష్టాపన కమిటీ అద్వర్యం బాబుజగ్జీజీవన్‌రామ్ జయంతి వేడుకలు నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమలో కమిటీ చెర్మన్ బండారి సురేందర్, పసునూరి మనోహర్, చిలువేరు ఆశీర్వాదం, పిల్లి కిష్టఫర్, ఆరూరి కుమారస్వామి, ఆరూరి సాంబయ్య, రేనుకుంట్ల మహేశ్ పాల్గొన్నారు.

మడికొండ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ 46 డివిజన్ అధ్యక్షుడు వస్కుల నాగరాజు ఆధ్వర్యంలో బాబు జగ్జీవాన్ రామ్ జయంతి వేడుకలు నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తోట్ల రాజు యాదవ్, కాంటెస్ట్ కార్పొరేటర్లు వస్కుల శంకర్, బైరీ లింగమూర్తి,మాజీ ఎంపీపీ బిళ్ల రవీందర్, సీనియర్ నాయకులు వారాల వెంకన్న, గుర్రం జ్యోతి అమర్నాథ్, కూర్ల మోహన్, వస్కుల బాబు, బొజ్జ శ్రీనివాస్, పసునూరి శ్రీనివాస్, వస్కుల శివ, నాగరాజు, రమేశ్, నవీన్, వెంకటస్వామి, చిన్న కుమార్, వేణు తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండ రూరల్ : నెక్కొండ మండలంలోని వివిధ గ్రామాలలో మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబుజగ్జీవన్‌రామ్ 116వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని అలంకాని పేట, రెడ్లవాడ, మహబూబ్ నాయక్ తండా, బొల్లికొండ, గోట్లకొండ, అప్పలావు పేట, నెక్కొండ తండా, పత్తిపాక, తోపనపల్లి తదితర గ్రామాల్లో సర్పంచుల ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో సర్పంచులు అనంతలక్ష్మి రవి, శ్రీలత ప్రసాద్, పూర్ణ ,కుమార్, తులసి, రజిత, గంగమ్మ, సరిత తిరుమల్, ఫకీర్, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దామెర : దామెర మండలంలోని పులకుర్తి బస్టాండ్ సెంటర్లో ఎమ్మార్పీఎస్ మాల మహానాడు ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలను జిల్లెల్ల మురళి మాదిగ అధ్యక్షత వహించగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ గోవిందుఅశోక్ పాల్గొని మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర సమరయోధులు సంఘసంస్కర్త తన పరిపాలన దక్షతతో అఖండ భారతదేశానికి విశేష సేవ లు అందించిన తొలి దళిత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ అని కొనియాడారు. రెండు సంవత్సరాల పాటు జైలు జీవితం అనుభవించాడని ఆయన తెలిపారు. ఉత్తమ పార్లమెంటేరియన్ గా గుర్తింపు పొందిన మహనీయుడు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గోవింద్ సంధ్య అశోక్, పేరుక సత్యం ముదిగొండ కృష్ణమూర్తి పిఏసిఎస్ డైరెక్టర్ సంతోష్ కుమార్ యాదవ్, కిరణ్, ప్రమీల తదితర నాయకులు పాల్గొన్నారు.

దామెర మండల పరిషత్ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన ఫోటోకి పూలమాలవేసి న ఎంపీపీ కాగితాల శంకర్. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ భారతదేశానికి తొలి దళిత మాజీ ఉప ప్రధాని అని అన్నారు. ఉత్తమ పార్లమెంటేరియన్ గా గుర్తింపు పొందిన మహనీయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పోలం కృపాకర్ రెడ్డి, జడ్పిటిసి కల్పనా కృష్ణమూర్తి, ఎంపీ ఓ యాదగిరి, గ్రామ కార్యదర్శి నరేష్ ,తదితర నాయకులు పాల్గొన్నారు.

పరకాల : మాజీ దేశ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రావ్ 116వ జయంతి వేడుకను పురస్కరించుకొని బుధవారం స్థానిక బస్టాండ్ కూడలిలో ఘనంగా వేడుకలు నిర్వహించారు . ఈ కార్యక్రమం బాబు జగ్జీవన్ రావ్ విగ్రహ కమిటీ అధ్యక్షులు బొచ్చు అనంత్ అధ్యక్షతన జరగక ముఖ్యఅతిథిగా టిఆర్ఎస్ నాయకులు సోదరా రామకృష్ణ పాల్గొని జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలు చేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, దేశ ఔన్నత్యం కోసం పాటుపడిన మహానుభావుడిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రేగురి జైపాల్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు, వివిధ పార్టీల నాయకులు, ఎస్ఎఫ్ఐ నాయకులు కళ్యాణ్ ,తదితరులు పాల్గొన్నారు .

టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మడికొండ శీను ఆధ్వర్యంలో స్థానిక



అమరధామంలో మాజీ ఉపప్రధాని జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు .బాబు జగ్జీవన్‌రామ్ దేశానికి చేసిన సేవలను కొనియాడుతూ వారి భావాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

నడికూడ : మండల కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన నడికూడ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి(చందు), దళిత బంధు మండల కో ఆర్డినేటర్ కోడెపాక కరుణాకర్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ సామాజిక సమన్వయవేత్త బాబు జగ్జీవన్ రామ్ జీవితం ఆయన స్ఫూర్తితో తెలంగాణ సంక్షేమం దళిత సమాజ అభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలు పలు మంత్రిత్వ శాఖలు చేపట్టి అనేక రంగాల్లో తనదైన పాత్రను పోషించి దేశ పురోగతికి పునాదులు వేశారు వర్గాల ఉన్నతి కోసం వారి హక్కుల కోసం సాధన కోసం నిరంతరం పోరాటాలు జీవిత పర్యంతం పేదల వర్గాల సంక్షేమం కోసం కృషి చేశారన్నారు.

ధర్మసాగర్ : మాదిగ సేవ సహకార సంఘం ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షులు బొడ్డు ప్రభుదాస్ అధ్యక్షతన స్వాతంత్ర సమరయోధుడు, భారత మాజీ ఉప ప్రధాని బాబుజగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి ఉత్సవాలు నిర్వహించారు. అనంతరం సంఘం అధ్యక్షులు బొడ్డు ప్రభుదాస్,విశ్రాంతి ఉద్యోగ సంఘం నేత రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ బొడ్డు వసంత్ కుమార్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుర్రపు రాజేంద్రప్రసాద్, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి రావుల వెంకటరెడ్డి, మండల కోపరేటివ్ డైరెక్టర్ బొడ్డు లెనిన్‌లు మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ దేశానికి అందించిన సేవలను, అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం కృషిచేసిన మహనీయుడు నీ కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాదిగ సేవా సహకార సంఘం ఉపాధ్యక్షులు కొట్టే దయాకర్, ప్రధాన కార్యదర్శి మాచర్ల రవీందర్, పుట్ట నవీన్,మాజీ జెడ్పిటిసి ,సంఘం కో ఆర్డినేటర్స్ బొడ్డు వాసుదేవ్,బొడ్డు కరియప్ప, పొడి శెట్టి కరుణాకర్,కమిటీ సభ్యులు బొడ్డు ప్రేమ్ రాజ్, దార పేతురు, మంద సైమన్, ఇమ్మడి కమలాకర్, టిఆర్ఎస్ గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు దంతూరి చంద్రశేఖర్,చిర్ర రవీందర్ గౌడ్, బొడ్డు ఆల్బర్ట్,రావుల వేణు మహేందర్ రెడ్డి,బొడ్డు విప్లవ్ కుమార్,బండ మాధవరెడ్డి, నాగవెల్లి యుగంధర్, గురజాల వీరన్న,నక్క పౌలు,కొట్టేయాదగిరి,బొడ్డు భరత్, బొడ్డు వినేష్ కుమార్, బొడ్డు వంశీభగత్, మానుక సదయ్య యాదవ్, అప్పల మహేందర్ యాదవ్ తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొనిజయంతి ఉత్సవాలనుఘనంగా నిర్వహించారు.

హన్మకొండ : బుధవారం ఎమ్మార్పీఎస్ టీఎస్ ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధుడు మంచి పాలన అధ్యక్షులు గొప్ప సంఘ సంస్కర్త మాజీ ఉప ప్రధాని బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని ఎమ్మార్పీఎస్ టీఎస్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు ఇల్లందుల రాజేష్ ఖన్నా కొనియాడారు హనుమకొండ అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ టీఎస్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి 116 వ జయంతినీ జరుపుకున్నారు ఈ సందర్భంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మేడ సామి బొచ్చు మొగిలి జిల్లా నాయకులు గంగారపు సుమన్ పోగుల రాకేష్ జన్ను సంజీవ మండల నాయకులు పొడవు తిరుపతి అనపర్తి వెంకన్న బండిపెల్లి రమేష్ బొక్కల వినయ్ జేరిపోతుల ఓదేలు తదితరులు పాల్గొన్నారు

సంగెం : మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అధ్యక్షురాలు కందగట్ల కళావతి నరహరి ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుడు, పరిపాలన దక్షులు, దళిత సమాజ అభ్యున్నతికి తన జీవితాన్ని దార పోసిన మహావ్యక్తి బాబు జగ్జీవన్‌రామ్ ఆయన దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ వెనుకబడిన వర్గాల ఆశాజ్యోతి స్వతంత్ర సమరయోధుడిగా, భారతదేశ నాలుగవ మాజీ ఉపప్రధానిగా ఒక దళిత సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కావడం దేశానికే గర్వకారణం అని అన్నారు. ఆయన లాంటి జీవితం నేటి యువతకు మార్గదర్శకమని అన్నారు.

బాబు జగ్జీవన్ రామ్ సమాజానికి అందించిన సేవలను స్ఫూర్తిగా తీసుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దళితుల విన్నతి కోసం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గూడ సుదర్శన్ రెడ్డి, వైస్ ఎంపీపీ బుక్క మల్లయ్య, ఎంపిటిసిలు మెట్టుపల్లి మల్లయ్య, బొమ్మ పావని యుగేందర్,ఎంపీడీవో కొమురయ్య, సీనియర్ అసిస్టెంట్ ఓం ప్రకాష్, ఏవో యాకయ్య, పంచాయతీ కార్యదర్శిలు, అప్పె నాగార్జున శర్మ, మునుకుంట్ల మోహన్, తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, సామాజిక సమానత్వం కోసం తన జీవితకాలం పోరాటం చేసిన గొప్ప మహనీయుడు బాబు జగ్జీవన్‌రామ్ అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో దేశ స్వాతంత్ర సమరయోధుడు, మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ కార్మిక శాఖ మంత్రిగా అనేకమంది నిరుపేదలకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన గొప్ప వ్యక్తి అని, ఆయన జీవితం నేటి యువ నాయకులకు స్ఫూర్తిదాయకం కావాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడినప్పుడే ఆయనకు మనం ఇచ్చే ఘన నివాళి అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిందం రవి, మారపల్లి రవీందర్, వడ్డేపల్లి శ్రీను, కట్టయ్య, రాజు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మసికె సదయ్య, ముక్కెర సదానందం, గజ్జి సదయ్య, కనకం సురేందర్, నాతాబాజీ అశోక్, నంగునూరు రవి, బాసాని సాంబమూర్తి పాల్గొన్నారు.

ఎల్కతుర్తి : మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్116 వ జయంతి వేడుకలను పురస్కరించుకొని, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మేకల స్వప్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు .ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ గుజ్జుల రవీందర్ రెడ్డి, ఎంపీడీవో తూర్పాటి సునీత, సొసైటీ చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కడారి రాజు, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గోడిశాల సమ్మయ్య గౌడ్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు సాతూరి చంద్రమౌళి, బొంకురి రవీందర్, వెంకన్న, జూపాక జెడ్ న్, అల్లకొండ రాజు, తదితరులు ఉన్నారు.

















సకాలంలో పన్నులు చెల్లించగలరు : మున్సిపల్ కమిషనర్ కుమార్

నవతెలంగాణ-తొర్రూరు

కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ హైదరాబాద్ ఆదేశానుసారం 2023-24 ఆర్థిక సంవత్సరమునకు ఆస్తి పన్ను చెల్లించే వారికి ఐదు శాతం రాయితీ కల్పించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ సింగారపు కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత ఆర్థిక సంవత్సరం 2022-23 ఆస్తి పన్ను బకాయి ఉన్నటువంటి ఇంటి యజమానులు, ఇంటి పన్ను పూర్తిగా చెల్లించి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంనకుగల ఆస్తి పన్నులో ఐదుశాతం రాయితీ పొందగలరన్నారు. కావున తొర్రూరు ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వ్యాపార సముదాయాల ట్రేడ్‌లైసెన్సులు ప్రతీ ఒక్కరు తీసుకోవాలన్నారు. మున్సిపల్ అధికారులు తనిఖీ చేసినప్పుడు లైసెన్సులు లేకపోతే మున్సిపల్ చట్ట ప్రకారము చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు.





బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

నవతెలంగాణ-పెద్దవంగర



మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన సుంకరి ఎల్లయ్య (65) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు.మృతుడి కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేశారు. కార్యకర్తల కుటుంబాలకు పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందన్నారు. ఆయన వెంట నాయకులు చిలుక సంజీవరావు, గద్దల ఉప్పలయ్య, ఐలయ్య, సంపత్, చంద్రమౌళి, వెంకన్న, ముద్దసాని రవి తదితరులు ఉన్నారు.

ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు













నవతెలంగాణ-మహబూబాబాద్

బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా బుధవారం మహబూబాబాద్ పట్టణంలోని రైల్వే స్టేషన్ వద్ద గల బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్, కలెక్టర్ శశాంక పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, కమిషనర్ ప్రసన్న రాణి, వైస్ చైర్మన్ ఎండి ఫరీద్, రాష్ట్ర నాయకులు మార్నేని వెంకన్న, ఫ్లోర్ లీడర్ చిట్యాల జనార్ధన్, కౌన్సిలర్లు అధికారులు పాల్గొన్నారు.

వలసవాదం,సామ్రాజ్యవాదాలకు వ్యతిరేకంగా భారతదేశంలో జరిగిన స్వాతంత్ర్యోద్యమం, కుల నిర్మూలనకోసం జరిగిన సామాజిక సంస్కరణోద్యమాలు కన్న ముద్దుబిడ్డ డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ అని మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. బుధవారం బాబూ జగ్జీవన్ రామ్ 116వ జయంతి సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ వద్ద ఉన్న వారి విగ్రహానికి మంత్రి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు శంకర్ నాయక్, వైస్ చైర్మన్ ఫరీద్, జిల్లా కలెక్టర్ శశాంక పాల్గొన్నారు.

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని గ్రంథాలయ సంస్థలో బాబు జగ్జీవన్ రాం జయంతి సందర్భంగా చిత్ర పటానికి గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నవీన్ రావ్ మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ డైరెక్టర్లు పెద్ది సైదులు, నిమ్మల శ్రీనివాస్,పెద్ది ఓం వంశీకృష్ణ, గ్రంథాలయ అధికారి విజయేందర్, వీరేందర్, భూలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

కుల వివక్ష ఒకవైపు, మరో వైపు అంటరానితనం అడుగడుగున వెంటబడిన అన్ని అవరోధాలు ఎదుర్కొని విద్య ద్వారానే వివేకవంతుడిగా ఉన్నత స్థానాన్ని అధిరోహించి అతి సాధారణ జీవనం గడిపిన మహోన్నతమైన వ్యక్తి డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ అని జడ్పీ చైర్మన్ కుమారి అంగోత్ బిందు కొనియాడారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పత్తిపాక రోడ్‌లో ఉన్న ఐఎంఎ హాల్‌లో ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్, కలెక్టర్ శశాంక, ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి పాల్గొని చిత్రపటానికి పూలమాల సమర్పించి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ సమకాలీకులుగా స్వాతంత్రోద్యమంలో పాల్గొని సమన్యాయం కొరకు పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. జిల్లా కలెక్టర్ శశాంక మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పండుగల జరుపు కుంటున్నామంటే సాధారణ స్థాయి నుండి ఉన్నత స్థానానికి ఎదిగిన వ్యక్తి అన్నారు. పార్లమెంటు సభ్యునిగా కేంద్రమంత్రిగా ఉప ప్రధాని స్థాయికి ఎదగడమే కాకుండా ప్రభుత్వ సలహాదారునిగా పనిచేశారని తెలియజేశారు. కార్మిక శాఖ మంత్రిగా ఆ శాఖ చైతన్యానికి కృషి చేశారని, అదేవిధంగా రైల్వే శాఖ మంత్రిగా సుదూర ప్రాంతాలకు ప్రయాణ సౌకర్యాలు కల్పించి కోరిన వారికి అవకాశాలు కల్పిస్తూ గుర్తింపు పొందారున్నారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ మాట్లాడుతూ స్టడీ సర్కిల్ ఏర్పాటు కొరకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. మంత్రివర్యులు కూడా 10 లక్షలు మంజూరు చేశారన్నారు. అంతకుముందు రైల్వే స్టేషన్ వద్ద డాక్టర్ బాబు జగజీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి సన్యాసయ్య, ఎస్సీ కార్పొరేషన్ అధికారి బాలరాజు, మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి,వైస్ చైర్మన్ ఫరీద్, మార్నేని వెంకన్న, కుల సంఘాల నాయకులు కిషన్ నాయక్, సోమరపు వీరస్వామి, కొప్పుల రమేష్, గుగులోతు భీమనాయక్, దుడ్డేల రామ్మూర్తి, చాగంటి రమేష్, కొండ్ర ఎల్లయ్య, కామ సంజీవ రావు తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రం రూరల్ : మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ సెంటర్లో భారత దేశ నాలుగవ ఉప ప్రధానమంత్రి బాబు జగ్జీవన్ రామ్ జయంతిని కేసముద్రం టౌన్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పట్టణ కమిటీ అధ్యక్షుడు జెల్లంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ భారతదేశానికి నాలుగవ ఉప ప్రధానమంత్రిగా ఒక దళిత సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కావడం దేశానికే గర్వకారణం అని ఆయన లాంటి జీవితం నేటి యువతకు మార్గదర్శకమన్నారు. పట్టణ ప్రధాన కార్యదర్శి జెల్లంపల్లి సుధాకర్ మాట్లాడుతూ స్వాతంత్రం రాకముందు ఉన్నటువంటి కుల వ్యవస్థను నిర్మూలించడంలో బాబు జగ్జీవన్ రామ్ ఎనలేని సేవలు చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ టౌన్ అధ్యక్షుడు మిట్ట గడుపుల ఆనందం, మిట్ట గడుపుల జలంధర్, మిట్టగడుపుల మహేందర్, జలంపల్లి నరేష్, గద్దలయాక స్వామి,పానుగంటి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

తొర్రూర్ రూరల్ : డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలు కొనసాగించాలని, జగ్జీవన్ రామ్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక పాలకేంద్రం సెంటర్‌లో గల విగ్రహం వద్ద గల జయంతి కార్యక్రమం నిర్వహించారు. విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. తదుపరి జరిగిన సమావేశానికి సోమారపు ఐలయ్య అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్న ఆర్డీవో రమేష్, సీఐ సత్యనారాయణ, గుండాల నర్సయ్య, సర్పంచ్ పోసాని పుష్పలీలలు మాట్లాడారు. నేటి బహుజనులు, అన్ని వర్గాల ప్రజలు భారత రాజ్యాంగ లో నిరాజకీయ, సాంఘిక, సమానత్వం కొరకు బాబు జగ్జీవన్ రామ్ చూపిన బాటలో నడిచి, వారి ఆశయాల కొరకు నిరంతరం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, ఎస్సై సతీష్, ఉప సర్పంచ్ దీకొండ యాకయ్య, సర్పంచ్‌లు భోజ్యానాయక్, కాలునాయక్, రమేష్ నాయక్, బత్తుల యాకయ్య, పోసాని సంతోష్, వివిధ ఉపాధ్యాయ, సామాజిక సంస్థల నాయకులు మురళీకృష్ణ, కిషన్ నాయక్, బిక్షపతి, రమేష్, బుచ్చి రాములు, వెంకన్న, ఉపేందర్, యాకేందర్, నువ్వు వెంకన్న, చుంచు సంతోష్, వార్డ్ సభ్యులు రాము, రవి, శంకర్, యాకయ్య, బందు వెంకన్న, ఎర్ర వెంకన్న, టికు నాయక్, విక్రమ్, కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

మరిపెడ : కుల రహిత సమాజం కోసం డాక్టర్ బాబు జగ్జీవన్ రావు కృషి చేశారని కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) మరిపెడ మండల అధ్యక్షులు తప్పెట్ల విజయ్ అన్నారు. బుధవారం అబ్బాయి పాలెం గ్రామంలో బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలు కెవిపిఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సభకు ప్రముఖ జర్నలిస్టు సామాజిక ఉద్యమకారుడు జిన్నా లచ్చయ్య అధ్యక్షత వహించగా విజయ్ పాల్గొని మాట్లాడారు. దళిత సామాజిక వర్గానికి చెందిన జగ్జీవన్ రావు భారతదేశానికి ఉప ప్రధానిగా దేశానికి సేవలందించారని పేర్కొన్నారు. ప్రజలు మేధావులు మహనీయుల జయంతిలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల ఉద్యోగ సంఘాల జిల్లా నాయకులు కట్కూరి సుధాకర్, కెవిపిఎస్ గ్రామ అధ్యక్షులు నందిపాటి నవీన్, కార్యదర్శి చింత వెంకటేష్, మండల కోశాధికారి పత్తిపాటి వినయ్, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, జి.ఉదయ్, ఉపేందర్, వెంకటేష్, అరవింద కుమార్, నరేష్, నందిపాటి ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

కొడకండ్ల : మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రావు జయంతి వేడుకలను పురస్కరించుకొని మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సోమ నరసయ్య మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బిక్షపతి పట్టణ అధ్యక్షుడు రవీందర్ అంద వెంకన్న అంజయ్య ఉప్పలయ్య పాల్గొన్నారు.

జనగామ : దేశ చరిత్రను తిరగరాసి ఎంతోమందికి ఆదర్శంగా నిలబడ్డ మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకువెళ్దామని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి అన్నారు. బుధవారం జనగామ పట్టణంలోని ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్‌లో ఉత్సవాల కన్వీనర్ మల్లిగారి మధు అధ్యక్షత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలు ప్రభుత్వం అధికారికంగా నిర్వహించారు. జనగామ శాసనసభ్యులు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, జిల్లా కలెక్టర్ సిహెచ్ .శివలింగయ్య, జడ్పీ చైర్ పర్సన్ పాగాల సంపత్ రెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ పోకల జమున, గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎడవల్లి కృష్ణారెడ్డి,అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ఏసీపీ దేవేందర్ రెడ్డి, వివిధ కుల సంఘాల నాయకులు తదితరులతో కలిసి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, గొప్ప మహానుభావులు అని వారి ఖ్యాతి ప్రపంచ దేశాలు గుర్తించాయని వారిని ఈ రోజు స్మరించుకోవడం గొప్ప విషయమన్నారు. వచ్చే జయంతి ఉత్సవాలు సొంత భవనాల్లో జరుపుకోవడానికి కృషి చేస్తామని అన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్‌కు భారతరత్న కోసం అసెంబ్లీలో మాట్లాడుతానని అన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ,మహాత్మ జ్యోతిరావు పూలే మహనీయుల ఆశ సాధనకు అందరూ కృషి చేయాలని వారి మార్గంలో ప్రయాణించాలని ఎమ్మెల్యే అన్నారు. జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను అందరు కొనసాగించాలన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహనీయుల మార్గంలో ప్రయాణించాలని అన్నారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎడవెల్లి కృష్ణారెడ్డి, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్,రెవెన్యూ డివిజనల్ అధికారి మధుమోహన్,లి తదితరులు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనల గురించి మాట్లాడారు. అనంతరం కేక్‌కట్ చేసి కార్యక్రమానికి వచ్చిన వారికి భోజనాలు స్వయంగా వడ్డించి వారితో భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ ఈడి కొర్నిలేస్, ఉత్సవాల నిర్వహణ కమిటీల సభ్యులు ఆయా ప్రజా సంఘాలు దళిత సంఘాల నాయకులు తిప్పారపు విజయ్ కుమార్, దీప్తి రమేష్, బొట్ల శేఖర్, గజవెల్లి ప్రతాప్, డాక్టర్ రాజ మౌళి, నిర్మాల, బొట్ల నర్సింగరావు, జి.రాజు,మేడి శ్రీనివాస్, బొట్ల శ్రీనివాస్, వాంకుడోత్ అనిత,జి.రామచందర్,ఏ.స్వామి నాయక్, రాగల్ల ఉపేందర్, జిల్లా అధికారులు ఎస్సీ కార్పొరేషన్ ఈడీ వెంకన్న, బీసీ కార్పొరేషన్ ఈడీ రవీందర్, డిఈఓ రాము, మున్సిపల్ కమిషనర్ రజిత, తహసిల్దార్ రవీందర్, జేరిపోతుల పరుశరాములు ఏబేవేలు, ఏం రాజు, వివిధ సంఘాల నాయకులు, అధికారులు సంబంధిత విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

బయ్యారం : మండల కేంద్రం స్థానిక అంబేద్కర్‌నగర్‌లో దళిత సంఘాల ఆధ్వర్యంలో బుధవారం బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి వారి చిత్రపటానికి పూల మాలలతో నివాళులర్పించడం జరిగింది. అనంతరం నాయకులు మాట్లాడుతూ బాబు జగజ్జీవన్ రామ్ దళిత కుటుంబంలో జన్మించి ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని అతి చిన్న వయసులోనే ఈ దేశంలో కుల నిర్మూలన కొరకు అంటరానితనాన్ని నిర్మూలించాలని అనేక పోరాటాలు నిర్వహించిన ఉద్యమకారుడ న్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, మంద కృష్ణ, బాల్యం రవి, సోమవరపు సుధాకర్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సోమవరపు రవి, టి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పోతురాజు రాజశేఖర్, మాదిగ జేఏసీ మండల అధ్యక్షుడు బైగల్ల వీరబాబు, బీసీ జనసభ జిల్లా అధ్యక్షుడు చల్ల గోవర్ధన్, మాల మహానాడు నాయకులు దాసరి సుధీర్ మాల, తుడుం రాజేష్, శ్రీరాముల శంకర్, మంద వీరన్న, పోతురాజు మన్మధరావు, గుండెపాకు సుమన్, కందిపాటి రాంబాబు, మరికంటి నరేష్, తిమ్మడి వీరభద్రం బైండ్ల, దాసరి రవి మాల, గుండెపాక సిద్దు, సోమవరపు జశ్వంత్, ఇర్రి లవణ్ మాల తదితరులు పాల్గొన్నారు.





మరిపెడ : మున్సిపాలిటీ కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు వెంకటేష్ చిత్రపటానికి పూలమాల వేసి అనంతరం యన మాట్లాడారు. ప్రజాసేవ కోసమే తన జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక 11వ వార్డు కౌన్సిలర్ ఎడెల్లి పరశురాములు, అంబేద్కర్ యూత్ ప్రధాన కార్యదర్శి ఎడెల్లి అశోక్, కోశాధికారి ఇరుగు హరీష్, యూత్ కమిటీ సభ్యులు మల్సూర్, లోకేష్, రాకేష్, సాయిరాం, మోహన్, వికాస్ గ్రామ పెద్దలు ఎడెల్లి సైదులు, కాటయ్య, పోస్ట్ వెంకన్న వచ్చబండి వెంకన్న, సోషల్ మీడియా ఇంచార్జి గోల్కొండ వెంకన్నవీరబాబు, నాగేశ్వర్ రావు, కోటి, ఉపేందర్ పాల్గొన్నారు.

గార్ల : స్వాతంత్ర్య సమరయోధుడు భారత దేశ మొట్టమొదటి ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలను స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయములో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగజ్జీవన్ రాం చిత్ర పటానికి మాజీ ఎంపీపీ, ముల్కనూరు ఎంపీటీసీ మాళోత్ వెంకట్ లాల్ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నివాళులు అర్పించిన వారిలో కాంగ్రెస్ టి.కృష్ణ, శంషాద్ బేగం, సుందర్, హరీ,బి. సురేష్, రాము, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి : దళితుల అభ్యున్నతికే సీఎం కేసీఆర్ ప్రాధాన్యత ఇస్తున్నారని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. భారత మాజీ ఉప ప్రధాని సంఘసంస్కర్త స్వాతంత్ర సమరయోధుడు బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను పురస్కరించుకొని బుధవారం మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ దళిత,బహుజనుల అభ్యున్నతి బాబు జగ్జీవన్ రామ్ జీవితమంతా పాటు పడ్డాడని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ఫ్లోర్ లీడర్ పుస్కూరి శ్రీనివాసరావు, జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి మదర్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, రాయపర్తి మండల నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, సురేందర్రావు, బిఆర్ఎస్ పాలకుర్తి మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య పాల్గొన్నారు.

పెద్దవంగర : నవభారత నిర్మాణానికి పునాదులు వేసిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకమని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి బీఆర్ఎస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ బడుగు, బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కోసం పరితపించిన మహా నాయకుడన్నారు. కార్యక్రమంలో జాటోత్ నెహ్రూ నాయక్, శ్రీరామ్ సుధీర్ శ్రీరామ్ సంజయ్ కుమార్, ముత్తినేని శ్రీనివాస్,కనుకుంట్ల వెంకన్న, సలీదండి సుధాకర్, బానోత్ సోమన్న, ఏదునూరి శ్రీనివాస్, కాసాని హరీష్, బోనగిరి లింగమూర్తి, రెడ్డబోయిన గంగాధర్, భూక్యా దస్రు నాయక్ పాల్గొన్నారు.











స్టేషన్‌ఘనపూర్ : వబాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను నియోజకవర్గం బుధవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య హాజరై జగ్జీవన్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశ ఉప ప్రధానిగా ఎన్నో సేవలు అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ అభివృద్ధికి కృషి చేయాలి : మంత్రి ఎర్రబెల్లి


నవతెలంగాణ-కొడకండ్ల



బీఆర్ఎస్ పార్టీని మరింత అభివృద్ధి చేసేందుకు నాయకులు, కార్యకర్తలు పటిష్టంగా పనిచేయాలని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. బుధవారం మండలంలోని లక్ష్మక్క పెల్లి రామన్నగూడెం పెద్దబాయి తండా గ్రామాల్లో కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అత్యధికంగా ఓటు బ్యాంకు సంపాదించుకునేందుకు కార్యకర్తలు,నాయకులు సైనికుల్లా పని చేయాలని, సర్పంచులు, ఎంపీటీసీల మధ్య సమన్వయ లోపాలుంటే ఇప్పటికైనా సరిదిద్దుకొని కలిసికట్టుగా పనిచేయాలనిపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ డిసిసిబి వైస్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి, ఎంపీపీ జ్యోతి, మండల పార్టీ అధ్యక్షుడు రామోజీ, ఆయా గ్రామాలకు చెందిన సర్పంచులు, ఎంపీటీసీలు టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


బీఆర్ఎస్ సర్కార్‌తోనే అభివృద్ధి : ఎమ్మెల్యే రాజయ్య

నవతెలంగాణ-రఘునాథపల్లి



బీఆర్ఎస్ సర్కార్‌లోనే అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందుతున్నాయని, సీఎం కేసీఆర్ నాయకత్వంలోనే పేదోడికి మేలు జరుగుతుందని, కాబోయే ప్రధాని కేసీఆర్ అని స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య వివరించారు. బుధవారం బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని సంక్షేమ ఫలాలు తెలంగాణలో అమలవుతున్నాయన్నారు. గులాబీ సైనికులు సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ అధ్యక్ష కార్యదర్శులు వారాల రమేష్ యాదవ్, ముసిపట్ల అశోక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ముసిపట్ల విజయ్, డైరెక్టర్లు శివరాత్రి రాజు, అడ్వకేట్ లోకుట్ల సుజన్ కుమార్, తిపారపు రమ్య బాబురావు, మమత తిప్పారపు, ఎంపీటీసీ కామిడీ రమ్య, సిహెచ్ రవీందర్ జి.నామాల బుచ్చయ్య గౌడ్, బిర్రు మధు పాల్గొన్నారు.

హనుమాన్ దీక్ష పవిత్రమైనది



హనుమాన్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని శ్రీ మహాదేవ స్వామి దేవాలయ ప్రాంగణంలో బుధవారం 41 రోజు హనుమాన్ దీక్ష తీసుకున్న భక్తులు ఇరుముడులు కట్టుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి కొండగట్టుకు తరలి వెళ్లారు. దేవాలయ చైర్మన్ కూరెళ్ల పెద్ద ఉపేందర్ గుప్తా మాట్లాడుతూ హనుమాన్ దీక్ష పవిత్రమైనదన్నారు. కార్యక్రమంలో పూజారి పిండిప్రోలు శ్రీనివాస్ శర్మ, గురు స్వాములు దుబ్బాక హరీష్, కోళ్ల సందీప్, చెరుకు జగన్, కోళ్ల సాయి, కొన్నె సతీష్, పర్నే అనిల్, కందుల అనిల్, కందుల గణేష్, షగ నితిన్, కరింకొండా నాగరాజ్, కరే వంశీ, సన్నీ, రాజేష్, కడారి నర్సింహ, కుమార్, సంతోష్, కోళ్ల అశోక్, నర్సింహ చారి, చెరుకు శ్యామ్, కోళ్ల సూర్యతేజ, కూరెళ్ళ వేద కుమార్‌గుప్తా,వినయ్‌కుమార్‌గుప్తా,వెంకటయ్యగౌడ్, కోళ్లరవి గౌడ్ పాల్గొన్నారు.

బండి సంజయ్ తరలింపులో పోలీసుల లాఠీ చార్జి

నవతెలంగాణ-జనగామ



బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌ని తరలిస్తున్న పోలీసు వాహనాన్ని బీజేపీ కార్యకర్తలు అడ్డుకున్నారు. దీంతో పోలీసులు వారిపై లాఠీ చార్జ్ చేశారు. బండి సంజయ్ అరెస్టుకు నిరసనగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు హైదరాబాద్-వరంగల్ జాతీయ రహదారి పై జనగామ జిల్లా పెంబర్తి వద్ద బుధవారం నిరసన చేపట్టారు. రోడ్డుకు అడ్డంగా టైర్లు పెట్టి నిప్పు అంటించారు. అదే సమయంలో పోలీసులు బండి సంజయ్‌ని హైదరాబాదు వైపుకు తరలిస్తుండగా ఆయన కార్యకర్తలకు పోలీసు వాహనంలో నుండి అభివాదం చేశారు. దీంతో మరింత రెచ్చిపోయిన కార్యకర్తలు అడ్డుపడి, ఏకంగా వాహనాల పైకెక్కి నిరసన తెలిపారు. ఆగ్రహించిన పోలీసులు బీజేపీ నాయకులు, కార్యకర్తలపై లాఠీలతో విరుచుకుపడ్డారు. తీవ్రస్థాయిలో జరిగిన ఈ లాఠీచార్జితో పలువురికి గాయాలయ్యాయి. పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. బండి సంజయ్‌ని తరలిస్తున్న వాహనంపై బిజెపి నాయకులు కార్యకర్తలు ఎక్కి ఆపేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో పోలీసులు ఒక్కసారిగా వారిపై విరుచుకపడి లాఠీచార్జ్ చేయడంతో పెద్ద ఎత్తున గాయపడ్డారు.

గిరిపురం గ్రామంలో ఇంటింటికి స్వచ్ఛ భారత్ సర్వే

నవతెలంగాణ-మరిపెడ

గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు స్వచ్ఛ భారత్ మిషన్ రెండో దశలో భాగంగా రెండవ రోజు బుధవారం మరిపెడ మండలం గిరిపురం గ్రామ పంచాయతీ పరిధిలో ఇంటింటికి సర్వే నిర్వహించారు. స్వచ్ఛ భారత్ కోఆర్డినేటర్ రవి కుమార్ ఆధ్వర్యంలో 10 బృందాలుగా ఏర్పడి గ్రామపంచాయితీ మొత్తం ఇళ్ల సర్వే చేపట్టారు. ఈ సర్వే ఘన, ద్రవ వ్యర్థం నిర్వహణ, ఇంటి ఆవరణంలోని చెత్త, మరుగుదొడ్ల వాడకం చేస్తున్నారా, డ్రైనేజీ నీరు, ఇంకుడు గుంత, క్రిచెన్ గార్డెన్ తదితర వాటిని బృందం సభ్యులు పరిశీలించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు గ్రామంలోనే ఉండి గ్రామ స్థాయి పారిశుధ్య ప్రణాళికకు రూపకల్పన చేశారు. గ్రామస్తులతో మాట్లాడి స్వచ్ఛ భారత్ లక్ష్యాన్ని వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీవో వై.పూర్ణచందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు స్వచ్ఛ భారత్ మిషన్ మండలంలో మూడు రోజుల పాటు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పారిశుధ్యం లక్ష్యంగా మెరుగైన పారిశుధ్యం నిర్వహణపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించి స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దాలన్నారు. అందరూ బాధ్యతగా భావిస్తే గ్రామాల అభ్యున్నతి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెద్దబోయిన జనార్దన్, కార్యదర్శులు మాతక్కి శ్రీ రామకృష్ణ, దొంతు లెనిన్, గుగులోతు రామోజీ, విక్రం ఐకేపీ సిసి రుక్మిణి, గ్రామ కార్యదర్శులు, ఫీల్డ్‌అసిస్టెంటు, అంగన్‌వాడీ టీచర్స్, ఆశావర్కర్స్ పాల్గొన్నారు.



బండి సంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

పదవ తరగతి పేపర్ లీకేజీల బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ హస్తముందని బిఆర్ఎస్వీ నియోజకవర్గ ఇంచార్జి లకావత్ చిరంజీవి ఆరోపించారు. బుధవారం నియోజక వర్గ కేంద్రంలో బండి సంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఏఇప్పటికైనా బిజెపి నాయకుల తీరు మారకపోతే భవిష్యత్తులో విద్యార్థుల ఆగ్రహానికి గురి కావలసి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు బొంకూరి మహేష్,నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు మారపల్లి ప్రసాద్ బాబు,మండల యూత్ అధ్యక్షుడు గుండె మల్లేష్, ఆకారపు అశోక్, గుర్రం నరసింహ, సోషల్ మీడియా నాయకుడు గుండె అనిల్, గాదె రాజు, గుర్రం చిట్టిబాబు, గోవిందు అశోక్, మోటే ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధి దేశానికే దిక్సూచి : ఎమ్మెల్యే

నవతెలంగాణ-లింగాలగణపురం

బీఆర్ఎస్ చేపట్టిన అభివృద్ధి దేశానికి దిక్సూచిగా ఉందని స్టేషన్‌ఘనపురం ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని దీప్తి ఫంక్షన్ హాల్‌లో బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం అధ్యక్షుడు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశవ్యాప్తంగా అమలు చేయాలని దేశ ప్రజలు చూస్తున్నారన్నారు. కాబోయే ప్రధాని కేసీఆర్ అని ఆశాభావం వ్యక్తం చేశారు. పేపర్ లీకేజీల సూత్రధారి బండిసంజయ్‌పై చర్యలుతీసుకొని కఠినంగా శిక్షించాలన్నారు.

ఆత్మీయ సమ్మేళనంలో ఎవరి గొప్పలు వారివే

ఆత్మీయ సమ్మేళనంలో ఎవరికి వారీగా వారి యొక్క గొప్పలు చెప్పుకోవడంతో పాటు పార్టీలో ఉన్న సామాన్య కార్యకర్తలను గుర్తించకుండా తమ వాళ్ళని పార్టీ ఉందనే భావోద్రికలతో ప్రసంగించడం పార్టీలో వర్గ విభేదాలకు ఆజ్యం పోసినట్లు అయిందని పలువురు చర్చించుకుంటున్నారు. సొంత డబ్బా కొట్టుకోవడం తప్ప పార్టీ కోసం ఏం చేయాలనే దిశానిర్దేశం లేకపోవడం ఆశ్చర్యాన్ని కలిగించింది. ఆత్మీయ సమ్మేళనంలో నాయకులకు కార్యకర్తలకు ఎమ్మెల్యే రాజయ్య, జెడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి, ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి భోజనాలు వడ్డించారు.

బండి సంజయ్‌ని ఎంపీ పదవి నుండి భర్తరఫ్ చేయాలి

పాలకుర్తి : విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతూ పేపర్ లీకేజీకి సూత్రధారి అయిన బండి సంజయ్‌ని ఎంపీ పదవి నుండి భర్తరఫ్ చేయాలని బిఆర్ఎస్ అనుబంధ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోగల రాజీవ్ చౌరస్తాలో బిఆర్ఎస్ అనుబంధ సంఘాల నాయకులు ప్లే కార్డుల ప్రదర్శనతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్వి మండల అధ్యక్షుడు పోశాల పవన్ మాట్లాడుతూ బిజెపి పార్టీకి అధ్యక్షుడిగా, ఎంపీగా ఉన్న బండి సంజయ్ తన అక్కసును వెళ్లగకుతూ తెలంగాణ ప్రభుత్వం పై తప్పుడు ప్రకటనలు చేస్తూ తెలంగాణ సమాజాన్ని పక్కదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. పదవ తరగతి పేపర్ లీకేజీ వ్యవహారంలో బిజెపికి, బండి సంజయ్‌కి ప్రధాన పాత్ర ఉందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పసుల వెంకటేష్, గర్వందుల మల్లేష్, గజ్జి సంతోష్ కుమార్, పసులది ప్రశాంత్,లకవత్ వెంకటేష్, రేగుల కృష్ణ, జిట్టబోయిన కొంరెల్లి, బిరెల్లి రవివర్మ మైదాం సురేష్, పందిబోయిన శ్రవణ్,ఎడవేల్లి ప్రభంజన్, యశ్వంత్,వినయ్,విజయ్, నాగరాజు,శంకర్,ఆకాష్, అనిల్, రాకేష్ పాల్గొన్నారు.

రాష్ట్రంలో లీకేజీల,ప్యాకేజీల ప్రభుత్వం రాజ్యమేలుతోంది

బీజేపీ రాష్ట్ర నాయకులు, నియోజకవర్గ ఇన్చార్జి పెదకాని సోమయ్య

నవతెలంగాణ-తొర్రూరు

తెలంగాణ రాష్ట్రంలో లీకేజీలు, ప్యాకేజీల ప్రభుత్వం రాజ్యమేలుతుందని బీజేపీ రాష్ట్ర నాయకులు, పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి పెదగాని సోమయ్య అన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌ని అర్ధరాత్రి అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ బుధవారం తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ ఆధ్వర్యంలో స్థానిక గెస్ట్ హౌస్ సెంటర్ వద్ద నిరసన వ్యక్తం చేసి, రాస్తారోకో చేపట్టారు. అనంతరం ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తున్న బీజేపీ నాయకులను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా పెదగాని సోమయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో వరుసగా పరీక్షా పేపర్లు లీకేజీ అవుతున్నాయని, ప్రభుత్వ ప్రతిష్ట మసకబారడంతో ప్రజల దృష్టి మళ్ళించేందుకే పదో తరగతి పేపర్‌లీక్ చేసిన నిందితులని వదిలేసి బండి సంజయ్‌ని అరెస్ట్ చేయడం సరి కాదని,ఇది ముమ్మాటికీ నియంత్రత్వ, నిరంకుశ పాలనకు నిదర్శనమన్నారు. బండి సంజయ్‌ని వెంటనే విడుదల చేసి, బేషరతుగా ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జిల్లా కార్యదర్శి పరుపాటి రాంమోహన్ రెడ్డి, రూరల్ మండలం అధ్యక్షుడు బొచ్చు సురేష్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మనబోయిన కుమార్, అర్బన్ ప్రధాన కార్యదర్శి పైండ్ల రాజేష్, బీజేవైఎం అర్బన్ అధ్యక్షుడు కాగు నవీన్, జిల్లా నాయకులు అన్నం మధుసూదన్ రెడ్డి, అలిసేరి రవిబాబు, మంగళపల్లి యాకయ్య, గంధం రాజు, శివ, శ్రీకాంత్, సందీప్, గుండా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

బేషరతుగా విడుదల చేయాలి : రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సోమయ్య

పెద్దవంగర : బండి సంజయ్‌ను కారణం చెప్పకుండా అరెస్టు చేయడం సిగ్గుచేటని, వెంటనే బేషరతుగా విడుదల చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెదగాని సోమయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు గౌడ్ అన్నారు. బండి సంజయ్ అరెస్టును ఖండిస్తూ, ఆ పార్టీ మండల అధ్యక్షుడు బొమ్మరబోయిన సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిరసన చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ తక్షణమే బండి సంజయ్‌ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భారీ ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో రాంమోహన్ రెడ్డి, తలారి సోమయ్య,సాయినిరవి, జాటోత్ శంకర్, కుమార్, కొండయ్య పాల్గొన్నారు.

బండి సంజయ్ అక్రమ అరెస్ట్ ఖండిస్తూ బీజేపీ రాస్తారోకో

గార్ల : బండి సంజయ్‌ను దౌర్జన్యంగా అరెస్టు చేయడం బిఆర్ఎస్ పార్టీ దౌర్జన్య పాలనకు నిదర్శనమని మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రావూక విమల్ కుమార్ జైన్ అన్నారు. బండి సంజయ్‌ను రాష్ట్ర ప్రభుత్వం అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ ఆ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక నెహ్రూ సెంటర్‌లో బుధవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నియంత పాలన సాగిస్తున్న ప్రభుత్వం ఎటువంటి కారణాలు లేకుండా బిజెపి నాయకులను అక్రమ అరెస్టులకు గురిచేస్తూ ప్రశ్నించే గొంతుకలను నొక్కుతూ ఇబ్బందులకు గురిచేస్తుందని మండిపడ్డారు. ఆందోళన చేస్తున్న బిజెపి నాయకులను ఎస్సై బానోత్ వెంకన్న ఆధ్వర్యంలో అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషనుకు తరలించారు. అరెస్ట్ అయిన వారిలో జిల్లా, మండల నాయకులు జంపాల శ్రీను, అజ్మీర రాము, బుచ్చిబాబు, గుగులోత్ దేవా, శేఖర్, శివకృష్ణ, శ్రీను, నరేష్ ఉన్నారు.